సంపుటము - VI
నెం. 5

23 జూలై, 1998
గురువారము
(శక సం. 1920
శ్రావణం - 1)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

		పేజి నెం.
1.	సభాకార్యక్రమము : వాయిదా తీర్మానము అనుమతి గురించి	... 331
2.	ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు	... 333
3.	జీరో ఆవర్	... 364
4.	సభా పటలంలో ఉంచిన పత్రములు	... 400
5.	ప్రభుత్వ ప్రతిపాదనలు : రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీల పునర్నియామకము గురించి	... 401
6.	ప్రకటన : రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీల పునర్నియామకమునకై ఎన్నికల గురించి	... 403
7.	ప్రభుత్వ బిల్లు : 1998, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల అకాడమీ బిల్లు. (ప్రవేశపెట్టబడినది)	... 403
8.	హోమ్ శాఖా మంత్రి స్టేట్‌మెంటు పిరికొండ గ్రామ శివారులో 20-7-98న జరిగిన పోలీసు కాల్పుల గురించి.	... 404
9.	304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము : దేవాదాయ భూముల, ప్రభుత్వ భూముల పంపిణీ గురించి.	... 407

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదువందు ముద్రించబడినది.
1999

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ పి. చంద్రశేఖర్
		శ్రీమతి కె. ప్రతిభాభారతి
		డా॥ అబ్దుల్ రెహమాన్, ఎస్.
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ కె. తుల్జానందసింగ్
ఉపకార్యదర్శులు	:	శ్రీమతి టి. అంజనీబాయి
		శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ ఎ్నకూర్ రెహమాన్ అన్సారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి. కాశిరాజు
		శ్రీ కె. హరినారాయణరావు
		శ్రీ పి. వెంకటరామారావు
		శ్రీ ఎమ్.ఎ. సిద్ధిఖీ
		శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు
		శ్రీ బి. పద్మారెడ్డి
		శ్రీ మహమ్మద్ దావూద్ అలీ
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎస్. రాజ సదారామ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదునాల్గవ సమావేశము : ఐదవ రోజు)

గురువారం, జూలై 23, 1998

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభాకార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, చేనేత కార్మికులు ఆకలి బాధలతో ఉన్నారు. దాని గురించి చర్చించాలి. చేనేత కార్మికుల బాధలను అత్యవసరంగా చర్చించాలి సర్.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, ఎన్‌కౌంటర్‌లో భూమరాజమ్ యాదవ్‌ని చంపారు. దాని గురించి చర్చించాలి. దానిమీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. అలౌ చేయండి.

Mr. Speaker:- Please resume your seats. Let me first read out the Adjournment Motions.

I have received two Adjournment Motions. Adjournment Motion One was given by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri M. Anjaneyulu, Sri Ch. Vittal Reddy, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri D. Chinna Mallaiah, Sri M.B. Chowhan, Sri U. Narayana Rao, Sri G.M.N.V. Prasad, Sri V. Abbaiah, Sri G. Demudu, Sri G. Yadagiri Reddy, Sri G. Mallesh, Sri P. Saraiah and Sri B. Pullaiah, with regard to the "Problems faced by Lakhs of Handloom Weavers in the State due to the negligent attitude of the State Goverrnment", has been Disallowed. If they want to raise the issue, they can come in another form.

Second Notice of Adjournment Motion was given by Sri P. Janardhana Reddy, Sri Gade Venkata Reddy, Sri J.C. Diwakar Reddy, Sri M. Kodanda Reddy, Dr. D.L. Ravindra Reddy, Sri K. Rambhoopal Reddy, Sri M. Sikhamani, Sri K.R. Suresh Reddy, Sri E. Pratap Reddy, Sri N. Varadarajulu Reddy, Sri R. Venkat Reddy, Sri M. Narayana Reddy, Sri S. Sambaiah, Sri N. Venkata Rama Raju, Sri T. Jeevan Reddy, Sri M. Sashidhar Reddy, Sri D.S. Redya Naik, Sri G. Muddu Krishnama Naidu, Sri Kotha Kota Prakash Reddy and Sri N. Gade Lingappa, with regard to the death of Sri G. Bhooma Rajam Yadav, an alleged Naxalite, in an encounter on 21-7-98, who surrendered before the public in the presence of Sri K. Vidyasagar Rao of Raghavapet village, has been disallowed. The Members were given an option to raise the same in the Zero Hour or they can give a separate notice on this.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, భూమరాజమ్ యాదవ్ పోలీసుల ముందు సరండర్ అయిన తరువాత కాల్చి చంపారు. అతనికి ఫ్యామిలీ ఉంది. కుటుంబ సభ్యులు ఉన్నారు. ఒక్క నిమిషం వినండి సర్. దానిమీద స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

(Interruptions)

Mr. Speaker:- You can raise the same in Zero Hour. I will permit you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది మర్ అన్యాయం సర్. సరండర్ అయిన తరువాత కాల్చి చంపడం జరిగింది. భూమరాజమ్ యాదవ్ పోలీసులకు సరండర్ అయిన తరువాత చంపారు. దాని గురించి ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకుని చెప్పమనండి. స్పెషల్ మెన్షన్ ఇవ్వండి.

(Interruptions)

Mr. Speaker:- I am sorry. I will not allow. I already told you to raise the same in Zero Hour.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారితో స్టేట్‌మెంట్ ఇప్పించండి Sir, altleast give permission for a Special Mention.

Mr. Speaker:- No, only in Zero Hour. I will not allow any special mention. You please raise in the Zero Hour and I will ask the Government to answer to your Point.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్):- వన్ సబ్‌మిషన్ సర్. స్టేట్‌మెంట్ ఇవ్వనుండి సర్.

Mr. Speaker:- I cannot help. Please co-operate. Raise the matter in Zero Hour and I will ask the Government to reply. Please resume your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారిని అడిగి స్టేట్‌మెంట్ ఇప్పించండి. ఈ విధంగా అయితే ఎలా? సరండర్ అయిన తరువాత వంపడం జరిగింది.

Mr. Speaker:- I am again telling you to raise the matter in the Zero Hour. Meanwhile, I will ask the Minister to get prepared to reply. You will get a reply in the Zero Hour.

ప్రశ్నలు – వా గ్రూపు సమాధానములు

విశ్వవిద్యాలయాలలో ప్రత్యేకింపు నియమం అమలు

51—

*7300-(క్యూ)- సర్వశ్రీ కె. నూకరాజు (పాయకరావుపేట), బి. వండరి (జుక్కల్), బి. జనార్ధన్ (చెన్నూర్), ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనుసూచిత వర్గములకు ప్రమోషన్ల విషయంలో విశ్వవిద్యాలయాలు ప్రత్యేకింపు నియమాన్ని అమలుచేయటంలేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఆ) అయినచో, అట్టి విశ్వవిద్యాలయాలపై తీసుకున్న చర్యఏమి;

(ఇ) ప్రత్యేకింపులను సక్రమంగా అమలు చేయలేదని ఫిర్యాదులు వచ్చినప్పుడు ప్రభుత్వం ఇస్తున్న సహాయక గ్రాంటును నిలిపివేస్తారా?

ముఖ్యమంత్రి తరఫున సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కడియం శ్రీహరి):- (అ) లేదండీ. ప్రమోషన్లకు రిజర్వేషను నియమం వర్తించదు.

(ఆ), (ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. నూకరాజు:– అధ్యక్షా, యూనివర్సిటీలలో ప్రమోషన్సలో రూల్ ఆఫ్ రిజర్వేషన్సను స్ట్రిక్ట్‌గా అమలు జరపడంలేదు. అయితే ప్రమోషన్సే కాకుండా అపాయింట్‌మెంట్సు విషయంలో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను సక్రమంగా అమలు చేయడం లేదు. విశ్వవిద్యాలయాలు అటానమస్ బాడీస్ అవడంవల్ల, గవర్నమెంట్ యొక్క సూపర్ చెక్ లేనందువల్ల షెడ్యూల్డ్ కులాల్లో జరిగే రిక్రూట్‌మెంట్‌లో రిజర్వేషన్‌ను సక్రమంగా ఇంప్లిమెంట్ చేయడం లేదు. అటువంటి వాటిపట్ల యాక్షన్ తీసుకోవటానికి ప్రభుత్వానికి అవకాశం ఉందా? గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను మనం ఇస్తున్నాము. దానిని స్థంభింప చేయడానికి అవకాశం ఉన్నదా? ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్సులో ప్రమోషన్సలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు జరుపుతున్నారు. అలా యూనివర్సిటీలలో కూడా చేయడానికి అవకాశం ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:– ఇన్‌స్టిట్యూషన్సు రూల్ ఆఫ్ రిజర్వేషన్సను పాటిస్తున్నాయా, లేదా అని చెక్ చేయడానికి ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్స్ ఉన్నారు. వారు వేగియస్ డిపార్ట్‌మెంట్సు, ఇన్‌స్టిట్యూషన్సను ఇన్‌స్పెక్ట్ చేస్తూ ఉంటారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించని వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రమోషన్సకు సంబంధించి రెవిన్యూ, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్సలో మాత్రమే ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ప్రభుత్వంలోని ఇతర విభాగాలలో ఈ రూల్‌ను అప్లై చేయడం లేదు. ఇతర విభాగాలలో కూడా ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను వర్తింప చేయాలని, అది ప్రభుత్వం పరిశీలనలో ఉందని, తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. రాములు (అచ్చంపేట):– అధ్యక్షా, ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్సు ఒక్కొక్క డిపార్ట్‌మెంట్సులో ఒక్కో విధంగా అమలు చేయడం జరుగుతుంది. గతంలో కూడా శాసనసభలో ఈ విషయమ్మై చర్చ జరిగింది. ముఖ్యముగా విశ్వవిద్యాలయాలను పరిగణనలోకి తీసుకుంటే ప్రొఫెసర్ల స్థాయి పోస్టులను రిజర్వేషన్సను పాటిస్తూ ఫిలప్ చేయడంలేదు. గతంలో కూడా గౌరవ మంత్రిగారు దీనిని పరిశీలించి, వేరే రాష్ట్రాలలో, విశ్వవిద్యాలయ స్థాయిలో పిహెచ్.డి. చేసిన ప్రొఫెసర్లకు రిజర్వేషన్ కల్పించి ప్రమోషన్సు ఇస్తామని గతంలో చెప్పడం జరిగింది. ఈ రిజర్వేషన్సు విషయంలో అన్ని స్థాయిలలో ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి, షెడ్యూల్డ్ కులాల వారికి న్యాయం చేయాలని, దీనిపైన ప్రభుత్వం కూడా మీమీ ఇవ్వాలని గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

9.10 ఉ. శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించని సంస్థలపైన చర్య తీసుకోడానికి శాసనసభ ఒక చట్టం చేసింది. ఆ చట్టానికి సంబంధించి రూల్సను ఫ్రేమ్ చేస్తున్నాము. రూల్స్ ఫ్రేం చేయగానే ఏ ఇన్‌స్టిట్యూట్ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్‌ను వయలేట్ చేసిందో దానిపైన చర్య తీసుకుంటాము. అదే విధంగా గౌరవ సభ్యులు రాములుగారు అడిగినట్లుగా ప్రొఫెసర్ ఉద్యోగాలకు సంబంధించి రిక్రూట్‌మెంట్ జరుగుతున్నప్పుడు రిజర్వేషన్‌ను వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పాలసీ నిర్ణయాన్ని తీసుకున్నది. దానికి సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుంది.

శ్రీ బి. పండరి:- అధ్యక్షా, ఒక అధ్యర్థికి క్వాలిఫికేషన్ వుండి, సర్వీసు వుండి ఎలిజిబిలిటీ వున్నప్పటికి వానికి ఏదో విధంగా ప్రమోషన్ యివ్వకుండా నెగ్లెక్ట్ చేస్తున్నారు. ఇది మన రాష్ట్రంలో వున్న అన్ని యూనివర్సిటీలలో జరుగుతున్నది. ఎక్సైజ్ మరియు రెవిన్యూ డిపార్ట్‌మెంట్లలో ప్రమోషన్స్‌లో ఏవిధంగా రిజర్వేషన్ వున్నదో అదే విధంగా ఈ యూనివర్సిటీలలో కూడా వుంటే బాగుంటుంది. ఇది చాలా ముఖ్యం. ఇది బర్నింగ్ ఇష్యూగా వున్నది. నేను 1985వ సంవత్సరం నుంచి ఎస్.సి. కమిటీలో మెంబర్‌గా వున్నాను. ప్రతిచోట వారిజనులకు అన్యాయం జరుగుతున్నది. ప్రమోషన్ లిస్ట్‌లో ఎస్.సి. పేరు చూస్తూనే అతని మీద ఏదో ఒక కేసు బనాయించి ప్రమోషన్ రాకుండా చేస్తున్నారు. ప్రతి యూనివర్సిటీలో ఇలాగే జరుగుతున్నది. ప్రతి డిపార్ట్‌మెంట్‌లోను జరుగుతున్నది. ఎస్.సి., ఎస్.టి.లకు భారత రాజ్యాంగ ప్రకారం రిజర్వేషన్ వున్నది. కాకపోతే కొన్ని వ్యవస్థలు అడ్డుపడి ఎస్.సి., ఎస్.టి.లకు ప్రమోషన్స్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అబ్జర్వ్ చేయకుండా, వాళ్లను డెవలప్ కానియ్యకుండా అడ్డుపడుతున్నాయి. దయచేసి మంత్రిగారు ఈ విషయంలో అబ్జర్వ్ చేసి ప్రమోషన్స్ విషయంలో రిజర్వేషన్స్‌ను అమలు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు:- అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో ఈ దళిత వర్గాల వారికి ప్రమోషన్స్ ఇచ్చే కార్యక్రమం అస్తవ్యస్తంగా వున్నది. ప్రమోషనులు నిలుపుదల చేశారు. ఎప్పటివరకు ప్రమోషన్లు యివ్వడానికి జి.ఒ. ఇష్యూ చేస్తారు? యూనివర్సిటీలలో దళిత వర్గాలకు సూపరింటెండెంట్ క్యాడర్‌వరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ వాడుస్తున్నారు తప్ప రీడర్ పోస్టులలో కాని, ప్రొఫెసర్ పోస్టులలో కానీ, అలాగే రెజిస్ట్రార్ పోస్టులకు సంబంధించి కానీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా సూటబుల్ అభ్యర్థిలేడనే ఉద్దేశ్యంతో ఏదో వంక పెట్టి వారికి అన్యాయం చేస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో తగిన చర్య తీసుకోడానికి అవకాశం వున్నదా? ఈ దళిత వర్గాలకు ఎక్కడ ఫుల్‌ఫిల్ అవుతున్నదంటే స్వీపెంజర్స్, వాటర్ బాయిస్ ఇలాంటి చిన్న, చిన్న ఉద్యోగాలలో మాత్రమే 15 శాతం చూపిస్తున్నారు తప్ప పెద్ద, పెద్ద ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్ చూపించడం లేదు. యూనివర్సిటీలలో ఎక్కువగా అన్యాయం జరుగుతున్నది. కాబట్టి ఈ ఇష్యూమీద వెంటనే చర్యలు తీసుకుని వారికి న్యాయం చేకూర్చాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కె. జయరాం (సింగననుల):- అధ్యక్షా, సుబ్బయ్యగారు ఎస్.సి. కమిటీ ఛైర్మన్‌గా వున్నప్పుడు శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ విజిట్‌కు అనంతపురం రావడం జరిగింది. అక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పరిశీలించిన తరువాత అబెండర్ మొదలుకొని ప్రొఫెసర్ క్యాడర్‌వరకు అన్యాయం జరిగిందని చెప్పడం జరిగింది. వారు అడిగినటువంటి వివరణకు అంకెలు అన్నీ తారుమారు చేసి చెప్పడం జరిగింది. అధ్యక్షులుగా వున్న వారే ఒక ప్రొఫెసర్‌కు ఒక సూపరింటెండెంటుకు ప్రమోషన్స్ యివ్వమని స్పాట్‌లోనే చెప్పడం జరిగింది. అది కూడా అమలు జరగలేదు. అందుచేత నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే యూనివర్సిటీలలో ఏ, ఏ క్యాటగరీకి ఎన్ని పోస్టులు వున్నాయి, అందులో ఎవరు పని చేస్తున్నారు, ఎస్.సి.లు ఎంతమంది వున్నారనే వివరాలు తెప్పించుకుని ఒకసారి పరిశీలిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. రెండవది ఎక్సైజ్ మరియు రెవిన్యూ

డిపార్ట్‌మెంట్స్‌లో మాత్రం ప్రమోషన్స్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ చేయులు జరుగుతున్నాయి, మిగతావి పరిశీలనలో వున్నాయని అంటున్నారు. ఆ రెండు డిపార్ట్‌మెంట్స్ ఇచ్చిన తరువాత మూడవ డిపార్ట్‌మెంట్‌కు ఇవ్వవలసి వచ్చినప్పుడు పరిశీలించవలసిన అవసరం వుండదని నా అభిప్రాయం. కాబట్టి దానిని అమలుచేస్తే బాగుటుందని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. భద్రయ్య (పాలకొండ):- అధ్యక్షా, వారు చెప్పిన సమాధానంలో మన రాష్ట్ర ప్రభుత్వంలో వున్న రెవిన్యూ మరియు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్స్‌కు మాత్రమే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రమోషన్స్ విషయంలో ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుందని అన్నారు. మరి మిగతా డిపార్ట్‌మెంట్స్‌కు ఎందుకు ఇది వర్తింప చేయకూడదు? 1985వ సంవత్సరం నుంచీ కూడా నేను ఎస్.సి. కమిటీలో వున్నాను. ప్రమోషన్స్ విషయంలో రిజర్వేషన్ పాటించమని రెకమెండ్ చేయడం జరిగింది. నేను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పని చేస్తున్నప్పుడు కూడా అందులో ప్రమోషన్స్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్‌ను ఇంప్లిమెంట్ చేసేవారు. ఈ విధానాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం మిగతా డిపార్ట్‌మెంట్స్‌కు కూడా ఎందుకు వర్తింప చేయరు? ఇప్పుడు ప్రమోషన్స్ ఏ పద్ధతి మీద ఇస్తున్నారంటే సీనియారిటీని బట్టి ప్రమోషన్స్ ఇస్తున్నారు. కనీసం సీనియర్ అయినప్పటికి కూడా అందులో ఏదో ఫాల్ట్ వుందని, అతనికి ఏదో మోమో ఇచ్చామనే దృష్టితో ఎస్.సి.లను వెనక్కు పెట్టడం జరుగుతున్నది. అలాగాకుండా ప్రమోషన్స్ ఇచ్చేప్పుడు రిటన్ టెస్ట్ కండక్ట్ చేయండి. రిటన్ టెస్ట్ కండక్ట్ చేసి జనరల్ క్యాటగరీకి 10 సంవత్సరాలని, ఎస్.సి. అయితే 5 సంవత్సరాల సర్వీస్ వుండే విధానాన్ని అమలు చేసినప్పుడు ఖచ్చితంగా అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ప్రమోషన్స్‌ను అమలు చేయడానికి అవకాశం వుంటుంది.

శ్రీ కె. రాజగోపాల్ (ఆచంట):-అధ్యక్షా, రాష్ట్రంలో వున్న విశ్వవిద్యాలయాలు అన్నిటిలో కూడ ప్రొఫెసర్ మరియు లెక్చరర్ పోస్టులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు జరగడంలేదు. దానిని చెకప్ చేసే నిమిత్తం ఈ రోజు ఎస్.సి., ఎస్.టి. లెక్చరర్స్‌లో కొంతమంది ఎం.ఎల్.ఎ.లలో ఒకరు లేదా ఇద్దరిని కమిటీ క్రింద వేసి చెకప్ చేస్తారా? రెండవది ప్రమోషన్స్ ఇవ్వడంలేదు కాబట్టి రేపు రాబోయే శాసనసభలో ఈ ఎస్.సి., ఎస్.టి.ల ప్రమోషన్స్ సందర్భంగా ఏదయినా శాసనం తేసుకవస్తారా?

శ్రీ కె. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, ఓపెన్ కాంపిటీషన్‌లో వచ్చిన వారిని, డెప్యుటేషన్ క్రింద వున్న వారిని, ట్రాన్స్‌ఫర్ ద్వారా నింపే వారిని, వనిలోయిన వాళ్ల కుమారులకు ఇచ్చే వాటిని కూడా రిజర్వేషన్‌లలో నింపి రిజర్వేషన్ లేకుండా చేసే ప్రమాదం జరుగుతున్నది. దానిని అరికట్టడానికి చర్యలు తేసుకుంటారా?

శ్రీ కె.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, ప్రమోషన్స్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అప్లికబుల్ కాదని గౌరవ మంత్రిగారు అనుకుంటున్నారు. ఇది వాస్తవం కాదు. ఎందుకంటే యూనివర్సిటీలకు యు.జి.సి. నిబంధనలు వర్తిస్తాయి. సెంట్రల్ గవర్నమెంట్‌లోని అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో రూల్ రిజర్వేషన్ వున్నది.

అలాంటప్పుడు యు·జి·సి· నిబంధనలు ఈ యూనివర్సిటీలకు ; ; మరి ప్రమోషన్స్‌కు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఎందుకు వర్తించదు? మంత్రిగారి దృష్టికి ఈ విషయం అధికారులు తేసుకురానట్లు వున్నది· ఇది తప్పనిసరిగా వర్తింప చేయవలసిన అవసరం వున్నది· యూనివర్సిటీలలో ఎస్·సి·, ఎస్·టి·లకు సంబంధించి లెక్చరర్ పోస్టులు మరియు రీడర్ పోస్టులు వందలాది ఖాళీలు వున్నాయి· ఎందుకంటే బిస్టు ప్యాస్ కావడంలేదని, 55 శాతం మార్కులు ఎస్·సి·, మరియు ఎస్·టి· అభ్యర్థులు రావడంలేదనే నెపంతో వందలాది లెక్చరర్ మరియు రీడర్ పోస్టులు ఖాళీగా పెడుతూ ఒ·సి· అభ్యర్థులతోటి యూనివర్సిటీ యాజమాన్యం భర్తీ చేస్తున్నారు· ఈ ఖాళీలు భర్తీ కావాలంటే 55 శాతం ప్యాస్ మార్కులు రావాలనే నిబంధనను తగ్గించి భర్తీ చేయడానికి ఏమయినా చర్యలు తేసుకుంటారా? ఎస్·సి·, మరియు ఎస్·టి·లకు ప్రత్యేకించిన ఖాళీల్లో ఫీడర్ క్యాటగరీలో వున్న అభ్యర్థులకు ప్రమోషన్ ఇచ్చి భర్తీ చేయడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి?

శ్రీ డి·ఎం·ఎన్·వి· ప్రసాద్ (తాడికొండ):– అధ్యక్షా, స్వర్గీయ సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా వున్న రోజులలో ప్రమోషన్స్‌లో కూడా రిజర్వేషన్‌ను పాటించాలనే జి·ఒ· వచ్చింది· కానీ అనాటి నుంచీ రెవిన్యూ మరియు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్స్ మినహాయించి మిగతా ఏ డిపార్ట్‌మెంట్స్ కూడా దానిని ఇంప్లిమెంట్ చేయడంలేదు· ఆ జి·ఒ·ను ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది· ప్రభుత్వంలో వున్న కొన్ని శాఖలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలుపరచి మిగతా శాఖలలో అమలుపరచక పోవడం అనేది అసలు అందరికి అర్థం కాని విషయం· రెండవ విషయం విశ్వ విద్యాలయాలకు వచ్చేసరికి లెక్చరర్స్‌గా అప్పాయింట్ చేసుకొని రీడర్స్‌గా ప్రమోషన్స్ ఇస్తున్నారు· కానీ ప్రొఫెసర్స్ దగ్గరకు వచ్చేసరికి ప్రమోషన్స్‌లో మాత్రం నెగ్లెక్ట్ చేస్తున్నారు· ఎస్·సి·, ఎస్·టి·లకు ప్రమోషన్స్ రావడంలేదు· రెండు డిపార్ట్‌మెంట్స్ ఇంప్లిమెంట్ చేస్తూ వుంటే మిగతా డిపార్ట్‌మెంట్ ఇంప్లిమెంట్ చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? ఇప్పుడయినా ఇంప్లిమెంట్ చేస్తారా? యూనివర్సిటీలలో మొత్తం ఎన్ని ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా వున్నాయి;? దానిలో ఎస్·సి· మరియు ఎస్·టి·లకు సంబంధించిన పోస్టులు- ఎన్ని? ప్రమోట్ చేయడానికి కావలసిన అవకాశాలను ఏమయినా మెరుగుపరుస్తారా?

9·20 ఉ· డా· పి· సుబ్బయ్య (పలమనేరు):– అధ్యక్షా, గతంలో ఈ హౌసులో ఎస్·సి· కమిటీ రిపోర్టులు వాలాసార్లు యివ్వడం జరిగింది· అవి యింప్లిమెంటు కాని విషయం కూడా తమరు గుర్తించి రిపోర్టులు సమర్పించినవాటికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందో త్వరలో తెలియజేయమని ఈ మధ్య తమరు డైరెక్షన్సు యిచ్చారు· దాని ప్రకారం యిప్పటివరకూ కమిటీలు యిచ్చిన రిపోర్ట్స్ ఇంప్లిమెంటేషనులో అవకతవకలు జరిగివుంటే సరిచేయడానికి ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు? కొన్ని ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్సులో ఎంట్రన్సు బిస్టులు మినిమం మార్కులు లేవనే నెపంతో అడ్మిషన్సులోనూ, ఎంప్లాయిమెంటులోనూ ఎస్·సి· అభ్యర్థులకు, ఎస్·టి· అభ్యర్థులకు అవకాశాలు లేకుండా ఓ·సి· అభ్యర్థులకు యివ్వడం ఎన్నోసార్లు జరిగింది·

మినిస్టరుగారు చెప్పారు. ఈ మధ్య చట్టానికి తెచ్చిన ఎమెండుమెంటు ప్రకారం రూల్సు ఫ్రేం చేస్తున్నామని. బేసిక్ క్వాలిఫికేషను వుంటే ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సులో ఎస్.సి.లకు ఎలిజిబిలిటీ వుంటే ఎంట్రన్సు టెస్టు పాస్‌ను తీసుకుని, మినిమం మార్కులు రాలేదనే నెపంతో అన్యాయం చేయకుండా జనరల్ రూల్సు ఫ్రేం చేయమని మినిస్టరుగారిని కోరుతున్నాను. తదుపరి ఎస్.సి. లెజిస్లేటరుస్ ఆల్ పార్టీలవారితో మీటింగును కాల్‌ఫర్‌చేసి, ప్రతి సీయోజకవర్గంలో, ప్రతి డిల్లాలో అన్ని డిపార్టుమెంట్సులో జరిగిన అవకతవకలను పరిశీలించాలి. శాసనసభ్యులందరకూ తెలుసు. కాబట్టి ఈ అవకతవకలన్నిటినీ సరి చేయడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్ష, రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో శాశ్వతమున్న ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులు అన్నీ భర్తీ ఎప్పుడు చేస్తారు? రాష్ట్రంలో వున్న వివిధ విశ్వవిద్యాలయాలలో మొత్తం ప్రొఫెసర్స్, రీడర్స్ పోస్టులు ఎన్ని వున్నాయి? ఏ మేరకు ఆ పోస్టుల్లో ఎస్.సి. ఎస్.టి.లువున్నారు? మినిస్టరు గారు తెలియజేయాలిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్ష, ఈ రూల్ ఆఫ్ రిజర్వేషను ప్రమోషన్సులో వర్తించే అవకాశం లేదని మంత్రిగారన్నారు. రెడ్యానాయక్‌గారు యు.జి.సి. రూల్సు ప్రకారం అది వర్తిస్తుందని అన్నారు. మంత్రిగారు, క్లారిఫై చేయాలి. రెండవది, డిల్లాలలో రాష్ట్రం మొత్తంమీద టీచరు పోస్టుల భర్తీకి టెస్టులు జరుగుతున్నాయి. టీచరు పోస్టులకు వందలాది మంది ఉత్తీర్ణులు అవుతున్నారు. వీరిలో దళితులు ఎంతమంది వున్నారు? వీరు క్వాలిఫైంగ్ టెస్టు పాస్ కావడంలేదనే నెపంతో ఆ పోస్టులను ఖాళీ పెట్టి, నియామకం చేయడం లేదు. ఎక్కడైతే పోస్టులు పూర్తి స్థాయిలో భర్తీ కావడంలేదో అటువంటి పోస్టు క్వాలిఫైయింగ్ ఎగ్జామ్‌ను ఎస్.సి. ఉపాధ్యాయులకు ఎగ్జెంప్ట్ చేయడానికి, చర్యలు తీసుకునేలా ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. పి.వి. రంగారావు (హన్మకొండ):- అధ్యక్ష, కాశీపాండ్యన్ గారు ప్రిన్సిపల్ సెక్రటరీ, (ఎడ్యుకేషన్) ఉన్నపుడు వారొక కమిటీ ఏర్పాటు చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో, నాగార్జున యూనివర్సిటీలో జరిగిన నియామకాలలో రిజర్వేషను పాలసీని సక్రమంగా అమలు చేయాలని చేశారు.

I know that it is within the knowledge of every one that the Universities are under the Act of Parliament and we have very limited authority to interfere in the day-to-day administration of the Universities. మంత్రిగారు సక్రమంగానే 'ఆన్సర్ చేశారు. కాని యింకా సమగ్ర అవగాహనతో చేసి వుంటే బాగుండేది. నా అభ్యర్థన ఏమిటంటే మన అసెంబ్లీ చర్చలవల్ల జరిగే నిర్ణయంకాదు. మన అసెంబ్లీ ఒక రిజల్యూషను పాస్‌చేసి, సెంట్రల్ గవర్నమెంటుకు పంపించి, యుజిసి ఆదేశాలను అమలుపరిస్తే తప్ప ఈ రిజర్వేషను పాలసీ పూర్తిగా విశ్వవిద్యాలయాలలో అమలు చేయడం సాధ్యం కాదు. మంత్రిగారు తమ అధ్యక్షతన ప్రత్యేకంగా అసెంబ్లీ సభ్యుల కమిటీని

తీసుకువెళ్ళి హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ మినిస్టరుగారిని కలిసి సమస్య తీవ్రతను వారి దృష్టికి తెచ్చి ఛైర్మన్, యు.జి.సి.వి మినిస్టరుగారి ఆఫీసుకు పిలిపించి చర్చల ద్వారా, ప్రత్యేకమైన ఆదేశాలు యిస్తే తప్ప సంపూర్ణంగా విశ్వవిద్యాలయాలలో యిది అమలు చేయడం సాధ్యంకాదు. ఈ దిశలో చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- ప్రస్తుతం 4 శాఖలలో - రెవెన్యూ, కమర్షియల్ టాక్సెస్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఎక్సైజ్ డిపార్టుమెంట్సులో ప్రమోషన్సులో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషనును పాటిస్తున్నాం. మిగతా శాఖలలో ప్రమోషనుకు యిది వర్తింప చేయడంలేదు. ఎడ్యుకేషను కూడా మిగతా శాఖలలోకి వస్తుంది. మిగతా శాఖలలో కూడా ఈ రూల్ ఆఫ్ రిజర్వేషనును ప్రమోషన్సుకు యింప్లిమెంటు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం జాగ్రత్తగా ఆ విషయాన్ని ఆలోచిస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వం, ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించి రిక్రూట్‌మెంటులోనైనా - రిజర్వేషను కల్పించాలనే ఆలోచనతో నిర్ణయంన తీసుకుంది. అంతకుముందు ప్రొఫెసర్ పోస్టులకు రిక్రూట్‌మెంటులో గాని, ప్రమోషన్సులో గాని రిజర్వేషను లేదు. తెలుగుదేశం ప్రభుత్వం.....

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):- రాష్ట్ర ప్రభుత్వం అనండి. తెలుగు దేశం ప్రభుత్వం ఏమిటి?

Mr. Speaker:- He is referring to the Government, TGelugu Desam Government.

శ్రీ కడియం శ్రీహరి:- తెలుగుదేశం ప్రభుత్వం అంటే తప్పేముంది? నాకర్థం కావడంలేదు. తప్పుగా వినిపిస్తోందా? అయాం వెరీ క్లియర్.

శ్రీ జి. జీవన్‌రెడ్డి:- తెలుగుదేశం ప్రభుత్వం అంటారేమిటి? రాష్ట్రప్రభుత్వం అనండి.

Sri Kadiam Sri Hari:- Yes, I am very clear. It is Telugu Desam Government. Mr. Jeevan Reddy, do you have any objection for that.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):- అన్సర్ చేయమనండి, వేరే సమాధానా లెందుకు?

Mr. Speaker:- Please come to the point.

శ్రీ కడియం శ్రీహరి:- ప్రభుత్వం ప్రొఫెసర్ ఉద్యోగాలలో కూడా నియామకాలలో రిజర్వేషను కల్పించాలనే ఆలోచనతో పాలసీ నిర్ణయం తీసుకున్నాం. దానికి సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయబడతాయి. అదే విధంగా యితర శాఖలలో ప్రమోషనులో కూడా రిజర్వేషను కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. త్వరలోనే ఒక చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. అదే విధంగా రూల్ ఆఫ్ రిజర్వేషనుకు సంబంధించి వివిధ విశ్వవిద్యాలయాలలో యింప్లిమెంటేషను ఏవిధంగా అవుతున్నదీ; ప్రొఫెసర్, రీడర్, లెక్చరర్ పోస్టుల సంఖ్య ఎంత, ఎస్‌సి, ఎస్‌టిలను ప్రపోర్షనేట్‌గా భర్తీ చేస్తున్నారా వంటి విషయాలు అడిగేరు. ప్రస్తుతం వివరాలు నావద్ద లేవు. సేకరించి వాటిని గౌరవసభ్యులకు అందజేయడం జరుగుతుంది.

శ్రీ డి.ఎస్. రెడ్డినాయక్:- అడిగిన దానికి ఆన్సర్ రాలేదు అధ్యక్షా.

9.30 (Interruptions)
ఉ.

Mr. Speaker:- I request all the Members to resume their seats. I want to tell something to the Government.

(Addressing the Hon'ble Minister for Social Welfare, Sri Kadiam Kadari, who is deputising the Hon'ble Chief Minister) Certain recommendations were made by the previous S.C. Welfare Committees. You please look into those recommendations. Secondly I will send the S.C. Welfare Committee to the respective Universities to inspect and verify the present position with regard to rule of reservations being implemented in the matter of promotions. I will also direct the Chairman, S.C. Committee to report back the same to me.

పాడేరు ఆర్- అండ్ బి- డివిజన్ నిధుల మంజూరు

52----

*7300-(ఆర్)- సర్వశ్రీ కె- బిట్టినాయుడు (పాడేరు), వి- శ్రీరామమూర్తి (నర్సీపట్నం), పి- సింగన్నదొర, ఎల్-బి- దుక్కు (శృంగవరపుకోట), శేతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం).- రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా-

(అ) రోడ్లు వెడల్పు చేయుటలో భాగంగా పాడేరు ఆర్- అండ్ బి- డివిజన్ ప్రభుత్వానికి రూ- 100 లక్షల ప్రతిపాదనలను పంపిన విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్ర ప్రభుత్వం పాడేరు ఆర్-అండ్ బి- డివిజన్‌కు ఇంతవరకూ నిధులను మంజూరు చేయని విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, నిధులను ఎప్పటికి మంజూరు చేస్తారు?

రోడ్లు, భవనాల శాఖమంత్రి (శ్రీ ఎస్-వి- సుబ్బారెడ్డి):- (అ) అవునండి, దురాక్రమణలను తొలగించిన ఫలితంగా, పాడేరు ఆర్- అండ్ బి- డివిజనులో రోడ్లును వెడల్పుచేయడానికై ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రూ-203-00 లక్షల పిలువగల పనులను రోడ్లు, భవనాల శాఖ, ఇంజనీర్-ఇన్-చీఫ్ మంజూరు చేసారు- పనులన్నింటిని చేపట్టడం జరిగింది-

(అ) లేదండి. పై పనులను చేపట్టడానికిగాను పాడేరు (అర్.అండ్.బి.) డివిజనుకు రూ. 80.01 లక్షలమేర నిధులను విడుదలచేయడం జరిగింది. మిగిలిన నిధులను అవసరాన్ని బట్టి విడుదలచేయడం జరుగుతుంది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ కె. చిట్టినాయుడు:- అధ్యక్షా, పాడేరు ఆర్. అండ్. బి. డివిజన్‌కు రూ.103 లక్షలు ఇచ్చామని మంత్రిగారు చెపుతున్నారు. అది ఎప్పుడు ఇచ్చారు? డబ్బు ఇచ్చినట్లుగా నాకు ఇంతవరకు తెలియదు. మీరు చెప్పినట్లుగా డబ్బు ఇంతవరకు రాలేదు. అన్ని రోడ్లకు వచ్చాయి కాని, మా రోడ్లకు రాలేదు. మా పాడేరు డివిజన్‌లో మొత్తం ఏజెన్సీ ఏరియా మరియు ఘాట్స్ ఉన్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటంవల్ల తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ రోడ్లను వెడల్పు చేయడానికి సంకుచితం దగ్గర ఏమైనా ప్రతిపాదన ఉందా? ఉంటే, దానిని ఎప్పటిలోగా మొదలుపెడతారు. తరువాత, పాడేరు డివిజన్ అంతా గిరిజన ప్రాంతం. రోడ్లు వెడల్పు చేసే సందర్భంగా వారందరిని అక్కడ నుంచి వెకేట్ చేయించారు. వారికి నష్టపరిహారం ఏమైనా ఇస్తారా? పాడేరు డివిజన్‌లోని అన్ని మండలాల్లో రోడ్లు వేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- రోడ్ వెడసింగ్ కార్యక్రమంలో ఎక్కడయితే ఎన్‌క్రోచ్‌మెంట్స్ రిమూవ్ చేశామో, అక్కడ అంతా రోడ్ల పనులు వెంటనే చేయడం జరుగుతున్నది. ఎక్కడయితే ఎన్‌క్రోచ్‌మెంట్స్ రిమూవ్ చేయలేదో, అక్కడ నిధులను బట్టి రోడ్స్ బ్లాక్ చేయడం జరుగుతుంది.

రాష్ట్ర అస్వస్థతా నిధి

53—

*4554-సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూర్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), కె.ఆర్. సురేష్‌రెడ్డి:- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బైపాస్ శస్త్ర చికిత్సలు చేయించుకొనుటకు మరియు ఇతర పెద్ద జబ్బులకు చికిత్స పొందుటకు కూడా పేదలకు సహాయం చేయుటకై రూ. 10 కోట్ల బడ్జెటుతో రాష్ట్ర అస్వస్థతా నిధిని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారు;

(ఇ) ఇందుకు సంబంధించి బడ్జెటు కేటాయింపు ఏమైనా చేసారా?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి (డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) ఈ పథకం ఇప్పటికే అమలులో వున్నది.

(ఇ) 1997-98 సంవత్సరంలో, 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోగ సహాయ నిధికి' రాష్ట్ర ప్రభుత్వ వితళంగా రూ. 10.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. కేంద్రప్రభుత్వం నిధికి తమ వితళంగా రూ. 5 కోట్ల మొత్తాన్ని ఇటీవలే విడుదల చేసింది.

9.40 [శ్రీ వి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నిమ్స్ హాస్పిటల్ గతంలో నిజాం ఆర్థోపెడిక్ [illegible] ఉండేది. దానిని 1986-87లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా చేయకముందు పేద వాళ్లకు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇచ్చేవారు. ఉస్మానియా హాస్పిటల్ వలే పేద వాళ్లకు, మిడిల్‌క్లాస్‌వారికి నిమ్స్‌లో ఫ్రీ ట్రీట్‌మెంట్ దొరికేది. అయితే ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దానిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా చేసినప్పుడు తెల్లరంగు రేషన్‌కార్డు ఉన్న పేదవాళ్లకు ఓపెన్ వార్డు సర్జరీ మొదలైన ఇబ్బులకు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా 1986 నుండి 1995వరకు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతూ ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, ఎన్.టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడ నిమ్స్ హాస్పిటల్‌లో పేద వాళ్లకు ఫ్రీట్రీట్‌మెంట్ ఇవ్వడం జరిగేది. కాని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత జరగడంలేదు. దాని కొరకు "రోగ సహాయనిధి" ఏర్పాటు చేసి, రూ.10 కోట్ల కేటాయించడం జరుగుతుందని చెపుతున్నారు. కానీ ప్రస్తుతం తెల్లరంగు రేషన్‌కార్డులున్నా, పేద వాళ్లను హాస్పిటల్‌లో అడ్మిట్ చేసుకోకుండా వారిని బయటకు వెళ్లగొట్టడం జరుగుతున్నది. పేదవాళ్లకు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఒక్క నిమ్స్‌లోనే కాకుండా, ఉస్మానియా, గాంధీ, విశాఖపట్నంలోని కె.జి. హాస్పిటల్, కర్నూలు ఆసుపత్రిల్లో కూడా పెదవాళ్లకు ఫ్రీ ట్రీట్‌మెంట్ దొరికేది. మీరు చెపుతున్నట్లుగా రూ. 10 కోట్లు సరిపోదు. మీద్వారా మనవి చేసేదేమిటంటే, తెల్లరంగు రేషన్ కార్డులున్న పేదవాళ్లకు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇస్తారా? లేదా? చెప్పండి.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కరోనరీ బైపాస్ సర్జరీ, మొదలైన ఆపరేషన్స్‌కు ఆంధ్రరాష్ట్రంలో ఫెసిలిటీస్ లేనప్పుడు ఏ మద్రాసుకో వెళ్లి చాలా మంది చేయించుకొనే పరిస్థితి గతంలో ఉండేది. రాష్ట్రంలోనే అటువంటి ఫెసిలిటీస్ కల్పించాలనే ఉద్దేశ్యంతో నిమ్స్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా చేయడం జరిగింది. గత సంవత్సరం ఈ హాస్పిటల్‌కు తెల్లరంగు రేషన్‌కార్డులున్న పేదవాళ్ల ట్రీట్‌మెంట్ నిమిత్తం రూ. 3 కోట్ల 70 లక్షల ఇవ్వడం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి ఉదారంగా సర్జరీలకు నిధులివ్వడం జరుగుతున్నది. 50 శాతం సహాయం క్రింద కేంద్రప్రభుత్వం రూ. 5 కోట్ల ఇస్తే, మనం మరో రూ.5 కోట్లు వేసి రూ. 10 కోట్లు నిమ్స్‌కు ఇవ్వడం జరుగుతున్నది. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా పేద వాళ్లకు వైద్య సహాయం అందనివారికి, అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సహాయ నిధి ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ప్రతి జిల్లాకు రూ. 2 లక్షలు కేటాయించడం జరుగుతున్నది. ఆ నిధులు ఖర్చు

అయిపోతే, అవసరం అయితే అదనంగా కూడ ఇవ్వడం జరుగుతుంది. ఎంతో మంది క్యాన్సర్ రోగులు మందులు కూడ కొనుక్కోలేని పరిస్థితిలో ఉండటంతో వారికి సహాయ పడే నిమిత్తం జిల్లా కలెక్టర్లకు నిధులు ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయాలన్నీ పూర్తిగా తెలుసుకోకుండా మాట్లాడితే ఎట్లా? ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా పేద రోగులకు సహాయం చేస్తున్నది.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మంత్రిగారు హౌజ్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అపోలో హాస్పిటల్ గురించి కొంత గవర్నమెంట్ స్థలం ఇచ్చినందుకు 15 శాతం పేదవాళ్లకు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని చెప్పి ఒక జి.ఓ. తేసుకొని రావడం జరిగింది. మంత్రికి తెలియకపోతే ఆ జి.ఓ.ను చూడమనండి. అయినా ఆ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చెన్నారెడ్డిగారు, అంజయ్యగారు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు నిమ్స్ హాస్పిటల్‌లో పేదవాళ్లకు ఫ్రీ ట్రీట్‌మెంట్ దొరికేది. అయితే దానిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చేసిన తరువాత తెల్లరంగు రేషన్‌కార్డులున్న వారికి ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇస్తామని ఒప్పుకోవడం జరిగింది. ఒప్పుకొన్న తరువాత అది కంటిన్యూ అవుతూ వచ్చింది. అయితే ఈ రోజు గుండె నొప్పితో బాధపడే పేదవాళ్లు ట్రీట్‌మెంట్ కొరకు నిమ్స్ హాస్పిటల్‌కు వెళ్లితే అడ్మిట్ చేసుకోకుండా వెళ్లగొట్టడం జరుగుతున్నది. బైపాస్ సర్జరీ, కిడ్నీ ఆపరేషన్స్ చేయడం లేదు. పేద ప్రజలు అధోగతి పాలవుతున్నారు. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడ లేదు. పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. కావున మీద్వారా, మనవి చేసేదేమిటంటే, సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదవాళ్లకు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరిగేది. ఈ ప్రభుత్వం పేదవాళ్లకొరకే పుట్టింది అని చెపుతుఆన్నరు కానీ, వాళ్ల పొట్టన మన్ను కొడుతున్నారు. ఈ మధ్యనే నిమ్స్ డైరక్టర్ ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నుండి మాకు రావలసిన డబ్బులు రావడంలేదని చెప్పడం జరిగింది. ఈ రోజున పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కావున మీద్వారా మనవి చేసేదేమిటంటే, తెల్లరంగు రేషన్‌కార్డులున్న పేద ప్రజలకు నిమ్స్ హాస్పిటల్‌లో ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇప్పిస్తారా, లేదా?

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- తెల్లరంగు రేషన్‌కార్డులున్న వారికి ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతున్నది.....

(కాంగ్రెస్, సి.పి.ఐ. మరియు సి.పి.ఎం. సభ్యులు "లేదు", "లేదు" అన్నారు)

అధ్యక్షా, గౌరవసభ్యులకు నేను మనవి చేస్తున్నాను. ఈ రోజు రోగ సహాయ నిధి నుండి నిమ్స్‌కు రూ. 3 కోట్లు ఇవ్వడం జరిగింది.....

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం)

Mr. Speaker:- Why don't you allow the Minister to answer.

(Interruptions from Sri D.S. Redya Naik)

Why do you rise? If you want to speak on the subject you can raise your hand.

(Interruptions from Opposition Benches)

The Minister is replying. If you are not satisfied then you can ask it again.

డా॰ ఎన్॰ జనార్ధన్‌రెడ్డి:- పేదవాళ్లకు ఉచిత వైద్య సహాయం అందించాలనే ఉద్దేశ్యంతోనే నిమ్స్ హాస్పిటల్‌కు రూ॰ 3 కోట్ల అడ్వాన్స్‌గా ఇవ్వడం జరిగింది॰ అదే విధంగా "నిమ్స్" హాస్పిటల్‌కు కోటి రూపాయలివ్వడం జరిగింది॰ ఎం॰జి॰ హాస్పిటల్‌కు అనుబంధంగా ఉన్న ఆర్॰సి॰సి క్యాన్సర్ హాస్పిటల్‌కు రూ॰ 50 లక్షలు ఇవ్వడం జరిగింది॰ వాటిని అక్కడ ఉన్న పేషెంట్స్‌ను వినియోగించుకోవలసిందిగా మీరు చెప్పండి॰ అంతేకాకతుండా ఇంకా ఏమైన ఉంటే దయచేసి మీరు నిమ్స్ డైరక్టర్‌కు రికమెండ్ చేయండి॰ కెన్యూస్ కేసులు, పేదవాళ్ళు అయితే ఈ నిధి నుండి వారికి సహాయం అందించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను॰

జనార్ధన్‌రెడ్డిగారు, అపోలో హాస్పిటల్ గురించి చెప్పారు॰ వీళ్ళు అయిదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు దాని విషయంలో పట్టించుకోలేదు॰ కాని మేము వచ్చిన తరువాత పేదవాళ్లకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో 10 శాతం ఇన్‌పేషెంట్, 40 శాతం అవుట్ పేషెంట్ క్రింద ఫ్రీగా ట్రీట్‌మెంట్ ఇవ్వాలని చెప్పి ఆదేశాలివ్వడం జరిగింది॰ మా డైరక్టర్ ఆఫ్ హెల్త్ రెగ్యులర్‌గా ఇన్‌స్పెక్షన్స్ చేయడం జరుగుతున్నది॰ ఎక్కడయినా ఫ్రీ ట్రీట్‌మెంట్ దొరకడం లేదంటే దానిమీద ఖచ్చితంగా చర్యలు తీసుకొంటాం॰ పేదవారికి వైద్యం అందించేందుకు ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని నేను మనవి చేసుకుంటున్నాను॰

డా॰డి॰ఎల్॰ రవీంద్రారెడ్డి:- స్పీకర్‌సార్, జనార్ధన్‌రెడ్డిగారు చాల స్పెసిఫిక్‌గా అడిగారు॰ తెల్లరంగు రేషన్‌కార్డులున్నవారికి ఫ్రీట్రీట్‌మెంట్ ఇస్తారా, లేదా అని అడిగారు॰ దానికి మంత్రిగారు సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు॰ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు॰ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెల్లరంగు కార్డులున్నవారందరికీ రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్‌లో ఫ్రీగా వైద్య సహాయం అందేది॰ ఇప్పుడు ఇవ్వడం లేదు॰ Now, they are asked to approach the Chief Minister for relief under Chief Minister's Relief Fund. లేకపోతే కొత్తగా పెట్టిన ఈ రోగ సహాయ నిధికి అయిన అప్లోచ్ కామంటున్నారు॰ పేదవాళ్లకు మీరు ఫ్రీగా ట్రీట్‌మెంట్ అందిస్తారా, లేదా స్పెసిఫిక్‌గా చెప్పండి॰ మంత్రిగారు చాల గొప్పలు చెప్పుకొంటున్నారు॰ మా వైద్య ఆరోగ్య శాఖ

బాగా పని చేస్తున్నది అంటున్నారు. నిన్ననే "వార్త" పేపర్‌లో వచ్చింది. ఉస్మానియా హాస్పిటల్‌లో మందులు లేవని వచ్చింది. మీరు కూడ చూశారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు "షేమ్" "షేమ్" అనసాగారు)

అధ్యక్షా, మంత్రిగారు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి ఈ శాసనసభలోనే మంత్రిగారు ఒక హామీ ఇచ్చారు. టీచింగ్ హాస్పిటల్స్‌లో మందుల కొరత లేకుండా చూస్తాం, టీచింగ్ హాస్పిటల్స్‌లో బెండర్స్ పిలిచి మెడికల్ షాప్స్ ఓపెన్ చేయిస్తాం. అని చెప్పారు. ఒక సంవత్సరం దాటిపోయింది. దానిని ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయలేదు. ఈ మంత్రిగారు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. అది నిజం కూడ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాబట్టి తెల్లరంగు రేషన్‌కార్డులున్నవారికి ఫ్రీగా ట్రీట్‌మెంట్ చేస్తారా, లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్, హాస్పిటల్స్ గురించి కాంగ్రెస్ పార్టీ కూడ మాట్లాడితే చాల భయంకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. హాస్పిటల్స్ అంటే భయపడి పారిపోయే పరిస్థితులుంటే, కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఈ రోజు హాస్పిటల్స్ కట్టిస్తున్నాం. 150 హాస్పిటల్స్, సూపర్ స్పెషాలిటీ.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వినండి, ఊరికే మాట్లాడం కాదు. అధ్యక్షా, ఇంతకుమునుపు హాస్పిటల్స్ అంటే భయంకరమైన పరిస్థితి ఉండేది. అయితే ఈ రోజు అంతా మార్చేశానని కాని, అంతా మారిపోయిందని కూడ చెప్పడం లేదు కాని, అయితే ఆ డైరక్షన్‌లో తీసుకొని పోతున్నానని మాత్రం స్పష్టంగా చెప్పగలను. అన్ని గ్రామాల ప్రజలు అప్రిసియేట్ చేసే విధంగా ఆ రోజు ఆ దిశలో పోతున్నాం. సెకండరీ హాస్పిటల్స్ మీద రూ. 150 నుండి 200 కోట్ల ఖర్చు పెడుతున్నాం. ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు కావలసిన బిల్డింగ్స్‌కొరకు ఖర్చు పెడుతున్నాం. గతంలో మందుల కొనుగోలుకు రూ. 30 కోట్ల బడ్జెట్ ఉంటే ఈ రోజు రూ. 60 కోట్ల పెంచాం. అదే విధంగా ఈ రోజు సిమ్స్ హాస్పిటల్‌లో తెల్లరంగు రేషన్‌కార్డులున్నవారికి గాను రూ. 4 కోట్ల రీ-ఇంబర్స్ చేస్తున్నాం. అదీ కాకుండా, నౌ ఇట్ ఈజ్ వెరీ క్లియర్, అంటే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు పోయిన వారందరికీ ఫ్రీగా ట్రీట్‌మెంట్ చేయాలంటే కుదరదు అనే ఉద్దేశ్యంతోనే సిమ్స్ హాస్పిటల్స్‌కు రూ. 4 కోట్ల వరకు పెండింగ్‌లో పెట్టాం. ఆ నాలుగు కోట్ల రూపాయలను ప్రస్తుతం డైరక్టరే ఇస్తారు. That is the information I would like to submit. అదే విధంగా పి.ఎం.రిలీఫ్ ఫండ్ ఏ విధంగా అయితే ఇస్తున్నారో, అదే విధంగా సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుండి డబ్బులు ఇవ్వడం జరుగుతున్నది. నా దగ్గరకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ గురించి చాలా మంది ఎం.ఎల్.ఏ.లు వచ్చారు. ఈరోజు మేరు ఆలోచిస్తే, కొన్ని వేల మందికి కంటి ఆపరేషన్లు జరిపించి, కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది. మొత్తం 3 లక్షల 60 వేల మందికి కంటి ఆపరేషన్స్‌కు మూడవ విడత జన్మభూమి కార్యక్రమంలో ఇవ్వడం జరిగింది. రాబోయే..

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాట్లాడితే జన్మభూమి.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను ఎవరి గురించి మాట్లాడడం లేదు. జన్మభూమిని కూడ ఎగతాళి చేసే మనుష్యులకు ఇక కన్నతల్లి మీద కూడ వాళ్లకు నమ్మకం ఉండదు. కన్నతల్లిని కూడ అగౌరవపరిస్తే నేను ఏమి చేయలేను. జన్మభూమి కార్యక్రమాన్ని కూడ ఎగతాళి చేసే పరిస్థితి వస్తే, అది క్షమించరాని విషయమే.

గత 10 సంవత్సరాలుగా ఒక్క డాక్టర్‌ను కూడ నియమించకపోతే, ఈ ఒకటిన్నర సంవత్సరకాలంలో 2 వేల మంది డాక్టర్స్‌ను రిక్రూట్ చేశాం. 4 వేల మందికి పైగా పారా మెడికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేశాం. అదే మాదిరిగా జిల్లాల్లోని హాస్పిటల్ బిల్డింగ్స్ రిపేర్స్‌కొరకు రూ. 50 లక్షల ఇచ్చాం. అన్ని హాస్పిటల్స్‌ను రిపేర్ చేయించాం. మీ మీ నియోజకవర్గాల్లో సుమారు 150 సెకండరీ హాస్పిటల్ బిల్డింగ్స్ కడుతున్నాం. ఎక్కడెక్కడ కడుతున్నదీ, ఎంత ఖర్చు పెడుతున్నదీ రేపో, ఎల్లుండో ఇన్‌ఫర్మేషన్ మీ ముందు పెడతాను. చాలా మంది మాట్లాడుతున్నారు అప్పుతెస్తే ఎందుకు తెచ్చారంటారు. తేకపోతే ఎందుకు తేలేదు అంటున్నారు. దానిపైన మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజు మొత్తం మీరు చూస్తే ఒక కోటి రూపాయాల్ని ప్రతి జిల్లాకు రిలీజ్ చేయడం జరిగింది; హాస్పిటల్స్ రిపేర్స్‌కొరకు. అదే విధంగా హైదరాబాద్ సిటీలోని ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌కు రూ. 2.8 కోట్లు రిలీజ్ చేసి, వాటన్నింటిని కొంతవరకు మెయిన్‌టేయిన్ చేస్తున్నాం. అదే మాదిరిగా "ఇల్‌నెస్ అసిస్టెన్స్ ఫండ్" క్రింద రూ. 5 కోట్లు ఇప్పటికే రిలీజ్ చేయడం జరిగింది. అదే విధంగా స్విమ్స్‌కు, నిమ్స్‌కు రిలీజ్ చేశాం. మ్యాగ్జిమమ్ ఖర్చు పెడుతున్నాం. ఇంకా కావాలంటే ఎట్లా? అడగడంలో తప్పులేదు. కాని డబ్బులు ఖర్చు పెట్టలేదు, మందులు కొనడానికి గవర్నమెంట్ దగ్గర డబ్బులు లేవు అనడం మంచిది కాదు. ఇకా ఏవైన సజేషన్స్ ఉంటే తప్పకుండా ఆలోచిస్తాం.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- సార్, ముఖ్యమంత్రిగారి స్కేట్‌మెంట్ ఎలా ఉందంటే operation is success but the patient died అనే విధంగా వుంది. మేము క్వశ్చన్‌ను చాల స్పెసిఫిక్‌గా అడిగాం. బైపాస్ సర్జరీ విషయమ్మై ఈ క్వశ్చన్ వేయడం జరిగింది. కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనూ, నిమ్స్‌లోనూ వైట్‌కార్డు హోల్డర్స్‌ను మీరు ఇమ్మీడియేట్‌గా అడ్మిట్ చేసుకొని ట్రీట్‌మెంట్ ఇస్తారా? అది ఇవ్వడంలేదని చెప్పాం. వారంరోజుల క్రిందట మా సర్పంచ్‌ను అడ్మిట్ చేయడానికి అతని దగ్గర డబ్బులు లేకపోతే నేను డబ్బులిచ్చి, అడ్మిట్ చేయించాను. అయితే ఈరోజున మంత్రిగారు మాట్లాడుతూ నిమ్స్‌కు రూ. 3 కోట్లు ఇచ్చామని చెప్పారు. ఈ రోజున నిమ్స్‌లో ఉన్న డిమాండ్ ఎంత? నిమ్స్ హాస్పిటల్‌కు ఎంత డబ్బు అడ్వాన్స్‌గా ఇచ్చారు? ప్రభుత్వం నుండి వారికి రావలసిన డబ్బు ఎంత? మీరు ఇచ్చిన డబ్బు ఎంత? ఆ గ్యాప్‌ను మీరు పూడ్చడానికి ఏమి చేస్తారు? మూడవది, ఈరోజు ప్రభుత్వ హాస్పిటల్స్‌కాని, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో మేనేజ్‌మెంట్ ఆర్డర్స్ ప్రకారం కొంత శాతం

పేద ప్రజలకు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని ఉంది. దాని గురించి మీరు చెప్పడం లేదు. ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇచ్చే విధంగా ప్రోత్సహ్య తరపున ఉత్తర్వులు జారీ చేస్తారా? హాస్పటల్స్‌ను
9.50 ఇంప్రూవ్ చేయడానికి శాసనసభ్యులతో అడ్వయిజరీ కమిటీలు ఏర్పాటు
ఉ. చేయాలనేది గతంలో వుండినది. అది ఈ రోజు వరకు కూడా అమలులో లేదు. కావున ప్రత్యేకంగా గవర్నమెంట్ హాస్పటల్స్‌ను ఇంప్రూవ్ చేయడానికి పంబంధించిన శాసనసభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడానికి కేమయినా ఆదేశాలు ఇస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ హాస్పటల్స్ అన్నిటినీ స్క్రీమ్‌లెస్ చేయడమే గాకుండా, ఏవయితే, సెకెండరీ హాస్పటల్స్ వున్నాయో వాటి విషయంలో ఎం.ఎల్.ఏ.ల ఆధ్వర్యంలో కమిటీలు వేయాలని, అదే మాదిరిగా మండల్ లెవల్‌లో ప్రాయిమరీ హెల్త్ సెంటర్స్ విషయంలో మండల్ ప్రజా పరిషత్ అధ్యక్షతన కమిటీ వేయాలని, అదే మాదిరిగా ఎ.ఎన్.ఎం. సెంటర్స్ విషయంలో కూడా కమిటీ వేస్తున్నాము. అది ఎనౌన్స్ చేశాము. ప్రాసెస్‌లో వున్నది. ఇంతకు ముందు కమిటీలు వున్నాయి కానీ ఆ కమిటీలు సరిగ్గా ఫంక్షన్ చేయడం లేదు. అందుచేత ఇప్పుడు క్రొత్తగా కమిటీలు వేస్తున్నాము.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, గుండె జబ్బులకు సంబంధించి అపోహ్ అయ్యే రోగుల సహాయానికి సంబంధించిన ప్రశ్న సర్. కానీ ముఖ్యమంత్రిగారు ఏ అవకాశం వచ్చినా వారి పాలసీని చక్కగా ఎక్స్‌ప్లెయిన్ చేసుకోడానికి శాసనసభను వేదికగా వాడుకుంటున్నారు.

(అధికార పక్షం నుంచి అభ్యంతరాలు)

పినే ఓపిక లేకపోతే ఎలా? హెల్త్ పాలసీ గురించి ఎవరు చెప్పుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ పాయింట్ ఏమిటంటే.....

(అధికార పక్షం నుంచి అంతరాయం)

పినే ఓపిక లేకపోతే ఎలా సర్? ఏమిటిది?

మిస్టర్ స్పీకర్:– గొడవ చేయడం మంచిది కాదు.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– ఇప్పుడు నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకురావాలని అనుకుంటున్నాను. ఈ మధ్య కాలంలో గుండె జబ్బులు విపరీతంగా పెరిగాయి. గుండె జబ్బుతో బాధపడే రోగులు హాస్పటల్స్‌కు ఎక్కువగా వస్తున్నారు. ఇలాంటి రోగుల విషయంలో డబ్బులు అయినా కట్టండి, లేకపోతే పి.ఎం. లేకపోతే పి.ఎం. ఫండ్స్ నుంచి అయినా శాంక్షన్ తెచ్చుకున్న తరువాతనే అడ్మిట్ చేసుకుంటామని హాస్పటల్ యాజమాన్యం రిజెక్ట్ చేస్తున్నారు. ఒక చిన్న బాలుడు

హాస్పటల్‌కు వచ్చిన తరువాత హాస్పటల్‌లో అడ్మిట్ చేసుకోకపోతే నేను సి.ఎం.గారి ఫండ్ కోసం తిరుగుతున్నప్పుడు సి.ఎం.గారు బిజీగా వున్నారు. ఫండ్స్ శాంక్షన్ అయ్యేలోగా ఆ బాలుడు వది పోయాడు. ఈ రకమైన దురవస్థ హాస్పటల్స్‌లో ఎదురవుతున్నది. వారు శాంక్షన్ చేయడానికి ఏమయినా నార్మ్స్ పెట్టుకుంటే బాగుంటుంది. వారు శాంక్షన్ చేసే లోగా ఆ బాలుడు వనిపోయిన విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి, లెటర్ కూడా వ్రాసాము. ఈ రకమైన దురవస్థ వున్నది. రూలింగ్ పార్టీ మెంబర్స్ సి.ఎం.గారిని పొగడాలనుకుంటే పొగడమనండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ప్రాక్టికల్‌గా వుండే డిఫికల్టీస్ చెబుతున్నాను. గుండె జబ్బులు కానీ, ఇతరత్రా జబ్బులు వున్నా కానీ నిమ్స్ హాస్పటల్‌లో వెంటనే అడ్మిట్ చేయాలి. సి.ఎం. ఫండ్ నుంచి లేకపోతే పి.ఎం. ఫండ్ నుంచి రిలీఫ్ వచ్చేలోగా ప్రీమినరీగా చేయవలసిన డ్యూటీ వారు చేయాలి. కార్పొరేటెడ్ హాస్పటల్స్ మీద శాసనసభ్యులతో ఒక కమిటీని వేయడం జరిగింది. కార్పొరేటెడ్ హాస్పటల్స్‌లో పేదవాళ్లకు 10 శాతం ఖచ్చితంగా ఉచితంగా వైద్యం చేయాలని మనం ఆదేశాలు ఇచ్చాము. కానీ గవర్నమెంట్ హాస్పటల్స్‌లో పూర్ పేషంట్స్ అడ్మిట్ అయితే కనీసం వాడి ప్రాణాన్ని కాపాడవలసిన బాధ్యత మనకు లేదా? కాబట్టి ఈ విషయం మీద సి.ఎం.గారు స్పందించి ఏదన్నా మెకానిజం వర్క్ అవుట్ చేయాలి. పేద వాడికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, దురదృష్టవశాత్తు రోగాలు కాస్ట్లీ అయిపోయాయి. వెనుకటికి ఏదో 20 సంవత్సరాలు, 15 సంవత్సరాల క్రితం వున్న పరిస్థితి కాదు. రోగ నివారణ కూడా కాస్ట్లీ అయిపోయింది. గుండె జబ్బులకు సంబంధించి బైపాస్ సర్జరీకి హాస్పటల్స్‌కు వచ్చే రోగులకు సంబంధించిన ప్రశ్న. తెల్లకార్డు వారికి 30 వేల రూపాయలు ఇస్తున్నారు. దానిని మేము కాదనడం లేదు. సి.ఎం.గారి దగ్గరకు వస్తే ఇనరస్‌గానే ఇస్తున్నారు. వున్న మేరకు ఇస్తున్నారు. మాగ్జిమమ్ బెనిఫిట్ పొందుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే 30 వేల రూపాయలు సరిపోక ఇంకా అదనంగా 1 లక్షా 50 వేలు, 1 లక్షా, 60 వేల రూపాయలు ఆపరేషన్‌కు అవుతున్నాయి. అలాగే పి.ఎం.గారికి వ్రాస్తే వారు కూడా ఇదివరకు 20 వేల రూపాయలు ఇచ్చేది, ఇప్పుడు 30 వేల రూపాయలు పంపిస్తున్నారు. కానీ అది సరిపోని పరిస్థితి వున్నది. నిజంగా పేద రోగి విషయంలో ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో ఆపరేషన్ జరగనటువంటి పరిస్థితులలో ప్రత్యేకంగా సి.ఎం.గారిని అడగవలసిన పరిస్థితి వస్తున్నది. నేను నిన్న కూడా ఒకటి అడిగితే స్పెషల్ కేసుగా కన్సిడర్ చేస్తామన్నారు, కానీ చేయలేదు. ఈ డబ్బు సరిపోవడంలేదు. దయచేసి దానిని పెంచడానికి వరల్డ్ బ్యాంక్ నుంచి కానీ, లేకపోతే ఇతర సోర్స్ నుంచి కానీ ప్రయత్నం చేయాలి. హాస్పటల్స్‌ను ఇంక్రీజ్ చేస్తున్నారు. డాక్టర్స్‌ను అప్పాయింట్ చేస్తున్నారు. ఇది రెగ్యులర్ పాలసీ. మేము దాని గురించి ప్రశ్నించడంలేదు. ఈ బైపాస్ ఆపరేషన్స్ వ్యవహారంలో తెల్ల కార్డులు వున్న వారికి ఇచ్చేడబ్బు చాలడంలేదు కాబట్టి దానిని ఏమయినా ఇంక్రీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? నిమ్స్‌కు రీ ఎంబర్స్‌మెంట్ జరగలేదని అంటున్నారు. మాకు మాత్రం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిమ్స్‌కు ఏమయినా బకాయిలు ఈ ప్రభుత్వం చెల్లించలేదా? ఒకవేళ చెల్లించవలసి వస్తే త్వరగా చెల్లిస్తే సమస్య పరిష్కారం

అవుతుంది. హెల్త్ పాలసీ ప్రకారం అడ్మిషన్సుకు డబ్బులు అడగకుండా ముందు ఏమయినా పరిష్కారం చేయాలి గదా?

మిస్టర్ స్పీకర్:– క్వెశ్చన్‌ను దృష్టిలో పెట్టుకోవాలి. మొదటి ప్రశ్నకు అర్ధగంట సమయం పట్టింది. రెండవ ప్రశ్నకు ఇంకొక అర్ధగంట తీసుకుంటున్నారు. ప్రశ్నను ఇలా డ్రాగన్ చేయాలనుకుంటే నేను ఏమీ చేయలేను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– వైట్ కార్డ్‌తో పేదవాడు అడ్మిషన్‌కు వెడితే కనీసం డయాగ్నసిస్‌కు కూడా డబ్బులు అడుగుతున్నారు. వైట్ కార్డ్ హోల్డర్‌కు ఇచ్చే 30 వేల రూపాయలలో అయినా ఎగ్జామిన్ చేయడానికి ప్రయత్నం చేయాలి గదా? దయచేసి దానిని పెంచడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– గవర్నమెంట్ చేప్పే దానికి వాస్తవాలకు వ్యత్యాసం వున్నది.

మిస్టర్ స్పీకర్:– ముఖ్యమైన అంశం కాబట్టి సమయం కేటాయించాను. గవర్నమెంట్ అన్ని విషయాలను ఫుల్‌ఫిల్ చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికి మరల అడుగుతున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, నిమ్స్ మరియు ఇతర హాస్పటల్స్‌లో వైట్ కార్డ్ చూపించినా కూడా డబ్బులు కట్టించుకుంటున్నారు. డబ్బులేనిది అడ్మిషన్స్ యివ్వడం లేదు. దీనిని నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి ఇస్తున్నామని గౌరవ మంత్రిగారు చెబుతున్న దానిని మేము కాదనడానికి వీలులేదు. 1 లక్షా,, లేకపోతే 1 లక్షా 50 వేల రూపాయలు ఖర్చు అయ్యే బైపాస్ సర్జరీకి ప్రభుత్వం ఇచ్చే ఈ 30 వేల రూపాయలు ఏ మాత్రం సరిపోవు. ఆ పేదవాడు మిగతా డబ్బులు ఎక్కడి నుంచి తీసుకురావాలి? అందుచేత ప్రభుత్వం పేద వాడి విషయం ఆలోచిస్తుందా? ప్రభుత్వమే భరించవలసిన అవసరం వున్నదా, లేదా? డిస్ట్రిక్ట్ లెవల్‌లో వున్న జనరల్ హాస్పటల్స్‌లో మందులు లేవనే విషయం పదే, పదే చెబుతున్నారు. ప్రతి రోజు పేపర్స్‌లో వస్తున్నది. అది వాస్తవం కాదనడానికి వీలులేదు. ఇప్పుడు హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో వున్న ఉస్మానియా మరియు గాంధీ హాస్పటల్స్‌లో సి.టి. స్కానింగ్ విషయంలో ముఖ్యమంత్రిగారికి పదే, పదే చెప్పాము. హైదరాబాద్ ఉస్మానియా హాస్పటల్‌లో ఏర్పాటు చేశామని చెప్పారు. కాని ఇంతవరకు సి.టి. స్కానింగ్ విషయంలో ఒక ఆలోచనకు రాలేదు. అన్ని డిస్ట్రిక్ట్‌లలో వున్న గవర్నమెంట్ హాస్పటల్స్‌లో మరియు హెడ్ క్వార్టర్స్‌లో వున్న హాస్పటల్స్‌లోను ఈ సి.టి. స్కానింగ్ ఎందుకు పెట్టడం లేదు? పేద ప్రజలు బయటకు పోయి రూ.500 లు ఖర్చు పెట్టుకునే పరిస్థితిలో లేరు. మరి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నప్పుడు దీనికొరకు ఎందుకు శ్రద్ధ తీసుకోవడంలేదు? గౌరవ ముఖ్యమంత్రి గారు, ఆరోగ్యశాఖామాత్యులుగారు ఇద్దరు మాట్లాడుకుంటున్నారు. నాకు సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్:- పబ్లిక్ డిమాండ్ అవుతున్నారు. ఇది వైట్ కార్డ్ హోల్డర్ ఇష్యూకు మాత్రమే పరిమితం కావాలి.

10.00 శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, నిమ్స్‌లోను, ఉ. ఇతర మూసర్ స్పెషాలిటీస్ హాస్పిటల్స్‌లోనూ వైట్‌కార్డ్ హోల్డర్స్ వెడితే అడ్మిట్ చేసుకోవడంలేదు. ముందు డబ్బులు డిపాజిట్ చేయాలంటున్నారు. పెద్దలు చెప్పినట్టు తరువాత సి.ఎం., రిలీఫ్ ఫండ్‌నుంచి, సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి 30, 30 వేల రూపాయలు ఇప్పిస్తున్నారు, అయితే ఈలోపల పేషెంట్ చనిపోతున్నాడు..... వాట్ ఆర్డర్‌లో లేదు.....

Mr. Speaker:- If Hon'ble Members want to chit-chat they can go and chit-chat in the lobbies.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. వైట్ కార్డ్ హోల్డర్స్‌కు ట్రీట్‌మెంట్ ఇస్తున్నామని హెల్త్ మినిస్టర్‌గారు చెప్పారు. అది తప్పు. స్పెషల్స్ నిమ్స్‌లో వైట్‌కార్డ్ వున్నవారు కార్డియక్ అరెస్ట్ అయిపోతే వాళ్ళు డబ్బు జమ చేయమని చెపుతున్నారు. ఇలా ఎన్నో ఎగ్జాంపుల్స్ వున్నాయి. సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి; పి.ఎం. రిలీఫ్ ఫండ్‌నుంచి డబ్బులు వచ్చేవరకు పేషెంట్ చనిపోతున్నారు.

Mr. Speaker:- It is a simple point; whether white-card holders are given free treatment or not? You need not talk so much.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మా రిక్వెస్ట్ వినండి సర్. ఎం.ఎల్.ఎ.లు, లేక ఎం.పి.లు ఇంటర్వెన్ అయితేనే సి.ఎం., పి.ఎం. రిలీఫ్ ఫండ్స్ నుంచి డబ్బు ఇస్తున్నారు, లేకుంటే లేదు. ఈలోగా పేషెంట్స్ చనిపోతున్నారు. కాబట్టి అలాకాకుండా వైట్‌కార్డ్ వుంటే డైరెక్ట్‌గా అడ్మిట్ చేసుకొంటే బాగుంటుంది. రీసెంట్‌గా కమ్యూనల్ రైట్స్ జరిగినప్పుడు పోలీస్ ఫైరింగ్‌లో ఇంజూర్ అయ్యారు.....

Mr. Speaker:- It is an individual case. Don't refer to individual cases. You talk about general policy.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఫైరింగ్‌లో ఇంజూర్ అయిన వ్యక్తిని ఉస్మానియా హాస్పిటల్‌లో చేరిస్తే, హెల్త్ మినిస్టర్‌గారు విజిట్ చేసి అక్కడ ట్రీట్‌మెంట్ బాగా లేకపోతే నిమ్స్‌కు షిఫ్ట్ చేశారు. డాక్టర్ అలీ అనే వ్యక్తి బుల్లెట్ ఇంజూరీస్‌వల్ల అక్కడికి షిఫ్ట్ కావడం, ఆయన ట్రీట్‌మెంట్‌కు అయిన ఖర్చును రీఇంబర్స్ చేస్తామన్నారు కాని ఇంతవరకూ చేయలేదు. ఆయన 4 వేల రూపాయల మందులు కొనుక్కొన్నారు, కాని రీఇంబర్స్‌మెంట్ జరగలేదు.....

Mr. Speaker:- If you have any difficulty, you approach the Government.

(Interruptions)

it is a discussion on general policy. Don't refer to individual cases. If you want you send papers to the Government through me.

Sri Gade Venkata Reddy:- The main question is relating to free treatment to the white-card holders. మేము చేస్తున్నామని అంటున్నారు, అది వాస్తవం కాదని చెప్పడానికి నేను నిలబడింది. వారు ఫ్యాక్ట్స్ తెలుసుకొని, అక్కడ చేయడంలేదు, మేము ఈ విషయం కన్సిడర్ చేస్తామని వారు ఒక మాట చెప్పివుంటే ఇంత ఘర్షణ వుండేది కాదు. నిమ్స్ హాస్పిటల్‌కు పేషెంట్ పోయినప్పుడు ట్రీట్‌మెంట్‌కు ఇంత ఖర్చు అవుతుందని, ఒక లక్షకో, రెండు లక్షలకో, 50 వేలకో, 70 వేలకో వారు ఎస్టిమేట్ తయారు చేస్తారు. 1993-94లో గవర్నమెంట్ నుంచి అటోమెటిక్‌గా రీఇంబర్స్‌మెంట్ వచ్చేది. ఇప్పుడు గవర్నమెంట్ నుంచి 30 వేలు రీఇంబర్స్‌మెంట్ ఆటోమెటిక్‌గా ఇచ్చి ఇంకా ఎక్కువ ఎమౌంట్ అయితే అప్పుడు చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌కోసం పోవాలి. ఇప్పుడు క్యాజువల్ లెటర్స్ వ్రాస్తే సి.ఎం. రిలీఫ్ ఫండ్‌నుంచి 30 వేలు ఇస్తున్నారు, స్పెషల్ కేసు ఏమైనా వుంటే రూ. 50 వేలు, రూ. 60 వేలు ఇస్తున్నారు. వెట్‌కార్డ్ హోల్డర్‌కు లక్ష రూపాయలు ఎస్టిమేట్ వేస్తే లెటర్‌వ్రాసే ప్రభుత్వం రూ. 30 వేలు ఆటోమేటిక్‌గా ఇస్తోంది, పర్సనల్‌గా ఎఫోర్ట్ అయితే మరో రూ. 30 వేలు ఇస్తున్నారు, ఈ రూ. 60 వేలు పోను మిగతా 40 వేలు పేషెంట్ స్వయంగా కట్టుకోవలసిన పరిస్థితి వుంది. నేను మనవి చేసేది పేషెంట్‌ను ఇమిడియట్‌గా చేర్చుకొనడానికి మొదట ఇన్వెస్టిగేషన్‌కు డబ్బు చెల్లించవలసి వస్తోంది, ఇది బాగాలేదు. కాబట్టి దీనిగురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఇక రెండవది ముఖ్యమంత్రిగారు ఎప్పుడు చూసినా ఇది చేశాం, అది చేశాం అంటారు. మా టైంలోనే వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ 600 కోట్ల రూపాయలు అడిగామని జ్ఞాపకం చేస్తున్నాను, అంతే తప్ప ఏమీలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, కన్‌స్ట్రాయింట్స్ అందరికీ తెలుసు. నేను చెప్పింది జనరల్‌గా నిమ్స్‌లో వెట్‌కార్డ్ హోల్డర్స్‌కు డైరెక్ట్‌గా ఇవ్వడానికి 3.5 కోట్ల రూపాయల బడ్జెట్ వుంది. అందుకు సి.ఎం. పర్మిషనో, ఇంకొకరి పర్మిషనో, అవసరం లేదు. వారు ఇస్తున్నారు....

(అంతరాయము)

వాగేశ్వరరావుగారికి ఎన్ని చేసినా ఆయనకు ఇంకా సాటిస్‌ఫ్యాక్షన్ లేదు. అయనది తప్పు అని నేను అనడంలేదు. ఆయన సమస్య ఆ మాదిరిగా వుంది. సి.ఎం. రిలీఫ్ ఫండ్‌నుంచి నేను 15 కోట్ల రూపాయలు ఇచ్చాను. నేను ముఖ్యమంత్రిని కాకముందు ఒక్కరికి కూడా ఇప్పించుకోలేకపోయాను కాని ముఖ్యమంత్రి అయిన తరువాత మీరంతా చెపితే ప్రాణాలు కాపాడడానికి ఒక్కొక్కరికి రూ. 30 వేలు, రూ. 50 వేల చొప్పున రూ. 15 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇప్పుడు సి.ఎం. రిలీఫ్ ఫండ్ మొత్తం అయిపోయింది. ఇప్పుడు డబ్బులు లేని పరిస్థితికి వచ్చాం. ఇక 3.5 కోట్ల రూపాయలు వారి దగ్గర పెట్టాం, నిమ్స్ డైరెక్టర్ డైరెక్ట్‌గా ఇచ్చుకోవచ్చు.

అంతేకాక 'ఇల్‌నెస్ ఫండ్' క్రింద ఇంకో రూ. 3 కోట్లు పెట్టాం. అంటే మొత్తం రూ.6.5 కోట్లు పెట్టాం, ఇంకో 1, 2 కోట్లు ఇవ్వాలంటే ఇవ్వగలుగుతాం కాని రాష్ట్రంలోని వెల్ఫేర్ హోల్డర్స్ అందరికీ నిమ్స్‌లో ఇవ్వాలంటే దేవుడివల్ల కూడా సాధ్యంకాదు. మీరు కూడా వాస్తవాలు ఆలోచించాలి. మాగ్జిమం ఎంతవరకు చేయగలుగుతామో అంతవరకు చేస్తాం, చేసి తీరుతాం కూడా....

Mr. Speaker:- Hereafter, single supplementaries. Today we have to complete short discussion on Agricultural

శ్రీ. పి. జనార్ధన్‌రెడ్డి:- ఇంతకుముందు నిమ్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా చేసినప్పుడు అప్పుడు వున్న ముఖ్యమంత్రి ఎవర్నైనా తెల్లకార్డు వున్నవారికి ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇస్తామన్నారు. నేను వచ్చిన తరువాతే సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి డబ్బు ఇచ్చానని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు.....

మిస్టర్ స్పీకర్:- ఎక్కువ ఇస్తున్నామన్నారు.....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గతంలో వున్న ముఖ్యమంత్రులు కూడా ఇచ్చారు. అందువల్ల ఇది ఈ ముఖ్యమంత్రిగారు వచ్చాక పెట్టింది కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పటినుంచి ఇచ్చారు. ఈయన వచ్చి గొప్ప పని చేసింది లేదు. జన్మభూమి అంటే మాకు వ్యతిరేకత లేదు. జన్మభూమి అంటే జన్మనిచ్చిన తల్లి అని భావిస్తాం. ఏ కన్న తల్లి పాలు త్రాగామో ఆ కన్న తల్లి రొమ్ము గుద్దం. కన్న తల్లిని గౌరవిస్తాం. మేము రంగులు మార్చం. తెల్లకార్డు వున్నవారందరూ నిమ్స్‌కు రావడంలేదు. రాష్ట్రంలో వున్న కోటి మంది తెల్లకార్డులు వున్న వారంతా నిమ్స్‌కు రావడంలేదు. ఎవరికైతే సీరియస్ రోగాలు వస్తున్నాయో అలాంటి వారు ట్రీట్‌మెంట్ కోసం నిమ్స్‌కు వస్తున్నారు. ఇక 3 కోట్ల రూపాయలు మేము డిపాజిట్ చేశాం, ఇంకో 3.5 కోట్ల రూపాయలు ఇచ్చాం, అక్కడ మొత్తం 6.5 కోట్ల రూపాయలు ఉన్నాయని వారు చెపుతున్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం వున్నవారు నిమ్స్‌కు పోతే వారిని చెక్ చేసి 1 లక్షా 50 వేల రూపాయలు ఖర్చు అవుతుందని ఎస్టిమేట్ వేసి వారి చేతికి లెటర్ ఇచ్చి పంపడం జరుగుతోంది. పేషంట్లను పంపిస్తే అక్కడ ట్రీట్‌మెంట్ దొరకక వారు 10.10 ఇబ్బంది పడుతున్నారు. ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు వారికి దొరికి, ఉ. రికమండేషన్ పొందే లోపలే పేషంట్స్ చనిపోతున్నారు. 'నిమ్స్'లో అడ్మిట్ కాగానే సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి తెల్లకార్డు వున్నవారికి నిధులను రిలీజ్ చేయాలి. ఎం.పి., ఎం.ఎల్.ఎ ల గురించి వెయిట్ చేసే పద్ధతి పెట్టకండి. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల గురించి నేను ఇంతకు ముందే చెప్పడం జరిగింది. కాంగ్రెస్ గవర్నమెంట్ వున్నప్పుడు అపోలో ఆసుపత్రికి స్థలం ఫ్రీగా ఇచ్చారు. 15 శాతం ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని డి.ఓ.లో పేర్కొనడం జరిగింది. ఇక్కడ కూడా గవర్నమెంట్ లెవెల్‌లో 10 శాతం కాని, 15 శాతం క్రాని పేదలకు, వెల్ఫేర్ కార్డ్ హోల్డర్స్‌కు ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇప్పించమని చెప్పండి.

Mr. Speaker:- You are a Floor Leader. You have to follow the time. You don't have any time sense. How can I conduct the business? Why are you repeating the same thing?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పి.పి.పి.సి.లలో డాక్టర్లను రిక్రూట్ చేశామని అంటున్నారు. జనాభా పెరిగిపోతోంది. జనాభా పెరిగినపుడు ట్యాక్సులు ఎక్కువ కలెక్ట్ అవుతాయి. గవర్నమెంట్‌లో బాధ్యులుగా ఎవర్నైతే వున్నారో వారు తప్పకుండా డాక్టర్లను రిక్రూట్ చెయ్యాలి, హాస్పిటల్స్ కట్టించవలసిన బాధ్యత కూడా వారిపై వుంది. ముఖ్యమంత్రి జేబులోంచి తీసి హాస్పిటల్స్ కట్టిస్తున్నారా?

(Interruptions)

Mr. Speaker:- If you don't co-operate, why should I struggle for maintaining time? I am sorry. This is not the way.

శ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం అందిస్తున్నారు. ఇవ్వడం లేదని అనడం లేదు. అయితే అది ఒత్తిడిని తట్టుకునేలా లేదు. అది వారే అంగీకరిస్తున్నారు. తెల్ల కార్డులు వున్నవారందరికీ వైద్య సహాయం ఇవ్వలేమని చెబుతున్నారు. తెల్లకార్డులు వున్న వారందరికీ గుండె జబ్బులు రావు. కొంతమందికే వస్తాయి. ఆ వచ్చిన వారికి మీరు సహాయం చెయ్యాలి. సి.ఎం.గారు అందించే వైద్య సహాయంలో కూడా వివక్షత వుంది. బయట మేము రికమండ్ చేసేవాటిలో అన్నిటికీ కాకుండా, ఒకటో, అరో ఇస్తున్నారు. ప్రతిసారీ ముఖ్యమంత్రిగారినీ కలవలేము. వారు ఆమోదిస్తేనే ఇస్తున్నారు. అవన్నీ సెక్రటేరియట్‌కు వెళతాయి. కాని ఈ లోపల పేషెంట్లు చనిపోతున్నారు.

Mr. Speaker:- It is left to the Government.

శ్రీ పాటూరు రామయ్య:- అదే, మీరు లెక్కలు చెప్పమనండి. ఎవరెవరికి ఎంతెంత ఇచ్చారో లెక్కలు చెప్పమనండి. ఆ వివక్షత లేకుండా వచ్చిన వారికి ఇవ్వడం సబబుగా వుంటుంది.

Mr. Speaker:- Leave it. Why are you repeating?

శ్రీ పాటూరు రామయ్య:- ఇంకొక సూచన ఏమిటంటే, ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ అనే పేరుతో ఒత్తిడి ఎక్కువ పెరుగుతున్నది. ఉస్మానియా ఆసుపత్రిలో మంచి డాక్టర్లు వున్నారు, ఇతర సదుపాయాలు వున్నాయి, బ్లెడ్ బాస్ సర్వీలు అక్కడ చేయడానికి అన్నీ వున్నాయి కాని ఒక్క ఎక్విప్‌మెంట్ మాత్రం లేదు. అక్కడ ప్రభుత్వం ఎక్విప్‌మెంట్‌ను సమకూర్చినట్లయితే కొంతమంది అక్కడకు వెళతారు, ఇక్కడ నిమ్స్‌లో ఒత్తిడి తగ్గుతుంది. ప్రభుత్వం అటువంటి ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. ఆ సూచనను అంగీకరిస్తే ఒత్తిడి తగ్గడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- This is a Question Hour. You put supplementary.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- సర్, సి.ఎం.గారు చెప్పినట్లుగా సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి కోట్లాది మంది వైద్యం చేయించుకోవడం కష్టం. అందరూ అలా చేయించుకోలేరు సి.ఎం. రిలీఫ్ ఫండ్ పెంచుకోవలసిన అవసరం వుంది. గతంలో కూడా ఒకసారి ఉస్మానియా ఆసుపత్రిలో ఒక మహిళకు జరిగిన అన్యాయాన్ని మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. సి.ఎం.గారి రిలీఫ్ ఫండ్ నుండి రూ 30,000/- శాంక్షన్ అయినా కూడా అక్కడ డాక్టర్లు మాకు డబ్బులు అందలేదని అంటే, ఆ మహిళ, ఆమె భర్త రోజుల తరబడి వైద్య సహాయం లేక బయటనే నీలబడవలసిన పరిస్థితి వచ్చింది. ఇంకొక సంఘటనలో నిమ్స్‌కు తెల్లకార్డు తీసుకుని వెళితే - మా నియోజకవర్గంలో ఒక ఎక్స్ ఎం.ఎల్.ఎ. కొడుకు కాలు విరగగొట్టిన సంఘటనలో కాలు విరిగిన వ్యక్తికి తెల్లకార్డు వున్నా సరే రూ. 500.00 అడ్మిషన్ ఫీజు తప్పనిసరిగా, కట్టాలని తీసుకున్నారు. అటువంటి దారుణమైన అవకతవకలపై ప్రభుత్వం ఏమైనా యాక్షన్ తీసుకుంటుందా? ఆ ఇచ్చిన ఫండ్స్ పేదవారికి చేరడంలేదు.

Mr. Speaker:- You observe the time. Please complete it. If every Member takes 15 minutes, what is the fund of having so much Agenda today. you ask supplementary.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- జరుగుతున్న లోపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళితే న్యాయం చేస్తారనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. ప్రభుత్వం నుండి ఫండ్స్ వస్తున్నా కూడా అవి సక్రమంగా పెషెంట్లకు, ముఖ్యంగా పేదవారికి అందడంలేదు. అదేవిధంగా సి.ఎం. రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం చేసుకునేవిధంగా ఆర్థికంగా ఉన్నవారు కూడా బ్లాక్ సర్టిఫికేట్ కోసం సి.ఎం. రిలీఫ్ ఫండ్‌కు అప్లికేషన్ పెట్టుకుని షోండడం జరుగుతోంది. నిజంగా అవసరం వున్న వారికి కూడా అది అందడంలేదు. దీని మీద ఎంక్వైరీ జరిపించమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వంద్రిబాబునాయుడు:- గౌరవ సభ్యుల యొక్క ఆవేదనను నేను అర్థం చేసుకోగలను. గవర్నమెంటుకు కూడా కొన్ని కన్‌స్ట్రెయింట్స్ వున్నాయి. ఒకప్పుడు సి.ఎం. రిలీఫ్ ఫండ్ గురించి కాని సూపర్ స్పెషలిటీస్ గురించి కాని అందరూ ఇక్కడకు వచ్చే పరిస్థితి వుండేది కాదు.

అన్ని డిసీజెస్‌ను ఇంతకు ముందు మామూలు డిసీజెస్‌గా ట్రీట్ చేసేవారము. ఈ రోజు సూపర్ స్పెషాలిటీస్ రావడం, హార్ట్ ఆపరేషన్, క్యాన్సర్ వంటి డిసీజెస్ రావడం, వీటి గురించి ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టడం జరుగుతోంది. ఈ రోజు ఉస్మానియా ఆసుపత్రిలో హార్ట్ సర్జరీకోసం ఎక్విప్‌మెంట్ ఇస్తున్నాం. గాంధీ ఆసుపత్రికి, తిరుపతిలోను డబ్బులు ఇస్తున్నాము. ఇక్కడ కూడా రూ. 3.5 కోట్లు డైరక్టర్‌గారి యొక్క డిస్క్రిషన్‌కు డబ్బులు ఇవ్వడం జరిగింది. వీల్లెనంతవరకు పెషెంట్ తగ్గడానికి రిఫరల్ హాస్పిటల్స్ గురించి

అలోచించి సెకండరీ హాస్పిటల్స్ డెవలప్ చేసి 200 దగ్గర దగ్గర ప్రతి నియోజకవర్గంలోను కాని, లేక 2 నియోజకవర్గాలకు కలిపి కాని మనం ఫెర్మాట్ చేసుకుంటున్నాము. అక్కడ కూడా కొంత ఎక్విప్‌మెంట్ పెట్టి ప్రెషర్ తగ్గిస్తున్నాము; జిల్లా ఆసుపత్రులను కూడా స్ట్రెంగ్థెన్ చేయాలని ప్రయత్నిస్తున్నాము; ఇష్టినేస్ ఫండ్ క్రింద రూ. 3.00 కోట్లు కూడా ఇచ్చాము. అవసరమైతే ఇంకా రూ. 1, 2 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. వీలైనంతవరకూ ఎంతవరకూ ఇవ్వగలుగుతామో అంతవరకూ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. అల్టిమేట్‌గా మన దగ్గర వుండే బడ్జెట్‌నుంచే ఎడ్జస్ట్ చేసుకోవాలి తప్ప ఇంకొక దగ్గర తెచ్చే పరిస్థితి లేదు. ఆ రకంగా మాగ్జిమమ్ ఇచ్చాము.

కుతుబ్‌షాహి సమాధుల నిర్వహణ

54——

*7402- సర్వశ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్‌పురా), అసదుద్దీన్ ఒవైసి (చార్మినార్):- పాఠశాల విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కుతుబ్‌షాహి వంశానికి చెందిన చారిత్రాత్మకమైన రెండు సమాధులు పురావస్తు శాఖ నిర్వహణలో లేవన్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ సమాధులను, వాటికి చెందిన భూములను అక్రమ ఆక్రమణల నుండి పరిరక్షించుటకు తీసుకున్న చర్యలెవి;

(ఇ) లేనిచో, అందుకుగల కారణాలేవి?

పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):- (అ) మెదక్ జిల్లా, పటాన్ చెరువు (గ్రామం) వద్దగల కుతుబ్‌షాహి వంశానికి చెందిన రెండు సమాధులను 1953లో జారీచేసిన తమ ప్రకటన ద్వారా ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వం పరిరక్షించింది; ఆ తేదీ నుండి ఈ సమాధులను పురావస్తు మ్యూజియంల శాఖ నిర్వహిస్తున్నది.

(ఆ) సమాధులు వున్న ప్రాంతం అన్యాయక్రమణకు గురికాలేదు. చట్టవిరుద్ధ శక్తులు ఆ ప్రాంతంలో నిర్మించిన కట్టడాలను మెదక్ జిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేటు పడగొట్టించారు;

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు;

Sri Asaduddin Owaisi:- Speaker Sir, these two tombs at Patancheru in Medak district are the finest tombs in the whole of Asia. They are now in dilapidated condition. I want to know what steps the Government is taking. Secondly, it is the policy of the Government to illuminate all the historical

monuments. For example, in Hyderabad, Charminar is there. It is being illuminated once in a week. Why don't you open Charminar to public? Why did you close for the last five years? What steps you are taking for maintenance of the Charminar?

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, చార్మినార్ విషయం భారత పురావస్తు శాఖకు సంబంధించింది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందింది కాదు. ఆ విషయం భారత పురావస్తు శాస్త్రవేత్తలకు లేఖ వ్రాసి పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

జూరాల ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన భూములకు నష్టపరిహారం

55— *7305-(జి)- సర్వశ్రీ కె. దయాకర రెడ్డి (అమరచింత), ఆర్. చంద్రశేఖర రెడ్డి, పి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), పి. రాములు, పి. సుబ్బయ్య:- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియచేయగలరా:

(ఎ) ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ముంపుకు గురైన ఇతర గ్రామాలతోపాటు కిష్టంపల్లిని కూడా గుర్తించినప్పటికి, ముంపుకు గురైన భూములకు నష్ట పరిహారం చెల్లింపుకు జారీచేసిన వేలి పారుదల, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి శాఖవారి 26-10-1995 తేదీ నాటి జి.ఓ.ఎంఎస్.నం. 278లో ఆ గ్రామాన్ని చేర్చని విషయం వాస్తవమేనా;

(బి) అయినచో, సదరు జి.ఓ. క్రింద ఈ గ్రామాన్ని పరిగణించకపోవుటకు గల కారణములేమిటి;

(సి) ఆ జి.ఓ. క్రింద ఈ గ్రామాన్ని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన గ్రామంగా ప్రభుత్వం ఇప్పుడు పరిగణిస్తుందా?

భారీ, మధ్యతరహా పాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (ఎ) లేదండి- కిష్టంపల్లి గ్రామంలో 68 ఎకరాల 28 గుంటల విస్తీర్ణం మేరకు భూములను, 18 కుటుంబాలను (ఇండిస్థులాలు) ఇప్పటికే సేకరించడమయింది.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

10.20 Sri K. Dayakar Reddy:- Sir, I request you to postpone
ఉ. the Question.

Mr. Speaker:- Question No. 55 (7305) is postponed at the request of the Member.

పి.ఆర్. సంస్థల సిబ్బందికి బెంజరీల ద్వారా పింఛను చెల్లింపు

56—

*7301-(క్యూ)- సర్వశ్రీ కి. ద్వారకానాథరెడ్డి (లక్కిరెడ్డిపల్లి), కి. వీరశేఖరెడ్డి (కమలాపురం), వి. చెన్నయ్య (కొడూరు):- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఎ) పంచాయతీరాజ్ సంస్థల బోధనేతర సిబ్బందికి పెంషను సంబంధమైన ప్రయోజనాలను బెంజరీలద్వారా చెల్లించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా:

(బి) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి;

(సి) లేనిచో, అందుకు గల కారణాలేవి?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (డా. కోడెల శివప్రసాదరావు):- (ఎ) అవునండీ.

(బి) ఆర్థిక శాఖతో సంప్రదించి, ప్రభుత్వోద్యోగులకు మాదిరిగా పంచాయతీరాజ్ సంస్థలలోని నాన్‌గెజిటెడ్ బోధనేతర సిబ్బందికి పింఛను ప్రయోజనాలను బెంజరీల ద్వారా చెల్లించాలనే ప్రతిపాదన ఉన్నది.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కి. వీరశివారెడ్డి:- పంచాయితీరాజ్ సంస్థల్లో బోధనేతర సిబ్బంది పింఛను అందక నానా అగచాట్లు పడుతున్నారు. ఈ పింఛను అందించడంలో చాలా జాప్యం జరుగుతోంది. ఈ పింఛను ఎన్ని రోజుల్లో వారికి అందిస్తారు? దీనికి ఫిరయినా టైమ్ ఫిక్స్ చేసి ఇవ్వమనండి. బెంజరీ ద్వారా వీరికి పింఛను ఇవ్వడానికి చెంచవే వర్యులు తీసుకోవలసినదిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:- తప్పకుండా వీలయినంత త్వరలో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

ప్రొద్దుటూరులోని ఆదిఆంధ్రా క్రైస్తవులకు ఇళ్ల స్థలాల కేటాయింపు

57—

*7302-(ఆర్)- సర్వశ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూర్), డి.యస్. రవీంద్రారెడ్డి, వై.యస్. వివేకానందరెడ్డి (పులివేందుల), యం. నారాయణరెడ్డి (రాయచోటి):- సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వేద ఆదిఆంధ్రా క్రైస్తవ లబ్దిదారులకు కేటాయింపుటకై ప్రొద్దుటూరు పట్టణంలో సర్వే నం.534/5, 534/6లలో భూమిని ప్రభుత్వం సేకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) సొమ్ము చెల్లించిన పిదప ప్రభుత్వం ఇందుకు సంబంధించి అవసరమైన ప్రొసీడింగులను జారీచేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, కేటాయింపును నిలుపు చేయుటకుగల కారణములెవ్వి; నిలుపుదల ఉత్తర్వులను ఎప్పటికి ఉపసంహరిస్తారు?

శ్రీ కడియం శ్రీహరి:- (అ) అవునండీ. ప్రొద్దుటూరు మండలం, మోడమీదిపల్లి గ్రామంలో సర్వే నెం.534/5, 534/6, 534/7 లోని 2.49 ఎకరాల విస్తీర్ణంగల భూమిని, ఆది-ఆంధ్రా కుటుంబాలకు ఇండ్ల స్థలాలను సమకూర్చడంకోసం సేకరించడం జరిగింది. భూమిని 10-1-1977 తేదీని స్వాధీనపరచుకోవడం జరిగింది.

(ఆ) అవునండీ. కడపలోని అప్పటి డీల్ఓ సాంఘిక సంక్షేమ అధికారి రూ. 42,952-50 కొరకు 23-10-1976 తేదీగల అవార్డు నెం. 1/76-77 ద్వారా అవార్డును మంజూరు చేశారు. అయితే, అవార్డీ అయిన శ్రీ హాజీ కె. సయ్యద్ ఖాదర్ వారసులు లేక వీలునామా వ్రాయకుండా మరణించినందున, అయనకు నష్టపరిహార మొత్తాన్ని పంపిణీ చేయడం జరుగలేదు. నష్టపరిహారాన్ని తీసుకోవడానికి అసలైన వారసులు ఎవరూ ముందుకు రాలేదు. అందుచేత, చట్టంలోని నిబంధనల ప్రకారం, ప్రొద్దుటూరులోని మండల రెవిన్యూ అధికారి నష్టపరిహారం మొత్తాన్ని రెవిన్యూ డిపాజిటులో ఉంచారు.

(ఇ) ఈ భూమిని అక్వైర్ చేసుకొన్నాము. అటు లెట్ ఇండస్ట్రియల్ ఫిరియా ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ లెట్ ఇండస్ట్రియల్ ఫిరియా నుండి రెసిడెన్షియల్ యూజ్ కొరకు ల్యాండ్ ఛేంజ్ కోసం ప్రతిపాదనలు పంపించాము. హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ టౌన్ ప్లానింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీవారు దీనిని నెగటివ్ చేయడం జరిగింది. ఆ తరువాత ఈ భూ యజమానికి వారసులుగా కడప సబ్‌ఆర్డినేట్ కోర్ట్‌లో ఒకరు అప్పీల్ చేసుకోవడం జరిగింది. అతనికి అనుకూలంగా అప్పీల్ వచ్చింది. ఆ తరువాత ఈ రెండు నిర్ణయాలు దృష్టిలో పెట్టుకొని ఆ భూమిని ఆ వారసునికి అందచేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- 1976లో ఈ అది అంధ్ర క్రైస్తవులకు భూమిని, ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగింది. భూ ఆసామి హైకోర్టుకి వెళ్ళారు. ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని జడ్జిమెంట్ వచ్చింది. ఆ తరువాత భూమి ఆసామి అంతటితో వదలకుండా సుప్రీంకోర్టుకి వెళ్ళారు. సుప్రీంకోర్టు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వమని చెప్పింది. తరువాత ప్రభుత్వం పట్టాలు ఇవ్వమని హౌసింగ్ ఇచ్చింది. బెనిఫిషరీస్ని సలెక్ట్ చేయడం జరిగింది. పట్టాలు ఇచ్చేటప్పుడు తెలుగుదేశం పార్టీకి చెందిన హౌద్దుటూరు పట్టణ భూ కబ్జాదార్ అయిన లింగారెడ్డి అనే వ్యక్తి ఈ భూమిని కొన్నారు. ఒకసారి నోటిఫై అయిన భూమిని డీనోటిఫై చేయకూడదని గత మార్చి బడ్జెట్ సమావేశాల్లో దేవేందర్‌గౌడ్‌గారు చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఒకసారి భూమిని కొనుగోలు చేసిన తరువాత తిరిగి ఆ భూమిని ఆ ఆసామికే ఇవ్వడానికి వీలులేదు. యాక్ట్ కూడా అలాగే చెప్పడం జరిగింది. ఇటువంటి పరిస్థితిలో హైకోర్టు, సుప్రీంకోర్టుని కాదని ఒకసారి నోటిఫై అయిన భూమిని మళ్ళీ డీ-నోటిఫై చేసి ఎలా ఇస్తారు? దీని వెనుక హౌద్దుటూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడు ఉన్నారు. ఆయన వర్క్ అవుట్ చేశారు. మా వద్ద సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. రేపు అన్నీ అందచేస్తాను. సుప్రీంకోర్టు ఉత్తర్వులు కాదని భూమిని అతనికి ఎలా ఇస్తారు? సుప్రీంకోర్టుకన్నా ఈ ప్రభుత్వం పెద్దదా?

శ్రీ కడియం శ్రీహరి:- 5-1-98న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటివారు ల్యాండ్ ఛేంజెస్‌కి వీలుకాదని ఇన్‌సట్రక్షన్స్ ఇచ్చారు. లెట్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి రెసిడెన్షియల్ లొకాలిటికి మార్చడానికి ఆ విధంగా ల్యాండ్ యూజ్ చేయడానికి వీలులేదని అన్నారు. ఆ ఇన్‌సట్రక్షన్స్ ఆధారంగా 1976లో అక్వైర్ చేసి అవార్డ్ పాస్ చేశామనీ, ఇంతవరకూ దానిని యూజ్ చేసుకోలేదని రీకన్‌వే చేయడం జరిగిందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

Mr. Speaker:- I can't allow. If you want I will postpone it.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- అది రెసిడెన్షియల్ ఏరియా, అక్కడ ఎటువంటి ఫ్యాక్టరీ లేదు. కావాలనే దానిని ఇవ్వకుండా, ఇవ్వకూడదనే ఉద్దేశ్యంతో ఆ విధంగా చేశారు. అక్కడ కాపురాలు ఉన్నాయి. అది రెసిడెన్షియల్ ఏరియా.

Mr. Speaker:- They are saying that is residential area.

శ్రీ కడియం శ్రీహరి:- నో సార్, హౌద్దుటూరు టౌన్ ప్లానింగ్ మ్యాప్‌ని చూడమనండి. దానిలో చాలా క్లియర్‌గా ఉంది. అది లెట్ ఇండస్ట్రియల్ ఏరియా క్రింద ఉంది. చూడమనండి.

(అంతరాయం)

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- హైకోర్టుకి, సుప్రీంకోర్టుకి వెళ్ళారు... ఇది ఫేమిటి?

శ్రీ కడియం శ్రీహరి:- భూ యజమాని, హైకోర్టుకి, సుప్రీంకోర్టుకి వెళ్ళిన మాట వాస్తవం. ఆ రెండు సందర్భాలో డెసిషన్ స్టేట్ గవర్నమెంట్‌కి అనుకూలంగా వచ్చింది. ఇళ్లు కట్టడానికే ప్రయారిటీ ఇవ్వాలని వచ్చింది. దానిని ఆధారం చేసుకొని ఈ లెట్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి రెసిడెన్షియల్ లొకాల్టీగా మార్చడానికి అలా ల్యాండ్ యూజ్ చేయడానికి మార్పు చేయమని ప్రభుత్వానికి పంపిస్తే ప్రభుత్వం నెగటివ్ చేసింది. హౌద్దుబూరుకి సంబంధించిన మ్యాప్ చూడమనండి..

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హైకోర్టు, సుప్రీంకోర్టు పట్టాలు ఇవ్వమని ఇచ్చింది.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:- జనార్ధన్‌రెడ్డిగారు, వరదరాజులురెడ్డిగారు హౌద్దుబూరు మున్సిపల్ మ్యాప్ చూసి ఈ పరిశుకులర్ సర్వే నెంబరు లెట్ ఇండస్ట్రియల్ ఏరియాది కాదని వారు నిరూపిస్తే వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. మాకు ఏమీ అభ్యంతరం లేదు.

(గౌరవనీయులైన కాంగ్రెస్ శాసనసభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు)

(అంతరాయం)

5-1-98న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌వారు మా ప్రపోజల్స్‌ని నెగెటివ్ చేస్తూ పంపించారు. దానికి అనుకూలంగా 19-3-98న ఈ ల్యాండ్ రీకన్వే చేస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.

(Interruptions)

Mr. Speaker:- You cannot get pattas on the Floor of the House.

(అంతరాయం)

I have asked the Minister to re-examine the issue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నో రీఎగ్జామినేషన్.....

శ్రీ కడియం శ్రీహరి:- దెరీజ్ నతింగ్ టు హైడ్. హైకోర్టు, సుప్రీంకోర్టు ఇళ్ల స్థలాలు ఇవ్వమని చెప్పింది. అయితే అర్బన్ డెవలప్‌మెంట్.....

Mr. Speaker:- I have told the Minister to re-examine the issue in consultation with the Municipal Administration Department.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హైకోర్ట్, సుప్రీంకోర్ట్ అయిన తరువాత ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏమిటి?.....

(అంతరాయం)

10.30 ఉ. Mr. Speaker:- Question No. 7105.

(Interruptions)

It is not my job

(Interruptions)

I have told the Minister to re-emamine the issue in consultation with the Municipal Administration Dept.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్లీజ్ మీ టేబుల్‌పైన పెట్టమనండి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- యాక్ట్‌లో చాలా క్లియర్‌గా ఉందండి. ప్లీజ్‌ను మీ టేబుల్‌పైన పెట్టించమనండి.

(అంతరాయం)

Mr. Speaker:- I am sorry. I have already told the Minister to re-examine the issue.

(Interruptions)

I am sorry, I cann't help.

(Interruptions)

Sri T. Jeevan Reddy:- We have got all the details to place before the House.

Mr. Speaker:- They are saying that they want to place the records before the House. What do you say?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్ష, అన్ని రికార్డులను మీ ముందు పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. మీరు డైరెక్షన్ ఇచ్చినట్లుగా I will reopen the issue and I will re-examine it.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ప్లీజ్ మీ టేబుల్ పైన పెట్టించమనండి.

Mr. Speaker:- I have already asked the Government to re-examine the issue. The Minister has also agreed to place all the records before the House. Without hearing me, why do you waste the time of the House?

ప్రభుత్వ పాఠశాలలకు కంటెన్‌జెన్సీ నిధులు

58——

*7105– సర్వశ్రీ ఎస్.వి.సి.పాషా. అప్పలనాయుడు (బొబ్బిలి), వి. లక్ష్మణ రావు (నర్సన్నపేట్), వి. సూర్యనారాయణ (సత్తివాడ):– పాఠశాల విద్యాశాఖమంత్రి దయచెసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు కంటెనజెన్సీ నిధులను విడుదల చేయని విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ పాఠశాలలు స్టేషనరీ, పర్నిచరు, సుద్దముక్క వంటి నిత్యావసర వస్తువులను కూడా సమకూర్చుకొనజాలని దుస్థితిలో ఉన్న విషయం కూడా వాస్తవమేనా?

శ్రీ కె.ఇ. ప్రభాకర్:– (ఆ) లేదండి.

(ఆ) లేదండి. అత్యవసరమైన వస్తువులు అంటే చాక్‌పీసులు, స్టేషనరీ వస్తువులను పాఠశాలల ఆగంతుక నిధులనుండి కొనుగోలు చేయడం జరుగుతున్నది. డి.పి.ఇ.పి. కార్యక్రమం క్రింద వినియోగ వస్తువులకొరకు గ్రాంట్లను పాఠశాలలకు విడుదలచేయడం కూడ జరుగుతున్నది.

శ్రీ బి. లక్ష్మణరావు:– అధ్యక్షా, కంటెన్‌జెన్సీ గ్రాంటు రెగ్యులర్‌గా విడుదల చేయడం జరుగుతోందని మంత్రిగారు చెప్పారు. నాకు తెలిసినంతవరకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో రెగ్యులర్‌గా కంటెన్‌జెన్సీ గ్రాంటు విడుదల చేయడం లేదు. ఫర్నీచరు, స్టేషనరీ వస్తువులను పాఠశాలల్లో కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. పాఠశాలల్లో ఫర్నీచరు సప్లయి మాత్రం జిల్లా పరిషత్, డి.ఇ.ఓ.లు నాలుగైదు సంవత్సరాలకొకసారి సప్లయి చేయడం జరుగుతోంది. ఆ సప్లయిచేసిన వస్తువులను వెరిఫై చేయగా, రూల్స్ ప్రకారం జెన్ శాఖనుంచి కొనాల్సి ఉన్నప్పటికీ జెన్ శాఖ వారి సప్లయి లేదని ఒక సర్టిఫికెట్ తీసుకొని చాలా తక్కువ స్టాండర్డ్స్ ఉన్న ఆర్డినరీస్ కొంటున్నారు. అవి ట్రాన్స్‌షోర్టులోనే పాడైపోతున్నాయి. ఈ విషయాలు మంత్రిగారి దృష్టికి వచ్చాయా? తక్కువ స్థాయి ఉడెన్ ఫర్నీచర్స్ కొనకుండా ఐరన్ ఫర్నీచర్ కొంటే బాగుంటుంది. కుర్చీ, టెబుల్, రికార్డ్ బాక్స్‌లు మంచి కంపెనీలవి కొనుగోలు చేసి సప్లయి చేయించండి. చాక్‌పీసెస్ కొనుగోలు కంటెన్‌జెన్సీ క్రింద ఎలిమెంటరీ స్కూల్స్ టీచర్స్‌కి ఇచ్చింది. సంవత్సరానికి సరిపడ ఇచ్చే స్టోమ్ము ఒక్క నెలకే కూడా సరిపోవడంలేదు. 5వ తరగతి చదువుకొనే విద్యార్థులనే కొనుక్కోమని చెప్పడం జరుగుతోంది. అలా కాకుండా దినికి నిర్దిష్టమైన గ్రాంటు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:– రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1992వ సంవత్సరం నుంచి కంటెన్‌జెన్సీ నిధులను ఉపాధ్యాయుల మూలవేతనంలో 6 శాతం మంజూరుచేసి విడుదల చేయడం జరిగింది. 1996-97వ సంవత్సరానికి కేటాయించిన మొత్తం

ప్రాథమికోన్నత పాఠశాలల్లో 15 లక్షల రూపాయలు, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలకు 19 లక్షల రూపాయలు, ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలకు 17 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. 1997-98వ సంవత్సరానికి గాను 17 లక్షల రూపాయలు 1998-99వ సంవత్సరానికి 19 లక్షల రూపాయలు కేటాయించామని తెలియజేస్తున్నాను. 1998-99వ సంవత్సరానికి గాను గ్రామ స్థాయిలో విద్యాకమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సొమ్ముని గ్రామస్థాయి కమిటీల ఆధీనంలో ఉంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

Mr. Speaker:- Question No. 59 (7034) is Postponed at the request of the Member.

కూరగాయలు పండించే వారికోసం ప్రత్యేక మార్కెటు కమిటీలు

60——

*7299-(ఐ)- సర్వశ్రీ సిపెచ్. రాజిరెడ్డి (జనగాం), ఎస్. నరసింహారెడ్డి (నల్గొండ), ఎం.ఎ. గఫూర్, జె. రంగారెడ్డి (మీర్యాలగూడ), పాటూరు రామయ్య, జక్కా వెంకయ్య (ఆలూర్), ఎస్. రాఘవరెడ్డి (నక్కేకల్), ఎం. రాంమోహనరావు (మంగళగిరి), కె. వెంకట నరసయ్య (మధిర), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాడేరు), కె. రాములు (ఇబ్రహింపట్నం):- మార్కెటింగ్ శాఖమంత్రి దయచెసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ధాన్యపు మార్కెట్లు కమిటీల పర్యవేక్షణ క్రిందగల టోకు వ్యాపారులు, దళారులు కూరగాయల వికెతలను నిర్బాక్షణ్యంగా దోచుకుంబున్న విషయం ప్రభుత్వానికి విదితమెనా; అయినచో వివరాలెవి;

(ఆ) అయినచో, ధాన్యపు మార్కెటు కమిటీల కబందహస్తాల నుండి కూరగాయల టోకు మార్కెటులను వేరుచేసి కూరగాయలు పండించువారిని తమ సొంత మార్కెటు కమిటీల ద్వారా తమ ఫలసాయాన్ని మార్కెటు చేసుకొనుటకు అనుమతించుటకై చర్య తీసుకుంటారా;

(ఇ) పై ప్రయోజనం నిమిత్తం శాసనపరమైన చర్యలేమైనా తీసుకుంటారా; లెనిచో, అందుకుగల కారణాలెవి?

మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి):- (అ) లేదండి. ఈ విషయంలో నిర్దిష్టమైన ఫిర్యాదులు ఏవీ అందలేదు.

(ఆ), (ఇ) 1966, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తి, పశుగణం) మార్కెట్ల చట్టంలో, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు షరతులు కల్పించినందున ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ సిపెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, ధాన్యం మార్కెటు సంఘాల పర్యవేక్షణ క్రింద టోకు వ్యాపారులు కూరగాయల అమ్మకందార్లను దారుణంగా దోచుకొంటున్నారు.

సుడించిన పంట కొనుగోలు మధ్యవర్తుల ద్వారా నిర్వహిస్తుంటే 10. 15 శాతం షార్టేజీ లాసెస్ పేరుతో మధ్యవర్తులు దోచుకొంటున్నారు. దీనికి నియంత్రించాల్సినవసరం ఉంది. సీజనుకు ముందుల ధర 50 పైసలు ఉండే ఇప్పుడు 34 రూపాయలవరకు ఉంది. అన్నీ మార్కెట్లలో కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేస్తే ధరలను నియంత్రించడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:- మీరు సప్లిమెంటరీ అడగండి.

శ్రీ సివాజీ రాజారెడ్డి:- మీరు మార్కెట్లలో కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేస్తారా? రాష్ట్ర వ్యాప్తముగా కూరగాయల మార్కెటింగ్ పై నియంత్రణ లేదు, ఆడిటింగ్ లేదు. ఈ విషయాలను పట్టించుకొనే అధికారులు లేరు. కూరగాయల మార్కెటు కోసం ఏదైనా మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేస్తారా? అదేవిధంగా దానికి సంబంధించిన తనిఖీల నిమిత్తం అధికారులను నియమించే అధికారం ఉందా? గౌరవ మంత్రిగారుపై విషయాలపై సమాధానాలు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి:- గౌరవ సభ్యులు కోల్డ్ స్టోరేజీ విషయమై అడిగారు. ప్రభుత్వం మొన్ననే 74 మార్కెట్స్‌లో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు నిమిత్తం పత్రికా ముఖంగా నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కూరగాయల మార్కెట్‌ని సపరేట్ చెయాలని దానికిగాను క్రొత్త చట్టం తేవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెటు చట్టంలోని సెక్షన్ 4, సబ్ సెక్షన్ (3) ప్రకారంగా ప్రతీ మార్కెట్ కమిటీవారు ఏ మేరకు ఆధీనంలో కూరగాయల ఉత్పత్తి ఎక్కువగా ఎక్కడ ఉంటుందో అక్కడ సెపరేట్‌గా కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసుకోవచ్చు. కాబట్టి క్రొత్తగా చట్టములో మార్పు చెయాల్సిన పనిలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

క్వశ్చన్ అవర్

10.40 డా. డి.ఎస్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇది మైన్స్ అండ్ జీయాలజీకి
ఉ. సంబంధించినది. సోమవారం జూలై 20వ తేదీన ఈనాడులో ఒక న్యూస్ ఐటం వచ్చింది. అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం.

(ముఖ్యమంత్రిగారు సభనుండి బయటకు వెళ్ళారు)

ఇది చాలా ముఖ్యమైన విషయం అండీ. ముఖ్యమంత్రిగారు బయటకు వెళ్ళారు.

Mr. Speaker:- The Minister for Mines and Geology is there. Please take your seats.

డా. డి.ఎస్. రవీంద్రారెడ్డి:- మైన్స్ మినిస్టరుగారు వారి డైరెక్టరు అవినీతికి పాల్పడుతున్నారని, ముఖ్యమంత్రిగారికి ఒక డి.ఓ. లెటర్ వ్రాశారు. అది పత్రికలలో

వచ్చింది. ఆయనమీద అనేక అవినీతి ఆరోపణలు వున్నప్పటికీ, అతనిపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదని, చౌదరిగారిపై వున్న ఆరోపణలను గూర్చి చెపుతూ, మెన్స్ మినిష్టరుగారు ముఖ్యమంత్రిగారికి ఒక లెటర్ వ్రాశారు.

Sri P. Ashok Gajapathi Raju:- What is the subject?

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:- మెన్స్ అండ్ జీయాలజీకి సంబంధించింది. Recent cabinet decision on revised sand policy is also no exception to his criticism అని ఒకటి, తరువాత గుంటూరు ల్యాండ్ స్కాం గూర్చి మంత్రిగారు చెప్పారు. అందులో డైరెక్టరుగారిమీద ఎ.సి.బి. కేసు రిజిష్టరు అయిందనీ, ఆ ఎ.సి.బి. కేసులో అసిస్టెంటు డైరెక్టరును మాత్రమే పెట్టి, డైరెక్టరును తొలగించారనీ, అది ముఖ్యమంత్రిగారి అనుమతితోనే తొలగించారనీ, వారి మంత్రిగారే ముఖ్యమంత్రిగారికి ఉత్తరం రాశారు. కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ క్యాబినెట్‌కు వున్నప్పుడు, మీ ప్రభుత్వంలో మంత్రిగారు తన క్రింద పనిచేసే డైరెక్టరుమీద పలు అవినీతి ఆరోపణలు చేశారు. దాదాపు 10 ఆరోపణలు చేస్తూ, ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాసినట్లుగా ప్రముఖ వార్తా పత్రికలలో ప్రసారించడం జరిగింది. ఈ విషయమై విలేఖరులు వెళ్ళి మంత్రిగారిని అడిగారని, అది వాస్తవమా అంటే మంత్రిగారు అంగీకరించారు. మరి ఈ విషయంపై మీ ప్రభుత్వం ఏమి యాక్షను తీసుకుంటుంది? విషయం అంతా ఎలా వచ్చింది అంటే సీమకుర్మిలో ఒక గ్రానైట్ క్వారీ లీజింగ్ విషయంలో ఒక రెడ్డిగారు, గ్రానైట్ క్వారీ ఓనర్, ముఖ్యమంత్రిగారు, ఒక పత్రికా విలేఖరి ముగ్గురూ కలసి ఒక మైనింగ్ ఏరియాను ఎ.పి.ఎం.డి.సి.కి రిజర్వు చేసి, దానిని వారికి యివ్వాలని నిర్ణయించినప్పుడు, ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా డైరెక్టరు తిరిగి దానిని గవర్నమెంటుకు పంపారనీ, అలా చేశారన్న కక్షతో మంత్రిగారు డైరెక్టరుగారిపై ఆరోపణలతో ముఖ్యమంత్రిగారికి ఒక లెటర్ వ్రాయడం జరిగిందనేకూడా వార్త వుంది. ఇంతకీ ఏది వాస్తవం? ముఖ్యమంత్రిగారికి మంత్రి వ్రాసిన లెటర్ వాస్తవమా? డైరెక్టర్ ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లెటర్ వాస్తవమా అన్నదానికి ఈ ప్రభుత్వం మాకు సరైన వివరణ యివ్వాలి. ఇది చాలా సీరియస్ ఇష్యూ. డైరెక్టరుగారు మంత్రిగారి మీద కంప్లైంట్ చేస్తూ లెటర్ వ్రాయడం, మంత్రిగారు డైరెక్టరుమీద ఆరోపణలు చేస్తూ ముఖ్యమంత్రికి లెటర్ వ్రాశారని వార్తలు వచ్చాయి. ఎ.పి.ఎం.డి.సి.కి రిజర్వు చేయబడిన గ్రానైట్ ల్యాండ్ గూర్చి సి.ఎం., ఒక పత్రికా విలేఖరి, ఒక రెడ్డిగారు కలసి తమకు ఇవ్వమని అడిగితే, డైరెక్టరు ఇవ్వలేదని వారిని హెరాస్ చేయడం జరుగుతోందని డైరెక్టరు అంటున్నారు. మంత్రిగారు డైరెక్టరు అవినీతి పరుడని, అతనిపై పలు అవినీతి ఆరోపణలు వున్నాయని గుంటూరు ల్యాండ్, ఖమ్మంలో.....

(అంతరాయం)

ఈ హౌస్‌లో an LAQ was put by the left party M.L.A. While submitting information on LAQ, Sri P.V. Chowdhary has informed the Government that action is being taken against the erring

officers and the Royalty Inspector was placed under suspension. Contrary to his assurance on the Floor of the House, he was reinstated without informing the Minister. ఈ ఆరోపణలలో వాస్తవాలు ఏవీ? ఎవరీ ఆరోపణ వాస్తవం? మంత్రిగారు ముఖ్యమంత్రి గారికి లెటర్ వ్రాయడం వాస్తవమా? డైరెక్టరు ముఖ్యమంత్రిగారికి మంత్రిగారిని గూర్చి తెలుపుతూ లెటర్ వ్రాయడం వాస్తవమా? అసలు ఇక్కడ జరుగుతున్న కథనం ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు తనకు బంధువైన ఒక వ్యక్తిని బ్రాందికు పేసుకోవడానికి ఒక రశీత మంత్రిని కించపరుస్తున్నారనీ కూడా ఆరోపణ వుంది. ఈ విధంగా ఇందులో మూడు కోణాలు వున్నాయి. ముఖ్యమంత్రిగారు ఇందులో ఇన్వాల్వ్ అయి వున్నారు. ఇది వాస్తవమా? కాదా అన్నది తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. చంద్రశేఖర్:– పత్రికలలో వచ్చిన వార్తను నేను కూడా మాశాను. వెంటనే అది ఎంతవరకు వాస్తవమన్న విషయమై ఎంక్వయిరీ ఆర్డరు వేశాను. గౌరవ సభ్యులు మాట్లాడిన ప్రకారం పత్రికా వీలేఖరులతోగానీ, ఎవరితోగానీ, నేను ఫీమీ చెప్పడం జరగలేదు. కాకపోతే ఈ విషయాలపై ఎంక్వయిరీకొరకు నేను ఆర్డరు వేసిన మాట నిజం.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– దీని మూలంగా గవర్నమెంటుకు నష్టం వచ్చింది. డైరెక్టరును సస్పెండు చేయాలి.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంక్వయిరీ వేస్తున్నామన్నారు. మీరు కూర్చోండి.

శ్రీ ఎ. చంద్రశేఖర్:– పత్రికలలో వచ్చిన వార్తలను మాసి ఎంక్వయిరీ చేయమని చెప్పాను. లెటర్ వ్రాసిన మాట వాస్తవంకాదు. నేను ఇచ్చినది ఈ విషయమై ఎంక్వయిరీ చేయమనీ. ఎంక్వయిక్ రిపోర్టు వచ్చిన తరువాత తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సి.ఎం.కు మంత్రిగారు లెటర్ రాశారా లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆరోపణలపై ఎంక్వయిరీ వేశాము అన్నారు. ఎంక్వయిరీలో ప్రూవ్ అయితే చర్యలు తీసుకుంటున్నామంటున్నారు.

(అంతరాయం)

(సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, డి.ఎల్. రవీంద్రారెడ్డి, బి. శివన్నారెడ్డి తదితరులు తమ సీట్ల నుండి ఇవతలికి వచ్చి నుంచున్నారు.)

డా॰ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మాకు సమాధానం కావాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. చంద్రశేఖర్:– ఇంతకు ముందే నేను స్పష్టంగా చెప్పాను. పత్రికలలో వచ్చిన ఒక వార్తను గూర్చి నేను ఎంక్వయిరీ చేయమని ఆర్డరు వేశాను. ఈ విషయం ఇంతకు ముందే చెప్పాను. ఎంక్వయిరీ అయిన తరువాత వాళ్ళు రిపోర్టు యిచ్చిన తరువాత నిజమని రుజువు అయితే తగు చర్యలు తీసుకుంటాము.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారు ఒక వొదరిని కాపాడటంకోసం యిలా చేశారు.

డా॰ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అసలు లెటర్ వుందా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంక్వయిరీ వేశామని వారంటున్నారు. దయచేసి మీ స్థానాలకు వెళ్ళండి.

(అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– పత్రికలలో వచ్చిన ఆరోపణలపై ఎంక్వయిరీ వేశామని, అది ప్రూఫ్ అయితే సంబంధితులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని వారంటున్నారు.

(అంతరాయం)

He is magnanimous in coming out with an answer that he has already ordered enquiry. Sir, what more they need?

(గౌరవ సభ్యులు తమ స్థానాలకు వెళ్ళారు.)

10.50 ఉ. అధ్యక్షా, వాళ్ళు టీర్ అవర్లో ఒక అంశాన్ని లేవనెత్తారు. మంత్రిగారు ఎంక్వైరీకి ఆర్డరు వేశారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత కావాలంటే దానిమీద చర్చ వుంటుంది, అన్సర్ ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు, ముఖ్యమంత్రిగారికి లెటరు వ్రాశారా లేదా చెప్పమనండి.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- When the issue was raised in the zero hour by the Hon'ble Member, the Hon'ble Minister stated that he has ordered an enquiry. The opposition feels that there is a letter written by the Minister to the Chief Minister. Whatever is written by any Minister to the Chief Minister is an internal matter. It will be looked into and it will be acted upon. There is no problem on that score. What is it that the Hon'ble Members want? It is the question. This Government will never shield anybody who is dishonest, much less either a Minister or an officer. Sir, the question is a zero hour mention and the issue has been raised in the zero hour. It will be looked into. That's all.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, లెటరు వ్రాసింది వాస్తవమా కాదా? ఆఫీసరును ఎందుకు సస్పెండు చేయలేదు?

(అంతరాయం)

(Interruption from Congress Party Legislators.)

శ్రీ బి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, డైరక్టర్, ముఖ్యమంత్రిగారి బంధువు కావడం వల్లనే ఒక దళిత మంత్రిని అగౌరవపరుస్తున్నారు.....

Mr. Deputy Speaker:- Nothing will go on record అమానుల్లాఖాన్ ముస్లిం అయినంత మాత్రాన నాకు బంధువు అవుతారా? ఎట్లా మాట్లాడాలో తెలుసుకోవాలి. సభ్యత ఉండాలి.

(అంతరాయం)

శ్రీ బి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, డైరక్టర్‌ను సస్పెండు చేయాలి.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, జీరో అవర్ అంటే ఫిమిట్ అనేది అక్కడ ఉన్న సీనియర్ సభ్యులందరికి తెలుసు. వారు ఒక అంశాన్ని లేవనెత్తినప్పుడు సంబంధించిన మంత్రిగారు సమాధానం చెప్పారు. మంత్రిగారు ఉత్తరం వ్రాసి ఉన్నట్లయితే ముఖ్యమంత్రిగారు తగు చర్య తీసుకొంటారని లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రిగారు చెప్పారు వారు నోటీసు రూపంలో ఇస్తే సమాధానం చెబుతాము. జీరో అవర్లో ఒక అంశాన్ని లేవనెత్తి సస్పెండు చేయాలంటే ఎంతమందిని సస్పెండు చేసుకొంటూ వెళతాము? They can come in a different form.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లెటరు ఉన్నది చూడండి. రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్ లేదు.

(అంతరాయం)

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, నిజంగా ప్రతిపక్ష పార్టీలకు సమాధానం కావాలంటే నాకు నోటీసు ఇస్తే బాగుండేది. జీరో అవర్ అంటే ఒక ఇష్యూని ప్రభుత్వ దృష్టికి తేసుకొని రావడం. వారు పేపర్లో విషయాన్ని చదివి వినిపించారు. మంత్రిగారు దానిమీద ఎంక్వైరీ జరపడం జరిగిందన్నారు. వారు మంత్రిగారు ముఖ్యమంత్రిగారికి లెటరు వ్రాశారని చెబుతున్నారు. వ్రాసి ఉన్నట్టయితే ముఖ్యమంత్రి ఖచ్చితంగా యాక్షన్ తేసుకొంటారు. జీరో అవర్లో సమాధానం ఎవరైనా ఇస్తారా? It is not proper on the part of the Opposition to hold the House to ransom.

శ్రీ బి. కేవన్‌రెడ్డి:- అధ్యక్షా, డైరక్టర్, ముఖ్యమంత్రి బంధువు అయినంత మాత్రాన ఒక దళిత మంత్రిని అగౌరవపరచడం సమంజసం కాదు.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- You resume your seats. Let us conduct parliamentary proceedings. Let us not waste the time of the House.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు చెప్పినంత మాత్రాన సస్పెండు చేయాలని ఉందా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక స్పష్టమైన నిర్దిష్టమైన విషయంపైన ఒక అధికారి లంచగొండి అని అందరికి తెలిసినప్పుడు, అధికారంలో ఉన్న క్యాబినెట్ మంత్రి స్పష్టంగా ప్రభుత్వానికి తెలిపినప్పుడు ప్రభుత్వం తరుపున పరిశీలిస్తాము అని సాధారణ సమాధానం మేము ఎక్సపెక్ట్ చేయడం న్యాయం కాదు. ఇటువంటి సందర్భంలో ఒక అధికారి అవినీతిపరుడని సర్వే సర్వత్రా లోకం కోడైకూస్తుంది. క్యాబినెట్ మంత్రి స్పష్టంగా నిర్ధారణతో సహా ప్రభుత్వానికి తెలియ చేశారు. సభ్యులు గట్టిగా పట్టుపడుతున్నప్పుడు చూస్తాము చేస్తాము అని చెప్పడం సమంజసంకాదు. దానిమీద ఖచ్చితంగా చర్య తీసుకొంటామని ఇక్కడ హామీ ఇవ్వాలి. అవినీతి గురించి క్యాబినెట్ మంత్రి చెప్పిన తరువాత కూడా మౌనంగా ఉండడం, చూస్తాము, చేస్తామని చెప్పడం సమంజసం కాదు. చర్య తీసుకొంటామని అవసరం అయితే సస్పెండు చేస్తాము అని చెప్పాలి కాని దాటివేయడం మంచిది కాదు. దీనిమీద రాజకీయాలు అంటగట్టడం సరైనది కాదు. Corruption above all is the most monstrous disease in the State.

11.00 ఉ. Sri P. Ashok Gajapathi Raju:- Dishonesty is a very serious issue. It is banned in our society. We are second to none in stamping out dishonesty. దీంట్లో రెండవ అభిప్రాయానికి తావులేదు. I am trying to put in the right perspective. రషీద్దారెడ్డిగారు ఒక పేపర్‌నుండి ఒక ఇష్యూను జీరో అవర్‌లో లెవనెత్తారు. ఈ విషయంలో ఎంక్వయిరీ రిపోర్ట్ కాల్‌ఫర్ చేశానని మంత్రిగారు అన్నారు. వారు ఒక

ఉత్తరం, కాగితం చూపించి this is the copy of the letter written by the Minister to the Chief Minister అన్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మినారాయణ (పెదకూరపాడు):- కాగితం కాదది, మంత్రిగారు వ్రాసిన లెటర్ కాలూకూ కాదే.

శ్రీ షి. అశోక్ గజపతిరాజు:- మీకు వినటానికి కొంచెం ఓపిక ఉండాలి. వారు ఒక కాగితం చూపించి ఫిమంటున్నారంటే This is a copy of a letter written by the Minister to the Chief Minister. మేము ఏమన్నామంటే అధ్యక్షా, అలా ఫిమ్మనా ఉత్తరం మంత్రిగారినుండి ముఖ్యమంత్రిగారికి అంది ఉంటే వారు తప్పకుండా, ఖచ్చితంగా యాక్ట్ చేస్తారు అని నేను స్పష్టంగా తెలియపరిచాను, This Government will not shield any dishonest Officer or dishonesty at any level. రాజేశ్వరరావుగారికి ఈ అనుమానం ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. I want to set the record straight that no dishonest Officer at any level will be spared. No dishonest Officer at any level will be encouraged.

(Interruptions)

I am setting the record straight. Let us run this August House. Let us run the House and let us address ourselves to the business of the House.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- కాగితం అంబారెమిటి అధ్యక్షా? We will read that letter.

శ్రీ ఎమ్. నర్సింహులు (ఆలేరు):- లెటర్ చదువుతాము వినండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్‌లెస్ ఐ పర్‌మిట్. మీ ఇష్టం వచ్చింది తీసుకొస్తె ఎట్లా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఇది అన్యాయం. అవినీతి అధికారిని వెనుకెసుకొని వస్తున్నారు. లెటర్ మా వద్ద ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాకు చూపించండి, లెట్ మి సీ.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సి.ఎమ్.గారికి మంత్రిగారు ఏమి వ్రాశారో చదవమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముందు నాకు చూపించనీయండి.

శ్రీ డి. రాజగోపాల్:– లెటర్ పదివిలే తప్పేముంది?

Mr. Deputy Speaker:- The same thing you are continuing. I will cancel the Zero-Hour. I will go to matters under Rule 304.

(అంతరాయం)

శ్రీ దేవినేని రాజశేఖర్:– మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

శ్రీ ఎమ్. నర్సింహులు:– లెటర్ వ్రాసిండ్, లేనిదీ మంత్రిగారు చెబితే సరిపోతుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్ష, మహాశయా, జీరో అవర్‌లో ప్రతి రోజు అటు ప్రక్కనుండే స్టార్ట్ చేస్తున్నందువల్ల మా దగ్గరకు వచ్చేసరికి మాకు అవకాశం రావటంలేదు. దయచేసి రేపటి నుండి ఒకసారి అటు ప్రక్కనుండి, ఒకసారి ఇటు ప్రక్క నుండి జీరో అవర్ స్టార్ట్ చేస్తే బాగుంటుంది. ఇప్పటి పద్ధతివల్ల మిగిలిన మెంబర్స్‌కు అవకాశం రావటంలేదు.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు, అవినీతి అధికారులను వెంటేసుకుని వస్తోంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– స్పీకర్ సర్, మంత్రిగారు వ్రాసిన ఉత్తరం కూడా మన చేతులలో ఉంది. మీకు అది అందివ్వటానికి సభ్యులకు కూడా అభ్యంతరం ఉండ కూడదు. ఇది ఎ.సి.బి. వారి ఎంక్వయిరీలో స్పష్టంగా బయటపడిన సత్యము. అందువలన ప్రభుత్వంవారు ఫిమాత్రం పెర్సిస్టీకు షోకుండా కఠినమైన చర్యలు తీసుకుంటామని వాగ్దానం చెయకపోతే ఇది పరిష్కారం కాదు. ఇది సభా గౌరవమునకు సంబంధించిన విషయం. సభ దృష్టికి వచ్చింది కాబట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– మాకు మైకు ఇవ్వండి సర్.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:– స్పీకర్ సర్, మాకు అవకాశం ఇవ్వండి సర్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– మమ్మల్ని వాస్తవాలను మాట్లాడనీయరా?

(అంతరాయం)

శ్రీ పాటూరు రామయ్య:– ఈ ఇస్యూ ఇప్పుడే కాదు ఇంతకు ముందు కూడా ఒక ప్రశ్నలో చర్చకు వచ్చింది. అనాడు సి.ఎం.గారు తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెప్పిన తరువాత మరలా ఆ ఇన్‌స్పెక్టర్‌ను తీసుకుపోయి అక్కడే వేశారు. మినిస్టర్‌గారు జాబు వ్రాశామని అంటున్నారు. వారిని చదవమనండి. ఈ విషయంలో

ప్రభుత్వం దయచేసి వెంటనే కఠినమైన చర్యలు ఫలానా రోజు లోపల తీసుకుంటామని హామీ ఇవ్వాలి. ఇది సీరియస్ ఇష్యూ. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత ప్రభుత్వం పట్టించుకోకపోవటం ఎందుకు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారిమీద ఎలిగేషన్ చేసేటప్పుడు కనీసం నాకు ముందుగా లెటర్ ఇవ్వాలి కదా? లేకపోతే కనీసం ఆ లెటర్నైనా ఇవ్వండి.

శ్రీ పాటూరు రామయ్య:– లెటర్ వదివి చెప్పమనండి, అది ఎలాగో చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లెటర్ మినిష్టర్‌గారిదో, లేదో కూడా చూడాలి కదా?

శ్రీ పాటూరు రామయ్య:– గవర్నమెంట్ కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పాలి. బలమైన వ్యక్తి దీని వెనుక ఉన్నాడు.

(అంతరాయం)

11.10 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, కూర్చోండి. వెంకటరెడ్డి గారూ, ఆ లెటర్ ఇవ్వండి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– మేము చదువుతాము సార్. మాకు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో, ఆ లెటర్ ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఆ లెటర్ ఇవ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మాకు అవకాశమివ్వండి. మేము కూడా సజెస్ట్ చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– స్పీకర్ సార్. ఆ ఆఫీసర్ అవినీతిపరుడనే విషయం ముఖ్య మంత్రిగారి దృష్టికి కూడా వచ్చింది. అయినప్పటి చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు. కానీ ఇంతవరకు చర్య తీసుకోలేదు. ఆ విషయాన్ని మంత్రిగారు కూడా తన లేఖలో చెప్పారంటున్నారు. కాబట్టి ఆ లేఖను చదవడానికి కాంగ్రెస్ సభ్యులకు అవకాశమివ్వండి. ఆ తరువాత ప్రభుత్వం ఆ అధికారిపై చర్య తీసుకోవచ్చు.

~శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, ఇది చాల సీరియస్ ఇస్యూ. ఇస్యూ సీరియస్‌నెస్‌ను ఎవరూ డైల్యూట్ చేయడం లేదు. ఆ అధికారిపై ఆవినీతి ఆరోపణలు పత్రికల ద్వారా వచ్చిన విషయాన్ని డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు లేవనెత్తారు. Hehas gone on record that the allegation is from the Newspaper. Then he has also said that a paper was made out here and that paper was supposed to be the letter written by a Minister to the Chief Minister.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అది మంత్రిగారు రాసిన లెఖ అధ్యక్షా,

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I stand corrected if it comes to you. తమరు ఆ లెటర్ పంపించండి. తమరు ఆ లెటర్ పంపిస్తే ఆ లెటర్‌లో ఏముందో తెలుస్తుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఆయన ఎంతసేపు మాట్లాడతారు?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, మమల్ని మాట్లాడనివ్వరా? now there is a second angle to it also. Ministers raise issues before the Chief Minister through files and letters and some times orally and through many ways. The issue is a serious one. The issue is about corruption. నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు చెప్పాను. This Government will not shield anybody who is corrupt. There are no two ways about it. We are interested in clean and transparent administration. When an allegation of this nature has been raised we assured this House through you that we are for clean and honest Government. We work that way. Janardhana Reddy garu and everybody know how honest they are and we are. There are no two things about it. There is no need for us to shield anybody. The question is dishonesty. Nobody will be shielded.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అబ్బే చాల హానెస్ట్ గవర్నమెంటు మీది.

Sri P. Ashok Gajapathi Raju:- There is no need to shield any doshonest person. We will look into the matter. Now, the immediate issue is to conduct business of this august House. Peoples' problems are there. This is the thing. My continuous request through you to the Members of the Opposition, particularly, the Congress Party is that let us be patient enough

to solve the peoples' problems. Let us address ourselves keeping that in view. Let the truth come out and let the Government of the day act.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్ మైక్ ఇవ్వండి.

శ్రీ సివెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్ష, మైక్ ఇవ్వండి. దీనికి ఒక పరిష్కారం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, ప్లీజ్.....

శ్రీ సివెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్ష, అధ్యక్ష.....

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇదేమి మర్యాద సార్?

శ్రీ సివెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్ష, ప్రభుత్వం ఒక స్పష్టమైన హామీకి అంగీకరిస్తే సంతోషిస్తాము. ఆ అధికారి నూటికి నూరుపాళ్లూ కరప్ట్ అని రుజువయింది. దానికి సంబంధించిన డాక్యుమెంట్‌గా చెప్పబడుతున్న, ఒక క్యాబినెట్ మినిస్టర్ ముఖ్యమంత్రి గారికి రాసిన లేఖను ఈ సభలో చదవడం సమంజసం కాదు. స్పీకర్ గారిని ఈ విషయంలో ఒత్తిడి పెట్టడం కూడా సమంజసం కాదు. మీరు దానిని తెప్పించుకొని చదువవచ్చు. ఈ విషయంలో స్పష్టంగా ఎ.సి.బి. ఎంక్వయిరీ కూడా జరిగింది. ఆ అధికారి కరప్ట్ అని రుజువయింది. మంత్రిగారు ఈ విషయంలో న్యాయం చేస్తామని, ఎవరినీ షీల్డ్ చేయమని ఒక సర్వసాధారణమయిన సమాధానం ఇవ్వడం, ఈ విషయంలో ఖచ్చితమయిన చర్య తీసుకుంటామని చెప్పకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఆ అవినీతి అధికారి విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే మన శాసనసభ వ్యవస్థ గురించి ప్రజలు అపార్థం చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఖచ్చితమయిన చర్య తీసుకుంటామని చెప్పమనండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there is a dangerous trend now. We are clear. It is our responsibility to ascertain truth and act on the truth and we will not lag behind. We never shield any corrupt officer whoever he is. I make it once again perfectly clear now. The Hon. Member has talked about A.C.B. enquiry report. I have no personal knowledge of that A.C.B. report. It will be looked into. We will look into that also.

శ్రీ గాది వెంకటరెడ్డి:- స్పీకర్ సర్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటరెడ్డి గారూ, మీరు ఏదయినా మాట్లాడితే మాట్లాడండి కాని, ఆ లెటర్ గురించి మాత్రం కాదు.

శ్రీ ఎం. క్రోదండరెడ్డి:- అధ్యక్షా, ఒకసారి అవకాశమివ్వండి. మాట్లాడతాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ లెటర్ గురించి మాత్రం కాదు.

Sri Gade Venkata Reddy:- Sir, why I have raised point of order is we would like to know it. The Chief Minister and the Council of Ministers, that is, the Government are responsible to the House. Any issue that is raised.....

శ్రీ కె. విద్యాధరరావు:- ఏమిటిది అధ్యక్షా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము మాట్లాడేటప్పుడు విద్యాధరరావుగారు మధ్యలో ఎందుకు టోక్యం చేసుకుంటారు సార్?

శ్రీ కె. విద్యాధరరావు:- వారే మాట్లాడతారా? ఏమిటిది అధ్యక్షా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- వెంకటరెడ్డి గారు ఏమన్నారు? Council of Ministers is responsible to the august House. Yes. The Council of Ministers is responsible to this august House constitutionally and morally. There are no two things about it. Why doubt? ఇది అందికీ తెలిసిన విషయమే. వారు చెబుతున్నది పిన్న పిల్లలకు పాఠాలు చెప్పినట్టుంది. ప్రతిదానికి ఇలా క్వాంటిఫై చేసుకుంటూ పోతే ఎలా?

Sri Gade Venkata Reddy:- Whatever he speaks we have to listen?

Sri P. Ashok Gajapathi Raju:- God alone has to save them.

11.20 ఉ.

Sri Gade Venkata Reddy:- It does not come under confidential report. Not only one charge, several serious charges have been levelled against his own employee who is working under him. He is the Managing Director; he is the Minister. There is nothing wrong in saying that he is working under him. What I would like to say is only one thing. Not one charge, there are several grave charges were

levelled. Not only that, the A.C.B. has conducted its enquiry. The A.C.B. has already submitted its report to prosecute him. Why did the Government not take any action so far? That is the fundamental aspect in this case. Sir, I would like to say one thing. Regarding the letter, Sri Ch. Rajeswara Rao Garu has said that it should not be read out. But, first the Minister has to say whether he has written a letter or not. That is the fundamental issue. The House has got a right to know whether he has written a letter or not. The contents of the letter are with us. Serious charges are there. With responsibility we are speaking. This is an authenticated copy of the letter which is addressed to the Chief Minister. It is a serious issue. If Sri Ashok Gajapathi Raju does not know it, God alone has to save him. If he speaks whatever he likes to speak, God alone should save him.

(Interruptions from Ruling Party)

Mr. Deputy Speaker:- Please take your seats.

Sri Gade Venkata Reddy:- Sir, if you permit me, though I do not read out the letter I will give the gist of the letter so far as that aspect is concerned.

Mr. Deputy Speaker:- First of all we will ask the Minister to Speak.

Sri Gade Venkata Reddy:- Sir, charges are levelled about the land scandal in Guntur, East Godavari, Srikakulam and Prakasam districts. How has he given permission without the knowledge of the Government? How has he disposed of all the cases even without calling for report? The Minister has already written letter to the Chief Minister, to take action against him to suspend him or order for disciplinary proceedings. If the Government is transparent, we request Sri Ashok Gajapathi Raju and the Chief Minister to take action and suspend him. We have got every right to know whether the Minister has written a letter or not. That is a fundamental thing. This is a very srious issue, Sir.

Mr. Deputy Speaker:- Minister for Mines, please clarify the position.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- స్పీకర్ సార్, మంత్రిగారితో సమాధానం చెప్పించండి, ఏమి జరిగిందో ఆయనను చెప్పమనండి.

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Please take your seats. Please allow him to speak.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- స్పీకర్ సార్, సమస్య ఎక్కడ వస్తుందంటే, ఇష్యూ సీరియస్‌నెస్ గురించి ఎవ్వరికీ భేదాభిప్రాయాలు లేవు. కాకపోతే.....

Dr. D.L. Ravindra Reddy:- What is this nonsense?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మినిష్టర్ గారితో సమాధానం చెప్పించండి, అశోక్‌గజపతి రాజుగారు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నట్లు? సంబంధిత మినిష్టర్‌గార్కి మాట్లాడే హక్కు లేదా?

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, వారు అవిధంగా నిలబడి మంత్రిగారినీ సమాధానం చెప్పనీయకుండా ఎందుకు చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎ.వి. బుచ్చిమహేశ్వరరావు:- మేము ఒక క్లారిఫికేషన్ అడగదలుచుకున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ కూర్చోండి, మంత్రిగారు సమాధానం చెబుతారు, ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- చంద్రశేఖర్ గారిని అన్సర్ చేయమనండి సార్, ఆయన మాట్లాడకముందే వారు ఏదో మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, ఇష్యూ సీరియస్‌నెస్ గురించి భేదాభిప్రాయాలు లేవు. ప్రాబ్లం ఎక్కడ వస్తుందంటే.....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీవన్‌రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి, మంత్రిగారు సమాధానం చెబుతారు. ప్లీజ్ బీ కూల్ యువర్ సీట్

11.30 | శ్రీ ఎమ్. నర్సింహులు:- అధ్యక్షా, చంద్రశేఖర్‌గారిని మాట్లాడనివ్వండి.
ఉ.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇస్తానండి. మీరు కూర్చుంటే కదా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, ఇష్యూ సీరియస్‌నెస్ గురించి ఎవరికి బేధాభిప్రాయం లేదు. సమస్య ఎక్కడ వస్తుందంటే మనం ఒకరిని ఒకరు.....

శ్రీ జి. జీవన్‌రెడ్డి:- "మీ దగ్గర వస్తుంది సమస్య."

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు:- మినిస్టర్‌గారిని అన్సర్ చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి. మాట్లాడనివ్వండి. అశోక్‌గారు కంప్లీట్ చేయండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లెటర్ వ్రాశారు. ముఖ్యమంత్రిగారికి మంత్రిగారు లెటర్ వ్రాశారు. వారిద్దరు ఉన్నారు. చెప్పమనండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, ఇష్యూ సీరియస్‌నెస్‌లో ఎవరికీ భేదాభిప్రాయంలేదు. అయితే ప్రాబ్లమ్ ఎక్కడ వస్తుందంటే స్క్వేడ్ రిమార్క్సులో వస్తుంది. జీరో అవర్ అంటే ఏ ఇష్యూ అయినా.....

(కాంగ్రెసు సభ్యులనుంచి అంతరాయం)

జీరో అవర్‌లో గౌరవ సభ్యుల ఏ విషయమ్మైనా లేవనెత్తడానికి ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు. It is by a healthy convention that we have developed Zero-Hour. ప్రాబ్లమ్ ఎక్కడ వస్తుందంటే when one member mentions something, another wants to quantify and the third member wants to add something more to it. ఈ సమస్యలు ఇలా తయారు అవుతున్నాయి. అందుకోసం కొన్ని కాంప్లికేషన్సు వచ్చాయి. స్క్వేడ్ రిమార్క్సు చూడండి. ఒకరు నాన్‌సెన్స్ అన్నారు. ఇంకొకర ఇంకొకటి అంటారు. ఇవన్నీ ఎక్కడికి దారి తీస్తాయి?

(అంతరాయం)

In no uncertain terms we have made it very very clear that this Government will not shield any dishonest person. కొంతమంది మంత్రిగారు ఎంక్వైరీ ఆర్డర్ చేశారన్నారు, అది కూడా ఉంది. Any communication from a Minister to the Chief Minister -- whether it is oral or written -- in whichever form it is, the same will definitely be acted upon. The Government is collectively responsible to this August House and through this August House to the people of the State.

(Interruptions from Sri T. Jeevan Reddy)

ఈ అలవాటే మన కొంప ముంచింది. దయచేసి తమరు డైరెక్షన్ ఇస్తే బాగుంటుంది. ఈ స్టేజ్ రిమార్కును అక్కరలేదు. Every member is capable of expressing himself. Leave it to the member concerned to express himself. ఆయన చెప్పింది ఈయన క్వాంటిఫికేషన్, ఈయన చెప్పింది ఆయన క్వాంటిఫికేషన్, ఇది ఎక్కడికి దారితీస్తుంది? టీడియస్ రిపిటేషన్ తప్ప. ఇంకా అంతకన్నా ఏమి ఉండదు. దయచేసి తమరు హౌస్‌లో cutting across party lines మెంబర్సు అందరినీ ఒకలాగ చూస్తే బాగుంటుందని తమరికి మనవి చేస్తున్నాను. Our intention is not to shield anybody who is dishonest. Our intention is to find out the truth. Once the truth is found out, we will definitely act on it as it is our responsibility to do so.

శ్రీ పి. కేశవ్:- అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్ సర్.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- చెప్పమనండి సర్.

Sri P. Keshav:- You cannot dictate terms to the Chair. అధ్యక్షుడిని శాసించే విధంగా ప్రవర్తిస్తున్నారు. మా హక్కులను కాపాడండి.

(శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ డి. రాజశేఖర్, శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ ఎమ్. నర్సింహులు, డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ కన్నా లక్ష్మినారాయణ మొదలైన వారు తమ స్థానాలు వదిలి వెల్‌లోకి వచ్చారు.)

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, permit me to move a motion.....

(Continued interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ బీ క్వైట్ యువర్ సీట్స్. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- లెటర్ వ్రాశారా లేదా చెప్పమనండి.

(కాంగ్రెసు సభ్యులు అంతా తిరిగి తమ తమ సీట్లకు వెళ్ళారు.)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను డిటెయిల్స్ అన్నీ తెప్పించుకున్నాను. నాకు లెటర్ వచ్చిన మాట వాస్తవం. దీనిపైన యాక్షన్‌కు పంపిస్తాను. దీనిలో ఎవరినీ షీల్డ్ చేసే సమస్య లేదు. ఎందుకంటే ఒక బాధ్యతగల అధికారిపై పెట్టినప్పుడు నేను అన్ని చూడడం జరిగింది. దీనిని ఎంక్వైరీకి పంపించి, దానిమీద ఫర్థర్ యాక్షన్ తీసుకుంటాను. దానిలో కాంప్రమైజ్ లేదని, ఆ విధంగా పంపిస్తానని మీకు తెలియచేస్తున్నాను.

(కాంగ్రెసు సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దయచేసి ఒక నిమిషం మైకు ఇవ్వండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఎ.సి.బి. రిపోర్టు వచ్చింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిని అభినందిస్తాము. ఒకసారి మైకు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ఇష్యూ అయిపోయిందండి.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది రాష్ట్రంలో ఉన్నటువంటి 114 మున్సిపాలిటీలు, 6 నగరపాలక సంస్థలకు సంబంధించిన అంశము. రాష్ట్ర ప్రభుత్వం యొక్క స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నివేదిక ప్రకారం.....

(కాంగ్రెసు సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఎ.సి.బి. రిపోర్టు వచ్చింది. ఆఫీసర్‌ను సస్పెండ్ చేయమని చెప్పండి.

11.40 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీవన్‌రెడ్డిగారూ ప్రతిదానికి ఇట్లా అయితే ఎట్లా, ప్లీడ్ కూర్చోండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిని అభినందిస్తాను సార్. మాట్లాడనివ్వండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అయనను సస్పెండ్ చేసిన తరువాతనే

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ లెటర్‌పైన క్లియర్‌గా చెప్పాను. అప్పుడు అందరు ఫ్లోర్ లీడర్స్ వున్నారు. కావాలంటే ఇస్తాను గానీ, హౌస్‌లో అంతా ఒకేసారి వోడియంవద్దకు రావడం సభ్యత కాదు. ఇది మీకు తెలియదా? ఒక పద్ధతి ఉందండీ.

(ఇంటరప్షన్స్)

మీకంటే ఎక్కువగా అరవగలము. అరవడం కాదు కావలసింది. ఏదయినా ఒక ఆరోపణ వచ్చినపుడు ప్రభుత్వం యాక్షన్ తీసుకొంటున్నారా లేదా అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది గానీ.....

(ఇంటరప్షన్స్)

మీకు సభ్యత లేకపోతే ఎవరూ చెప్పలేరు. ఇక్కడ అందరు ఫ్లోర్‌లీడర్స్ వున్నారు. ప్రజలు వాచ్ చేస్తున్నారు. హౌస్‌లో మర్యాదగా మాట్లాడడం, ప్రతి ఒక్కరు సభ్యత నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఒక పద్ధతి లేకుండా రన్నింగ్ కామెంటరీ చేస్తే.....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రన్నింగ్ కామెంటరీ ఎవరు చేస్తున్నారు? లెటరు వచ్చిన తరువాత కూడా మీరు డిలే చేస్తున్నారు.

Sri N. Chandrababu Naidu:- What are you talking? We know how to tackle. సభ్యత ఉండాలి. సభ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఇక్కడ ఫ్లోర్ లీడర్స్ అందరూ వున్నారు. సీనియర్ సభ్యులు ఉన్నారు. ఏదయినా ముఖ్యమయిన సబ్జక్టును జీరో అవర్‌లో తీసుకొని రావచ్చు. కానీ దానిపై ఉన్నపళంగా సమాధానం అంటే రాష్ట్రంలో ఏమీ జరిగినా ముఖ్యమంత్రి దగ్గర, మంత్రుల దగ్గర ఇన్వర్వేషనంతా ఉంటుందని అనుకోవడం కరక్టు కాదు. మీరు తీసుకొని వచ్చేది ప్రాపర్ షేప్‌లో తీసుకొని వచ్చి సమాధానం చెప్పకపోతే అడగవచ్చు. ఆ విధంగా కాకుండా జీరో అవర్‌లో తెచ్చారు. జీరో అవర్‌లో తెచ్చినా బాధ్యత తీసుకోవాలనే ఉద్దేశ్యంతో పూర్తి సమాచారం తీసుకొని వచ్చాను. ఇప్పటికిప్పుడు ఇన్వర్వేషన్ తేగలిగాము అంటే ఈ సబ్జక్టుపై మాకు ఎంత అవగాహన ఉందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నేను లేస్తే రన్నింగ్ కామెంటరీ, మంత్రులు లేస్తే రన్నింగ్ కామెంటరీ చేయడం మంచి పద్ధతి కాదని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. డెకోరం, డిగ్నిటీ కాపాడుకోగలిగినప్పుడే ప్రజలు కూడా ముందుకు వస్తారు. ఇది మావాళ్లకు చెబుతున్నాను. మీకు కూడా చెబుతున్నాను. ప్రభుత్వం చాలా క్లియర్‌గా వుందని చాలా సందర్భాలలో చెప్పాను. ఎవరినీ రక్షించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు. ఎవరు తప్పు చేసినా ఎవరినీ షీల్డ్ చేయము. ఆ సమస్యలేదు. మంత్రిగారు రాసిన లెటరుపైన ఇంతకుముందే చెప్పాను. 5, 6 ఇస్యూలలో అతనిపై ఎలిగేషన్ పెడితే ఎ.సి.బి.కి పంపి వెరిఫై చేయించడం జరిగింది. ఆ రిపోర్టు కూడా ఈ హౌస్‌లో

పెడతాను. దానిపై యాక్షన్ తీసుకొంటాము. ఇంతకు మునుపు ఒక ఆరోపణ వచ్చినప్పుడు ఎ.సి.బి. రిపోర్టు వచ్చింది. ఇందులో దాపరికం లేదు. ప్యాండ్‌లీడ్ విషయంలో అసిస్మెంట్ డైరెక్టర్ అవకతవకలు చేశారని ఇందులో అసిస్మెంట్ డైరెక్టర్ తప్పు ఉందని ఎ.సి.బి. చెప్పడం జరిగింది. నాకు మళ్ళీ ఈ విషయంలో అపీల్ వచ్చినప్పుడు సి.ఎస్.కు రిఫర్ చేశాము. అది వెరిఫై చేశారు. అసిస్మెంట్ డైరెక్టర్ తప్పు చేసినందుకు డైరెక్టర్ ముందే యాక్షన్ తీసుకొన్నారు. తీసుకొన్న తరువాత ఎ.సి.బి. కామెంట్ చేశారు కాబట్టి సి.ఎస్.కు పంపాము. ఆ ఫైనల్ రాగానే దానిపైన కూడా యాక్షన్ తీసుకొంటానని తెలియ జేస్తున్నాను.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:– ఒక్క నిముషం నన్ను మాట్లాడనివ్వండి.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ–పడమర):– అధ్యక్షా, ఇది స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నివేదిక ప్రకారం ఈ రాష్ట్రంలో వున్న 114 మునిసిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు సంబంధించిన ప్రధానమయిన అంశం. రాష్ట్రంలో అత్యధిక మున్సిపాలిటీలు ఆర్థికభారంతో కనీస అవసరాలకు కూడా నోచుకోని పరిస్థితిలో వున్నాయి. ఈ నివేదిక ప్రకారం స్థానిక సంస్థలు ఎన్నోరకాలుగా అభివృద్ధి చెందుతాయని భావించాము. స్థానిక సంస్థలకు దాదాపు 30 శాతం గ్రాంటు ఇస్తామని చెప్పిన తరువాత క్యాబినెట్ సబ్ కమిటీ పేరుతో ఇచ్చిన నివేదికను రకరకాలుగా అప్రైజ్ చేసి కుదించి స్థానికసంస్థలకు కనీస నిధులు కూడా మంజూరు చేయని పద్ధతి కరక్టుకాదు. అనేక మునిసిపాలిటీలు జీతాలు చెల్లించలేని దౌర్భాగ్యకర పరిస్థితిలో వున్నాయి. కానీ స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నివేదిక ఆధారంగా ఇతర రాష్ట్రాలలో స్థానిక సంస్థలకు 40 శాతం కేటాయిస్తున్నారు. మనకు కనీస పథకాలు అమలు జరగడంలేదు. ఇటీవల ముఖ్యమంత్రిగారు 1 కోటి రూపాయలు మంజూరు చేస్తామని చెప్పారు. అది అమలు జరగలేదు. నగరపాలక సంస్థలకు కూడా ఒక పైసా ఇవ్వలేదు. విజయవాడ, విశాఖపట్నం నగరాలకు ఒక్కొక్కదానికి 10 కోట్ల రూపాయలు రావలసి ఉండగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నివేదిక ఆధారం చేసుకొని స్థానికసంస్థలకు ఇతోధికంగా నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు మోటారు వాహనాల పన్ను రూపంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయలు వస్తున్నది. ఇందులో నుండి స్థానికసంస్థలకు 10 శాతం ఇవ్వాలని వున్నా ఆ నివేదిక 6.22 శాతం ఇవ్వాలని సూచించినా క్యాబినెట్ సబ్ కమిటీ 0.51 మాత్రమే మంజూరు చేయడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వం ఐ.టి. పేరుతో 11 శాతం జీతాలు. 3.7.98 నుండి పెంచిన విషయం మనకు తెలుసు. ఇవి స్థానిక సంస్థలు భరించలేని పరిస్థితి ఉంది. పెరిగిన ఐ.టి.ని.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు స్పెసిఫిక్‌గా అడిగితే చెబుతారు. మొత్తం మునిసిపాలిటీల గురించి విస్తృతంగా మాట్లాడితే ఎట్లా పాలసీ మాట్లాడండి.

11.50 ఉ. శ్రీ కె. సుబ్బరాజు:– మునిసిపాలిటీలు ఎంతో ఇబ్బంది పడుతున్నాయండీ.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సెక్రెటేరిస్ కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత క్యాబినెట్ సబ్ కమిటీ వేశాము. దానిలో ఫైనాన్స్ మినిస్టర్‌గారు, పంచాయతీరాజ్ మినిస్టర్‌గారు, నేనూ ఉన్నాము. ఆ రిపోర్టును కూడా శాసనసభకు ఇచ్చాము. ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు ద్వారా సుమారుగా రూ.70 కోట్లు మునిసిపాలిటీలకు రావడం జరిగింది. అదే కాకుండా డ్రాట్ క్రింద సి.ఎం. ఫండ్ నుంచి సుమారు రూ. 100 కోట్లు వచ్చింది. ఈ విధంగా వారు ఆశిస్తున్నది సుమారు రూ. 250 కోట్లకుపైగా వచ్చింది. లోకల్ బాడీస్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఫైనాన్స్ కమీషన్ రిపోర్టును యాక్సెప్ట్ చేశాము. కరకట్టకు రూ. 4 నుంచి రూ. 8 చెయ్యడం జరిగింది. గతంలో లేని విధంగా స్కూల్ బిల్డింగ్స్‌కు గ్రాంట్స్ ఇచ్చాము. డ్రింకింగ్ వాటర్‌కు అదనంగా రూ.18 కోట్లు ఇచ్చాము. ఈ రకంగా కమీషన్ రిపోర్టును పరిశీలించి, ఆమోదించి, శాసనసభకు సమర్పించడం జరిగిందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామయ్యగారూ.....

(ఇంటరప్షన్)

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ):- అరగంట నుంచీ అడుగుతున్నాను. క్లారిఫికేషన్ కావాలని అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దేని మీద?

శ్రీ పి. కేశవ్:- స్యాండ్‌లీక్ మీద.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది అయిపోయింది. ఇంకేం క్లారిఫికేషన్? నో. టేర్ అవర్‌లో ఇస్తాను. కూర్చోండి. రామయ్యగారూ మీరు మాట్లాడండి.

శ్రీ పి. కేశవ్:- నో సర్. నాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తరువాత ఇస్తానంటున్నాను. కూర్చోండి.

(శ్రీ పి. కేశవ్ తమ స్థానం వదిలి ముందుకు వచ్చారు)

నో, నో, అది అయిపోయింది. కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. కేశవ్:- మీరు అట్లా మాట్లాడితే ఎట్లా? నాకు అవకాశం ఇవ్వరా? ఎంత సేపు నేను నిలబడాలి?

(ప్రతిపక్షం నుండి అభ్యంతరాలు)

శ్రీ పాటూరు రామయ్య:– అధ్యక్షా, ఇదేమిటి?

శ్రీ పి. కేశవ్:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, ఆ ఇష్యూ అయిపోయింది. కూర్చోండి.

(బెల్)

చంద్రశేఖర్‌రెడ్డిగారూ మీరన్నా చెప్పండి రామయ్యగారూ మాట్లాడండి.

శ్రీ పాటూరు రామయ్య:– హోంమంత్రిగారు వినాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. కేశవ్:– సర్, నాకు న్యాయం చెయ్యండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– వారిని జీరో అవర్‌లో మాట్లాడమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అదే చెబుతున్నాను. ఆ ఇష్యూ అయిపోయింది.

శ్రీ పాటూరు రామయ్య:– ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత బ్రిజరీ బెంచ్ వారు ఈ రకంగా చేస్తే ఎట్లా? లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు ఏం చెబుతారో చెప్పమనండి. సి.ఎం.గారు చెప్పిన తరువాత వారు అల్లరి చేయడం ఏమిటి? ఇదేం పద్ధతి? ఏం మాట్లాడతారు? ముఖ్యమంత్రిగారి కంటే ఎక్కువ చెబుతారా? నేను చాలా ముఖ్యమైన విషయం సభ దృష్టికి తేదలుచుకున్నాను.

శ్రీ పి. కేశవ్:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అశోక్ గారూ మీరన్నా కేశవ్‌గారికి చెప్పండి. ఆయనను కంట్రోల్ చెయ్యకపోతే ఎట్లా? లేకపోతే నేను ఏం చేస్తాను. హౌస్‌ను కంట్రోల్ చెయ్యాలి కదా? రామయ్యగారూ మాట్లాడండి.

శ్రీ పాటూరు రామయ్య:– వారికి ఇది బాగాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బాగుందని నేనూ చెప్పడం లేదు.

శ్రీ పాటూరు రామయ్య:– ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత కూడా వారు అల్లరి చేస్తుంటే ఎట్లా? సభను సక్రమంగా జరగనివ్వకుండా, దాగు చేసి, ముఖ్యమైన అంశాల మీద చర్చ రాకుండా చెయ్యాలనే ఆలోచన ఉంది. మీరు మా రెస్క్యూకి రావాలి.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:– రామయ్యగారు చాలా సీరియస్ ఆరోపణ చెస్తున్నారు. సమస్య ఎక్కడ వస్తోంది. అంటే.....

(ఇంటరప్షన్స్)

శ్రీ పాటూరు రామయ్య:– ముఖ్యమంత్రిగారు చెప్పారు. క్లోజ్ అయింది. ఇంకా ఇప్పుడెమిటి? ఇదేం పద్ధతి?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:– అందరు గౌరవ సభ్యులు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి:– అధ్యక్ష,.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పెద్దలు. మీరు కూడా లేస్తే ఎట్లా? కూర్చోండి. మంత్రిగారు చెబుతున్నారు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:– అందరు గౌరవ సభ్యులకు ఒక పద్ధతి ఉంటే బాగుంటుంది. ప్రాబ్లమ్ ఎక్కడ వస్తోందంటే కొందరు గౌరవ సభ్యులకు ఒక పద్ధతి, కొందరు గౌరవ సభ్యులకు ఇంకొక పద్ధతి కావడంతోనే ఈ సమస్య ఉత్పన్నం అవుతోంది. కొందరు గౌరవ సభ్యులు చెప్పింది ఇంకొందరు వ్యతిరేకించవచ్చు. జీరో అవర్‌లో ఉన్నప్పటికి కూడా క్లారిఫికేషన్ అడగవచ్చు. ఇంకా కొందరు సభ్యులకు చెప్పడానికి అవకాశాలు రావడంలెదని, సమయం వృధా అవుతోందని అనుకోవచ్చు. కొందరు మాట్లాడే సభ్యులు, కొందరు వినే సభ్యులుగా తయారయినారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– హౌస్ సక్రమంగా నడిపిస్తారా అధ్యక్ష? మీరు డిక్టేట్ చెస్తున్నారు. మీరు మాట్లాడుతున్నారా? ఆయన మాట్లాడుతున్నారా? ఆయన డైరెక్టరా?

(శ్రీ పి. కేశవ్ తిరిగి తమ స్థానంలో కూర్చున్నారు)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:– కొందరు రన్నింగ్ కామెంట్రీ ప్రాథమిక హక్కుగా భావిస్తున్నారు. కొందరు భావించలేకపోతున్నారు. ఇవన్నీ ఈ సమస్యలకు తావునిస్తున్నాయి. అందరికి ఒకే రకంగా చెస్తే సమస్యే లేదు.

శ్రీ పాటూరు రామయ్య:– అధ్యక్ష, పశ్చిమ గోదావరి జిల్లాలోని బుట్టాయి గూడెంలోని దొరమామిడి గ్రామంలో రెండు, మూడు రోజుల క్రితం భూ వివాదం వచ్చింది.

కాకర్ల ఆనందరావుకి సంబంధించిన భూమి ఒకటి ఉంది. దానినీ అక్కడి గిరిజనులు గవర్నమెంటు భూమిగా క్లెయిమ్ చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు పరిష్కరించాలి. వారు ఆ ఏర్పాట్లలో ఉన్నారు. కానీ ఇంతలో అక్కడి పోలీసు అధికారి అయిన డి.ఎస్.పి. మురళి అని వ్యక్తంతా కాల్పేసుకుంటున్నారు. బ్రిహ్మారెడ్డి అని ఇదివరకు ఉండే ఆయన నిర్వాకంపై హౌసులో ఆందోళన చేస్తే ఆయనను మార్చి, ఇతడిని వేశారు. గొర్రెలు తినే వాడు పోతే బర్రెలు తినేవాడు వచ్చాడన్నట్లు ఆయన వ్యవహారం ఫీకపక్షంగా ఉంది. గిరిజనులకు వ్యతిరేకతతో ఉన్న పరిస్థితి మీ దృష్టికి తేదలుచుకున్నాను. దానిని దృష్టిలో పెట్టుకుని ఇతర ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారనే ఉద్దేశంతో అక్కడ ఉంటే ముఖ్యమైన వారందరి మీద పోలీస్ డిపార్ట్‌మెంట్ దాడి చేసే పరిస్థితి ఉంది.

12.00 మ. సర్ 20 మంది గిరిజనులు, ఈ ఇద్దరు నాయకులు ఎమ్. ఇంకటేశ్వరరావు గిరిజన సంఘ నాయకుడు, ఈశ్వరయ్య వ్యవసాయరంగ సంఘ నాయకుడు వీరిపైన హత్యా ప్రయత్న నేరం మోపారు. 20 మంది గిరిజనులు, ఇద్దరు నాయకులను కలుపుకుని ఏమీ చేసినట్లు? ప్రొవొకేషన్ ఏమి లేదు. వాదోపవాదాలు లేవు. ఏమీ చర్యలు లేవు. కావాలంటే రెవిన్యూ అధికారుల నుంచి అక్కడ ఉండే కలక్టర్ నుంచి రిపోర్టులు తెప్పించుకోండి. మేము చెప్పేదే అనడంలేదు. మీరు డిపార్ట్‌మెంట్ నుంచి రిపోర్టులు తెప్పించుకుని ఆ రిపోర్టు ప్రకారం చేయండి. మేము ఏదో చెప్పామని కాదు. వారిమీద అన్యాయంగా అక్రమంగా కేసులు బనాయించి వెంకటేశ్వరరావుని, ఈశ్వరయ్యను హతమార్చాలని హషీష్ చేయాలని కాన్‌స్పిరసీ జరుగుతోంది. కాకర్ల ఆనందరావు నాయకత్వాన భూస్వాములు డబ్బు వసూలు చేసి పెద్ద కాన్‌స్పిరసీ జరుపుతున్నారు. వారిని కిడ్నాప్ చేసి మర్డర్ చేయాలా, యాక్సిడెంట్ చేసి మర్డర్ చేయాలా, కిరాయి గుండాల చేత మర్డర్ చేయించాలా అని ఆలోచన చేస్తున్నారు. వారికే ప్రమాదం జరిగినా పోలీసు డిపార్ట్‌మెంటే బాధ్యత వహించాలి. ప్రభుత్వం బాధ్యత వహించాలి. భూ సమస్య ఉంటే రెవిన్యూ అధికారులు దానిని పరిష్కారం చేసుకునే కృషిలో ఉన్నారు. చేయవచ్చు. కాని అక్కడ ఉండే ఉద్యమం నాశనం చేయాలని అక్కడ ఉంటే ముఖ్యమైన నాయకులను చంపేస్తే ఉద్యమం నాశనం అయిపోతుందనే దుష్ట తలంపుతో వ్యవహరించే వారి ఆటలు సాగడానికి వీలులేదు. వారికి ప్రోత్సాహం ఇచ్చే మురళి డి.ఎస్.పి.ని అక్కడ నుంచి బదిలీ చేయవలసిన అవసరం ఉంది. కెసులను రద్దు చేయాలని కోరుతున్నాను. ఇంకో ముఖ్యమైన విషయం, ఆందోళనకరమైన విషయం. నేను ఇంతకుముందు ముఖ్యమంత్రిగారి దృష్టికి, హోం మినిస్టర్‌గారి దృష్టికి తీసుకు వచ్చాను. వారు వెంటనే ఇంటర్‌ఫేర్ అయ్యి ఆ నాయకులకు రక్షణ కల్పించాలని, వారిపైన ఉన్న కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి, ప్రభుత్వం స్పందించి ఒక మాట చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఈ విషయం ఈనాడు కాదు. గత 2 సంవత్సరాల నుంచి కన్సీస్తున్నాము. గతంలో కూడా ఇక్కడ గౌరవ సభ్యులు నాన్ బ్రాహ్మిన్స్‌కి, బ్రాహ్మిన్స్‌కి అక్కడ తగాదాలు అవుతున్నాయని, బ్రాహ్మిన్స్‌ని వేధిస్తున్నారని చెప్పిన సందర్భంలో ఇద్దరు డి.ఎస్.పి.లను ట్రాన్స్‌ఫర్ చేశాము. మూడో డి.ఎస్.పి. వచ్చారు. బ్రాహ్మిన్స్ నాన్ బ్రాహ్మిన్స్ విషయం వచ్చినప్పుడు నిన్న ముఖ్యమంత్రిగారు కూడా

ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటు వేసి చర్చించారు. ఏది ఏమయినా రామయ్య గారు కొన్ని విషయాలు చెప్పారు. ఆ విషయాలను పరిశీలిస్తాను. ట్రైబల్స్‌కు అన్యాయం జరుగుతోందా, నాన్ ట్రైబల్స్‌కు అన్యాయం జరుగుతోందా, ఎవరు ఎవరి మీద దాడి చేస్తున్నారు, పోలీసువారు తప్పుడు కేసులు పెట్టారా, వాస్తవ కేసులు పెట్టారా ఏమిటన్నది పరిశీలిస్తాము. విషయం చెప్పారు కాబట్టి తప్పక పరిష్కారం చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బాల్‌రెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ పి. కేశవ్:– సర్, నాకు అవకాశం ఇస్తారా? లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమిటండీ ఇది మాటి మాటికీ . కూర్చోండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఈ పద్ధతి ఏమిటి సర్? ప్రతిసారి లేవడం డిస్టర్బ్ చేయడం వారేమి నేర్చుకుంటున్నారు?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కేశవ్‌గారూ, జీరో అవర్ అయ్యాక మీకు ఛాన్స్ ఇస్తాను. కూర్చోండి. ఇది పద్ధతి కాదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సర్ ఇది మంచి పద్ధతి కాదు. ప్రతి పక్షపార్టీ వారు లేచినప్పుడు ఈ గోలేమిటి సర్?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బాల్‌రెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– నేను మాట్లాడాలంటే సభ ఆర్డర్‌లో ఉండాలి కదా? ఈ రకంగా గోల చేస్తే ఎలా సర్? శిక్షణా తరగతులలో వేరేమి నేర్చుకుంటున్నారు? స్పీకర్ సర్. వారిని కూర్చోబెట్టండి. అధికార పార్టీలో ఉండి సభలో ఈ గోలేమిటి? ప్రభుత్వంపైన పోరాటం చేయమనండి. సభలో ఈ పోరాటం ఎందుకు? దయచేసి వారిని కూర్చోమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, కూర్చోండి. కేశవ్‌గారు ఏమిటి ఇది?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– వారిని వెల్‌లోకి రమ్మనండి. అక్కడికి వచ్చిన తరువాత వారిని సస్పెండ్ చేయండి. అప్పుడు తెలుస్తుంది వారికి. సర్ వారిని కూర్చోబెట్టండి. సమస్యలను తెలివ్వడంలేదు. సభను నడవనివ్వడం లేదు. అధికార పార్టీ సభ్యులు

సమస్యలమీద మాట్లాడే అవకాశం కలిగించకుండా గందరగోళం సృష్టిస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? అశోక్‌గజపతిరాజుగారు ఇప్పుడేమీ చెప్పరే?

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):– ఇందాక ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు. వారి పార్టీవారికి కూడా చెప్పారు. అపోజిషన్ పార్టీలవారికే కాదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కేశవ్‌గారూ, బాల్‌రెడ్డి గారు మాట్లాడడం అయిపోయిన తరువాత మాట్లాడుదురు కాని కూర్చోండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– దయచేసి కేశవ్ గారిని కూర్చోబెట్టండి.

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి:– కేశవ్ గారు ఒక్కరే ఎలక్ట్ అయి వచ్చారా? మేము ఎలక్ట్ అయ్యి రాలేదా?

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి:– వారికి అవకాశం ఇవ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాంభూపాల్‌రెడ్డి గారు, ఒక పద్ధతి ప్రకారం రానివ్వండి. మీరెప్పుడైనా మాట్లాడి ఉంటే కదా మీకు తెలిసేది. జీరో అవర్ అయిపోనివ్వండి. బాల్‌రెడ్డి గారిని మాట్లాడనివ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– జీరో అవర్‌లో సమయం వచ్చినప్పుడు మాట్లాడండి. దయచేసి సమయం వృధా చేయకండి. ఎందుకు అనవసరంగా మాట్లాడి సమయం వృధా చేస్తున్నారు. ఈ పద్ధతి ఏమిటి సర్? వారిని కూర్చోబెట్టండి.

శ్రీ పి. రామస్వామి:– మమ్ములను వెళ్లిపోమంటారా? మాకు అవకాశం ఇవ్వరా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఇంటర్మీడియట్ బోర్డ్‌లో 1996లో కొన్ని సంస్కరణలు తేసుకు వచ్చారు. కమీషనర్ మరియు సెక్రటరీ టు ది బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అని 1996లో ఈ కమీషనర్‌ని, బోర్డుని ఏర్పాటు చేశారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారు పరీక్షలు నిర్వహించే బాధ్యత ఉంది. ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన తరువాత రిజల్ట్స్ ఏ రకంగా అవకతవకలు అవుతున్నాయో, లేట్ అవుతున్నాయో మీకు తెలుసు. రిజల్ట్స్ సకాలంలో అందక ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తున్నది. ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదు. మొన్న సెకండ్ ఇయర్ ఎగ్జామినేషన్స్ అయ్యాయి. 30-5-98న రిజల్ట్స్ వచ్చాయి.

12.10 రెండవ సంవత్సరం ఇంటర్మీడియేట్ ఫలితాలు మే నెలలో వచ్చాయి. అయితే ఇంత ము. వరకు మార్కుల మెమోరాండమ్స్ విద్యార్థులకు అందలేదు. దానివల్ల కాలేజీల్లో అడ్మిషన్స్ పొందలేక నానా అవస్థలు పడుతున్నారు. సకాలంలో విద్యార్థులకు మార్క్స్ మెమోరాండమ్స్‌ను అందజేయడంలో ప్రభుత్వం విఫలమైనది. మార్కుల జాబితాలను జారీ చేయడంలో ప్రైవేట్ వారితో వ్యాపారం చేయిస్తున్నారు. సి.ఎం.సి. వారికి ఈ పనిని అప్పజెప్పారు. వారు కొన్ని కోట్ల కాపీలను ఇవ్వవలసివుంటుంది. విద్యార్థులు మార్కుల జాబితాలను పొందడానికి క్యూలో నిలబడలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. కాపీకి రూ.20 ల చొప్పున ఒక రేటును ఫిక్స్ చేశారు. రూ. 16 లక్షలకు పైగా లాభం వచ్చే విధంగా ఇంటర్మీడియేట్ బోర్డువారు మేనేజ్‌మెంట్ వారికి అవకాశం ఇించారు. ప్రభుత్వం ఎందుకు ఈ విధంగా చేస్తుందో అర్థం కావడంలేదు. విద్యకు సంబంధించి సంస్కరణలు తేసుకొస్తామని, పరీక్షలను నిర్వహించే పద్ధతిలో కూడా కొన్ని మార్పులను తేసుకొస్తామని స్పష్టం చేసిన ప్రభుత్వం ఈ రోజు ఈ విధంగా ప్రైవేట్ మేనేజ్‌మెంట్ ద్వారా మార్కుల జాబితాలను ఇష్యూ చేయించడం ప్రభుత్వ వైఫల్యమని చెప్పవచ్చు. నిజానికి ఫలితాలు వెల్లడైన పది రోజుల లోపు పాసైన విద్యార్థులకు మార్కుల జాబితాలను ప్రభుత్వం ఇవ్వవలసివుంటుంది. ఆ బాధ్యత ప్రభుత్వంమీద వున్నది. అయితే ఫలితాలు వచ్చి రెండు నెలలు అయినప్పటికీ ఆ విషయం గురించి ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. విద్యార్థులు పైచదువులకు పోవడానికి అవకాశం లేకుండా పోతోంది. ఈ మార్కుల జాబితాలను సకాలంలో ఇవ్వలేకపోవడంవల్ల ఐ.ఐ.టీ.లో ఇతర రాష్ట్రాలలో చదువుకోవాలనే వారు అర్హతను కోల్పోతున్నారు.

ఇక పేపర్ వాల్యుయేషన్ గురించి మాట్లాడితే, ప్రతి లెక్చరర్ ఒక రోజుకు 30 పేపర్లను కరెక్షన్ చేస్తే, ఎటువంటి పొరపాట్లుగాని అవకతవకలుగాని జరుగడానికి అస్కారం వుండదు. కాని ఈరోజు ప్రభుత్వం ఒత్తిడివల్ల, పొలిటిక్ ప్రభుత్వ విధానాలవల్ల 120 పేపర్లకు పైగా కరెక్షన్ చేయవలసివస్తోంది.

శ్రీ పి. రామయ్య: కొంతమంది మెంబర్స్ వినడంలేదు. వారికి వినపడేటట్టు చెప్పండి. మీ సందేహాలకు రెడ్డి సాహెబ్ సమాధానం చెప్తారు. ఆయన సమాధానం చెప్పిన తర్వాత మీ సందేహాలకు సమాధానం రాకపోతే మళ్ళీ మీరు అడగవచ్చు. ఆయన సమాధానం చెప్పకముందే మీరు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పరు కదా. మీ సందేహాలకు ఆయన సమాధానం చెప్పిన తర్వాత

వచ్చింది వుంది. అక్కడ విద్యార్థులకు అన్యాయం జరగడానికి అవకాశం లేదు. మన రాష్ట్రంలో రీకౌంటింగ్ లేకపోవడంవల్ల విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది. మా ప్రభుత్వం హ్యాట్రిక్ ప్రభుత్వమని, వీళ్ళెనంత త్వరగా ఫలితాలను వెల్లడి చేస్తామని అంటున్నారే గాని ఫీమీ చేయడం లేదు. సంవత్సరాల తరబడి ఇంటర్మీడియేట్ బోర్డుకు ఒక కమిషనర్‌నుగాని, సెక్రటరీని గాని, లేకపోతే ఒక జాయింట్ సెక్రటరీనిగాని నియమించకుండా ఒకే డైరెక్టర్‌కు నాలుగు పోస్టులను ఇస్తే బోర్డు ఏరకంగా నడుస్తుంది? ఇంతకుముందు హ్యాయర్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌గా వున్నటువంటి బాలయోగిగారు లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత మళ్ళీ ఎవ్వరినీ ఆ పోర్ట్‌ఫోలియోకు నియమించలేదు. ఈ సభలో వున్నటువంటి 294 మంది సభ్యులలో ఒకరిని ఉన్నత విద్యాశాఖామంత్రిగా నియమించవచ్చు కదా? శ్రీహరి గారికి ఆ పోర్ట్‌ఫోలియోను ఇవ్వవచ్చుగదా? విద్యాశాఖకు మంత్రిగారు లేకపోవడంవల్ల ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది, పరీక్షా పేపర్లు లీక్ అవుతున్నాయి, ఇవన్నీ వివిధంగా జరుగుతున్నాయో అర్థం కావడంలేదు. 16-4-98 నాడు ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగితే ఇంతవరకు ఫలితాలు వెల్లడి కాలేదు. ఎందుకు ఈవిధంగా జాప్యం జరుగుతోంది? పరీక్షలు జరిగిన పది రోజుల లోపు ఫలితాలను వెల్లడి చేస్తామని చెప్పి లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఎంసెట్‌కు సంబంధించి ర్యాంకులను ప్రకటించవద్దని ఇంతకుముందు మీరు చెప్పడం జరిగింది. అయితే ముఖ్యమంత్రిగారు మంచి ర్యాంకులు వచ్చిన విద్యార్థులతో ఫోటోలు కూడా దిగుతున్నారు. అసెంబ్లీలో ఈ ర్యాంకింగ్ విషయం గురించి సుదీర్ఘంగా చర్చించడం కూడా జరిగింది. ఎంసెట్ విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి, ఒక సిట్టింగ్ హ్యాకోర్టు జడ్జిగారిచే విచారణ చేయించవలసిన అవసరం వుంది. కొంతమంది విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది కాబట్టి ఎంక్వైరీ చేయించాలి.

శ్రీ పి. రామస్వామి:- మేము హూర్తి చేయకముందే, కూర్చోకముందే మంత్రిగారు లేస్తున్నారు, అంటే మమ్మల్ను కూర్చోమని అర్థమా?

శ్రీ కడియం శ్రీహరి:- మేము స్పీకర్‌గారి ఆదేశాల మేరకు పని చేస్తున్నాము. బాల్‌రెడ్డిగారు ఇంటర్మీడియేట్ బోర్డును సంస్కరించాలని చెప్పారు. బోర్డుకు సంబంధించి చాలా విషయాలు చెప్పారు. అందుల్లో ప్రధానంగా ర్యాంకింగ్ సిస్టం గురించి చెప్పారు. ఇంటర్మీడియేట్ ఫైనల్ రిజల్ట్స్‌ను ప్రకటించేటప్పుడు మేము ర్యాంకింగ్‌ను ప్రకటించడం లేదు. అయితే ఎంసెట్ విషయంలో ర్యాంకింగ్ యిస్తున్నాము. ఎందుకంటే ఆ ర్యాంకు బేసిస్ మీదే విద్యార్థులు ప్రొఫెషనల్ కోర్సుల్లో అడ్మిషన్స్ పొందుతారు. అంతేగాకుండా సెకండ్ ఇయర్ ఇంటర్మీడియేట్ మార్కుల జాబితాలను సంబంధిత కళాశాలకు పంపాము, విద్యార్థులు తమతమ కళాశాలలకు వెళ్ళి వాటిని కలెక్ట్ చేసుకోవచ్చు. Only basing on rankings, admissions will be given in Professional Courses. We can't do away with rankings in EAMCET. The EAMCET is meant for rankings.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఈరోజు వరకు అందలేదు.

Sri Asaduddin Owaisi:- 50,000 students are waiting for marks lists.

శ్రీ కడియం శ్రీహరి:- ఏదయినా పర్టిక్యులర్‌గా నాదృష్టికి తీసుకురండి. ఏ కాలేజీలక్కెతే మార్కుల జాబితాలు రాలేదో వాటి గురించి పర్టిక్యులర్‌గా తెలియజేస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- St. Mary Junior College did not receive.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మీరు బిజినెస్ చేస్తున్నారు. విద్యార్థుల మార్కుల జాబితాల గురించి ఐడెంటిఫికేషన్ ఎంక్వైరీ అడిగాం. ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. విద్యార్థులు బజారు పాలు అవుతున్నారు.

శ్రీ పి. రామస్వామి:- ఇంతవరకు ఇంటర్మీడియేట్ బోర్డుకు పర్మనెంట్‌గా ఒక సెక్రటరీనిగాని, కమీషనర్‌నుగాని వేయలేదు. ఇదీ యింపార్టెంట్ విషయం అయినప్పటికీ పట్టించుకోవడం లేదు.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, రామస్వామిగారు విషయాలను తెలుసుకొని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. అగర్వాల్‌గారిని ఇంటర్మీడియేట్ బోర్డుకు కమీషనర్‌గా అప్పాయింట్ చేయడం జరిగింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇంతవరకు మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ ఫలితాలు ఎందుకు ప్రకటించలేదు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అవును సార్, ఇంతవరకు ఇంటర్మీడియేట్ ఫస్ట్ ఇయర్ రిజల్ట్స్ ప్రకటించలేదు. ప్రభుత్వం ఏమి చేస్తోంది?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ఇంటర్మీడియేట్ సెకండ్ ఇయర్ రిజల్ట్స్ యిచ్చాం, అయితే ఫస్ట్ ఇయర్ రిజల్ట్స్ ఎట్ టుబి ఎనౌన్స్డ్, త్వరలో ఎనౌన్స్ చేస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రులు పని చేస్తున్నారా, లేదా? లేకపోతే అందరు కలసి ముఖ్యమంత్రిగారికి లెటర్స్ వ్రాస్తున్నారా?

శ్రీ పి. కేశవ్:- అధ్యక్షా, నేను అడిగిన రెండు గంటల తర్వాత మీరు నాకు మాట్లాడడానికి అవకాశం యిచ్చారు.

(అంతరాయం)

12.20 శ్రీ అసదుద్దీన్ ఓవైసీ:- స్పీకర్ సర్, సభ్ కో మౌకా దీజియే Why did you మ. not give before him. It is not good. Why should there be disparity?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ సిట్‌డౌన్. నేను అమానుల్లాఖాన్ గారిని మాట్లాడ మన్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సిస్టం ఛేంజ్ చేస్తే ఎలా? ప్రతిపక్షాల వారు మొదట మాట్లాడాలి. ఇది మంచి సాంప్రదాయం కాదు.

శ్రీ పి. కేశవ్:- అధ్యక్షా, భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభకు అత్యున్నత స్థానం వుంది.

(ఇంటరప్షన్స్)

కొత్త శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక శాసనసభ్యునిగా నా హక్కులను గురించి పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ క్రింద అడుగుతున్నాను సర్.

Sri Asaduddin Owaisi:- Is it a clarification. Is it a Zero Hour. How can they use this Zero Hour? He can't seek clarification in Zero Hour.

శ్రీ పి. కేశవ్:- పెద్దలు, ఎంతో అనుభవం వున్న శాసనసభ్యుల నాకు వచ్చిన చిన్న ధర్మసందేహానికి తమవంతు గ్వైడెన్స్ యిస్తారని ఆశిస్తున్నాను. దయచేసి సహకరించండి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత స్థానంలో వున్న ఈ శాసనసభలో, అత్యున్నతమైన అధ్యక్ష స్థానంలో వున్న తమరు శాసనసభలోని సభ్యులందరి హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత వుంది. తెలియక పొరపాటు చేస్తానో, లేక ఆవేశంగా సమస్యలను గురించి అడుగుతున్నప్పుడో, మీరు మాకు మార్గదర్శకులుగా వుండి, మొట్టమొదటిసారిగా ఈ శాసనసభలో అడుగుపెట్టిన మా లాంటి వ్యక్తులకు సభా సాంప్రదాయాలను అలవాటు చేయవలసిన అవసరం వుంది.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఒకటి విన్నవించుకుంటున్నాను. ఒక శాసనసభ్యునిగా నా ఆవేదనను తెలియ జెస్తున్నాను. బాధ్యత అంటే ప్రతిపక్ష సభ్యులకు అభ్యంతరం అయితే, నేను కూర్చోవడానికి సిద్ధంగా వున్నాను. సభలో ఒక చర్చ జరుగుతున్నప్పుడు నాకు చిన్న అనుమానం వచ్చింది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఏ చేర్చ జరిగినా, ఒక ప్రతిని తీసుకువచ్చి దాని ఆధారంగా చర్చ జరగాలని భావించడం సమంజసం కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- చౌదరిని సస్పెండ్ చేయాలి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ స్థానాలను వదలి ముందుకు వచ్చారు)

Sri P. Keshav:- I have not referred to any name.

(At this moment S/Sri T. Jeevan Reddy, Kanna Laksminarayana, Dr. D.L. Ravindra Reddy, Devineni Rajasekhar, Y.S. Vivekananda Reddy, R. Damodar Reddy, P. Janardhan Reddy, K.R. Suresh Reddy, N. Varadarajulu Reddy, Gade Venkat Reddy rushed to the Podium stating "Choudary should be suspended.")

Mr. Deputy Speaker:- Please, take your seats.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అతన్ని సస్పెండ్ చేయాలి.

Sri P. Keshav:- I am not referring to any issue.

Sri Kanna Lakshminarayana:- Choudary should be suspended.

Mr. Deputy Speaker:- Issue is over. Why do you repeat it? Please resume your seats.

Sri Kanna Lakshminarayana:- We don't sit.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, ప్లీజ్, కూర్చోండి.

Sri P. Keshav:- I am not referring to any issue.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, కూర్చోండి. మీరంతా కూర్చున్న తరువాత చెబుతాను.

Sri Kanna Lakshminarayana:- We won't sit.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- చౌదరిని సస్పెండ్ చేయాలి సర్.

Mr. Deputy Speaker:- Issue is over. You take your seats.

Sri Kanna Lakshminarayana:- Choudary should be suspended immediately.

(Members of the Congress Party resumed their seats)

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో విన్న తరువాత, మాట్లాడిన తరువాత, యాక్షన్ తీసుకుంటామని చెప్పిన తరువాత యింకా ఉపన్యాసాలు యివ్వడం ఏమిటి?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అవినీతిపరులైన అధికారులను సస్పెండ్ చేయాలి. వొదరిని సస్పెండ్ చేయాలి. రాష్ట్రం అంతా అవినీతి వ్యాపించివంది. దొంగతనాలు జరుగుతున్నాయి. శాంతిభద్రతలు లేకుండా వున్నాయి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, కూర్చోండి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- కూర్చునే ప్రశ్నే లేదు. He should be suspended on the spot.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సభలో ఒక పద్ధతి వుందా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- శాసనసభలో ఒక పద్ధతి లేదు. We won't sit. On what ground he is allowed. ఏమిటండీ యిదంతా? శాసనసభ అంటే తమాషా అనుకున్నారా?

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- ఇప్పుడు నీతులు చెప్పే పెద్ద మనిషి యిందాక ఎక్కడకు పోయాడు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హౌస్ యిలా వుంటే ఎలా చెప్పండి? దయచేసి కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, through you, I want to make a request to the Hon'ble Members to resume their seats. Then we can understand as to what happended.

Sri T. Jeevan Reddy:- Where is your Kaul and Shakder? Why don't you refer to it now?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I make a Submission through you to the House. Rules will apply to every-one of us.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సి.ఎం. పెద్ద పెద్ద నీతి సూత్రాలు చెబుతారు. ఇదంతా ఏమిటి?

Sri P. Ashok Gajapathi Raju:- Through you I make a request to the Hon'ble Members to resume their seats.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- వారే రెయిజ్ చేశారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అవినీతిపరుడైన చౌదరిపైన చర్య తీసుకోవాలి. అతన్ని సస్పెండ్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అందరూ కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju:- I request them through you to resume their seats.

"(చౌదరిని వెంటనే సస్పెండ్ చేయాలి. అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలి" అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

Mr. Deputy Speaker:- The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 12-31 p.m. to meet again after fifteen minutes.)

(మధ్యాహ్నం 12.50 గం.లకు సభ తిరిగి సమావేశమైంది. గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు.)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఆ డైరెక్టరును సస్పెండు చేయాలి.

మిస్టర్ స్పీకర్:- క్వీరో అవర్. అమానుల్లాఖాన్ గారూ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆ డైరెక్టరుగారిని సస్పెండు చేయాలి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- సస్పెండు చేయాలి.

Mr. Speaker:- The matter has already been closed.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మొకు యివ్వండి సార్. మేము చెప్పేది విన్నాక మీరు తర్వాత నిర్ణయం తీసుకోండి.

Mr. Speaker:- I am not allowing anyone. I have been observing the proceedings. I can't reopen the issue again.

(Interruptions)

It is already 1.00 p.m.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, డి.ఎస్. రవీంద్రారెడ్డి గారు టీరో అవర్లో - మెన్షింగ్ మిషన్లు గారు ముఖ్యమంత్రిగారికి లెటర్ రాశారన్నారు. డ్రైరెక్టర్ చౌదరి అనే అతని మీద ఛార్జెస్ పెట్టి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. లెటర్ రాశారా లేదా అని తర్జన భర్జనలు జరుగుతూ వుంటే ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు లెటర్ రాశారని. ఆ కరప్షన్ ఆఫీసరుపై ఎ.సి.బి. ఎంక్వయిరీ అయించి. ప్రాసిక్యూట్ చేయమన్నారు. సస్పెండు చేయమన్నారు. ఒక సంవత్సరం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఏమీ వర్య తీసుకోలేదు.

Mr. Speaker:- Today we have to complete discussion on the Agricultural Policy and also the Government's reply.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మొదట నుంచీ కేశవ్ గారు మాట్లాడతానంటే డెప్యూటీ స్పీకరుగారు రామయ్యగారికి, బద్దం బాల్‌రెడ్డిగారికి అవకాశం యిచ్చి మాట్లాడించేరు. టీరోఅవర్లో అమానుల్లాఖాన్ గారు, ఓవైసీగారు, లక్ష్మీపార్వతిగారు మాట్లాడేకనే తెలుగు దేశంవారు మాట్లాడారు. సబ్జెక్ట్ మాట్లాడకుండా ముఖ్యమంత్రిగారే ఒప్పుకోవడం జరిగింది. లెటర్ రాశారని ఒప్పుకున్నారు. ఆ కరప్ట్ ఆఫీసరును వెంటనే సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రిగారిని డిమాండు చేస్తున్నాం. సస్పెండ్ చేయండి.

Mr. Speaker:- Why do you speak? If you speak, then they also want to speak.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- షేక్, సీతాయితేగల ప్రశ్నుత్వాన్ని యిస్తామన్నారు. మిషన్లు పని చేయలేకపోతున్నారు. ముఖ్యమంత్రిగారు కొద్దిమంది కరప్ట్ ఆఫీసర్సును వారివద్ద పెట్టారు. వారితో బాధపడి అడిగితే, ఆ మిషన్లనే తొలగిస్తారు. ఆ ఆఫీసరును వెంటనే సస్పెండు చేయాలని కోరుతున్నాం.

Mr. Speaker:- If you go on prolonging only one issue, how can we complete the agenda? Today discussion on the Agricultural Policy and the Government's reply must at any cost be completed.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కొంచెం ఓపిగ్గా మేము చెప్పేది వినండి సార్.

Mr. Speaker:- Since I have patience, I am running the House.

(Congress Party Members were found distributing something among themselves.)

What are you distributing?

Sri M. Kodanda Reddy:- "Halls", Sir.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గొంతు నొప్పికి బాల్చిట్ను సార్.

Mr. Speaker:- When your throat is not good, why do you shout? You take rest. Today I have to finish the issue of Agricultural Policy.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆ అధికారిని సస్పెండు చేయాలని మా డిమాండు.

Mr. Speaker:- Your demand is right. But why do you reopen it?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లెటర్ వ్యాసారసి ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు సార్.

Mr. Speaker:- That is not the point.

Sri P. Ashok Gajapathi Raju:- For throat problem there is some medicine and everybody is having that medicine. But, I have another problem and due to that I might be laid up with heart-attack.

Mr. Speaker:- There is a Doctor behind you.

(Laughter)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this issue has been discussed thread-bare. Right from the beginning on behalf of the Government we have made it clear that no officer, at any level, will be protected.

Dr. D.L. Ravindra Reddy:- This issue is raised by me, Sir. Let the Director be suspended.

Mr. Speaker:- The Chief Minister has already replied that he had received a letter from the Minister. Then, where is the question of bona fide and mala fide?

Sri P. Ashok Gajapathi Raju:- There are number of ways of communicating things between the Chief Minister and other Ministers. Sometimes, they may be oral and sometimes they may

be in writing. The matter is already closed. Now the problem is about Zero hour. My Friend Dr. D.L. Ravindra Reddy is an expert in presenting the things. What Mr. Reddy says, the same thing ic being repeated by Sri Gade Venkata Reddy and what Mr. Gade Venkat Reddy says, the same thing is being repeated by Sri P. Janardhan Reddy. This is what is happening during Zero Hour.

Dr. D.L. Ravindra Reddy:- We are demanding the suspension of the Director.

Sri P. Ashok Gajapathi Raju:- Whether they demand it or not, it is the policy decision of the Government to stamp out corruption in the administration and also in the public life.

Mr. Speaker:- Mr. Amanulla Khan garu, I personally request you that let us skip the Zero Hour today and I will allow you tomorrow. Because today we have to complete discussion on the Agricultural Policy and if we complete it today itself, tomorrow we can take-up law and order situation, for discussion. I am requesting all the Members to co-operate with the Chair in this regard.

ఉర్దూ శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- దయచేసి మా అవేదన అర్థం చేసుకోండి. మమ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఎ.సి.బి. రిపోర్టు పరంగా చేయాలని మంత్రిగారి లెటరు ఉంది. ముఖ్యమంత్రిగారు కూడా ఉందని అన్నారు. డైరెక్టరును సస్పెండ్ చేయాలి.

మిస్టర్ స్పీకర్:- మళ్ళీ ఎందుకు ఈ విషయం? సి.ఎం. చెప్పారు కదా.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత వాళ్ళు సభ్యులే రీ ఫ్రేమ్ చేశారు.

Mr. Speaker:- I request you to close the debate. We will complte discussion on the agricultural policy today.

(Interruption)

This is not correct. I know this is already closed. I permitted Sri P. Janardhan Reddy to speak a few words. He spoke. He assured me that he would act according to the wish of the Chair. Please I request you to take your seats. However, I also request you to skip of the Zero Hour. Please, it is not for me. I am for the House.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి సార్, మీరు రూల్స్ కమిటీలో చెప్పిన ప్రకారం నేను ఫాలో అవుతున్నాను; ఎక్కడ అతిక్రమించడం లేదు. ఫలయినా చర్చకు వచ్చినప్పుడు అధికార పార్టీలు కానీ ప్రతిపక్ష పార్టీలు కానీ క్వశ్చన్ అవర్ దగ్గర నుండి జీరో అవర్ వరకు ఇంత సమయం తీసుకొంటే, ప్రజా సమస్యలు నివేదించుకోవాలనే ఆవేదన మాకు మాత్రం లేదా? 304 క్రింద అగ్రికల్చర్ సబ్జక్ట్ మూడు రోజుల క్రితం ఇచ్చారు. ఇంతవరకు పూర్తి కాలేదు; మూడు రోజుల నుండి ఇదే చర్చ జరుగుతుంటే మిగిలినవి ఎప్పుడు చర్చకు వస్తాయో నాకు అర్థం కాని పరిస్థితి ఉంది; కొత్తగా ఎన్నికయిన వారి బాధను, ఆవేదనను మీ దృష్టికి తెస్తున్నాను; ప్రజా ప్రతినిధులుగా ప్రజల సమస్యలు ప్రభుత్వదృష్టికి తెచ్చి వారికి సమాధానం ఇప్పించాల్సిన పరిస్థితిలో మేము ఇక్కడ ఆవేదన చెందుతున్నాము. ఎన్.టి.ఆర్. టి.డి.పి. వెపు నుండి టెక్స్ట్ – నాన్ టెక్స్ట్ విషయంలో నోటీసు ఇచ్చాము. సి.ఎం. ఛాంబరులో మీటింగు జరిగినప్పుడు కూడా నన్ను పిలవలేదు; నేను 12.00 గంటలకు అడిగితే సి.ఎం.గారు మీటింగులో వున్నారని అన్నారు. మీటింగు జరిగినప్పుడు మళ్ళీ వచ్చి నన్ను పిలవలేదు; జీరో అవర్ ఒంటిగంటకు వస్తోంది. ఈ సమయం సద్వినియోగం చేసుకోడానికి చిన్నపార్టీ, పెద్ద పార్టీ అని లేకుండా సీనియర్స్, జూనియర్స్ అని లేకుండా మా సమస్యలు చెప్పుకోడానికి అవకాశం కల్పించాలి సార్;

మిస్టర్ స్పీకర్:- అంటువంటి వివక్షత ఎప్పుడూ లేదు;

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మీరు న్యాయం పాటిస్తారు సార్; డెప్యూటీ స్పీకర్ గారు న్యాయం పాటించడంలేదు. వంద సార్లు అడిగినా కూడా ఇవ్వరు.

Sri P. Ashok Gajapathi Raju:- Point of Order, Sir.

Mr. Speaker:- What is your Point of Order?

Sri P. Ashok Gajapathi Raju:- The Hon'ble Member has cast aspersions on the Chair. The Chair is the repository of this August House. If she has any problem, she can come and make a representation. You may direct the Hon'ble Member to discontinue all these types of things.

Mr. Speaker:- O.K. I will tell her. Let us not waste the time of the House.

మిస్టర్ స్పీకర్:- ఛైర్‌లో ఎవరున్నప్పటికీ కూడా అటువంటి అభిప్రాయం పెట్టుకోవద్దు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అవినీతి మీద ఆరోపణలపై చర్చ జరిగినప్పుడు ప్రధాన ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చారు. నేను కనీసం వందసార్లు అడిగాను. ఒక్కసారి కూడా మైక్ ఇవ్వలేదు. ఈ విధంగా చేస్తే కొత్తగా ఎన్నికయి వచ్చిన వారికి నిరుత్సాహమయిన పరిస్థితి సభలో వస్తుంది. దీనిని స్వయంగా సరిదిద్ది అందరికీ అవకాశం ఇవ్వాలని మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈరోజు రిక్వెస్ట్ చేస్తున్నాను. రేపటినుండి తప్పకుండా అవకాశం ఇస్తాను. జీరో అవర్ ఎక్కడనుండి ప్రారంభిద్దాము అనేది ఆలోచన చేద్దాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- 304 తీసుకొందాము సార్.

Mr. Speaker:- I fully agree with the views of the Hon'ble Members. If you want 304, I can order it. But if you take up matters under Rule 304 today, Agricultural Policy cannot be taken up. You decide Mr. Ramaiah garu. ఏది తీసుక్కొండా మంటారు?

శ్రీ పి. రామయ్య:- మీరే చెప్పండి సార్. లేకపోతే ఏదీ కాకుండా పోయే పరిస్థితి వస్తుంది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఈ రోజు కూడా అవకాశం లేకుండా పోయింది.

మిస్టర్ స్పీకర్:- రేపు డబుల్ ఛాన్స్ ఇస్తానమ్మా. రామయ్యగారూ మీరు మొదలు పెట్టండి. If you are particular about 304 we will take up, otherwise, we will take up Agricultural Policy. Yesterday I have requested; you have obeyed. Today, I do not want to take chance. I am not requesting. It is left to you. It is your subject.

Sri P. Ashok Gajapathi Raju:- The Government wants to move the Motions.

Mr. Speaker:- O.K. You proceed. Paper included in the Agenda is deemed to have been laid on the Table.

సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the 21st Annual Report for the year 1993-94 together with Audit Report thereon of Andhra Pradesh

Industrial Infrastructure Corporation Limited, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

ప్రభుత్వ ప్రతిపాదనలు :

రైల్వే సీనియోగదారుల సంప్రదింపుల కమిటీల పునర్నియామకము గురించి.

Sri P. Ashok Gajapathi Raju:- (Deputising the Chief Minister):

Sir, I beg to move:-

1. "That the South Central Railway Administration proposed to reconstitute Zonal Railway Users Consultative Committee, Secunderabad and requested the Government to communicate the name of one Member of State Legislature to serve on the reconstituted Zonal Railway Users Consultative Committee, Secunderabad, the Assembly do recommend to the Government the name of one Member elected by this Assembly to serve on the Zonal Railway Users Consultative Committee of South Central Railway."

2. "That the South Eastern Railway Administration proposed to reconstitute Divisional Railway Users Consultative Committee of Khurda Road Division and requested the Government to communicate the name of one Member of State Legislature to serve on the reconstituted Divisional Railway Users Consultative Committee, the Assembly do recommend to the Government the name of one Member elected by this Assembly to serve on the Divisional Railway Users Consultative Committee of Khurda Road, South Eastern Railway."

3. "That the South Central Railway Administration proposed to reconstitute Divisional Railway Users Consultative Committee, Secunderabad and requested the Government to communicate the name of one Member each of State Legislature to serve on the reconstituted Divisional Railway Users Consultative Committee, Secunderabad, Hyderabad, Vijayawada, Guntakal and Hubli, the Assembly do recommend to the

Government the names of 5 Members elected by this Assembly to serve on the Divisional Railway Users Consultative Committee of South Central Railway."

Mr. Speaker:- Motions moved. The question is:

1. "That the South Central Railway Administration proposed to reconstitute Zonal Railway Users Consultative Committee, Secunderabad and requested the Government to communicate the name of one Member of State Legislature to serve on the reconstituted Zonal Railway Users Consultative Committee, Secunderabad, the Assembly do recommend to the Government the name of one Member elected by this Assembly to serve on the Zonal Railway Users Consultative Committee of South Central Railway."

2. "That the South Eastern Railway Administration proposed to reconstitute Divisional Railway Users Consultative Committee of Khurda Road Division and requested the Government to communicate the name of one Member of State Legislature to serve on the reconstituted Divisional Railway Users Consultative Committee, the Assembly do recommend to the Government the name of one Member elected by this Assembly to serve on the Divisional Railway Users Consultative Committee of Khurda Road, South Eastern Railway".

3. "That the South Central Railway Administration proposed to reconstitute Divisional Railway Users Consultative Committee, Secunderabad and requested the Government to communicate the name of one Member each of State Legislature to serve on the reconstituted Divisional Railway Users Consultative Committee, Secunderabad, Hyderabad, Vijayawada, Guntakal and Hubli, the Assembly do recommend to the Government the names of 5 Members elected by this Assembly to serve on the Divisional Railway Users Consultative Committee of South Central Railway."

(PAUSE)

The Motion was adopted.

ప్రకటన :

రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీల పునర్నియామకమువకై ఎన్నికల గురించి-

Mr. Speaker:- I am to announce to the House that for the conduct of election of seven Members of Andhra Pradesh Legislative Assembly to serve on the following reconstituted Railway Users Consultative Committee, i.e.

1. Railway Users Consultative Committee, Secunderabad.

2. Divisional Railway Users Consultative Committee, Khurda Road Division;

3. Divisional Railway Users Consultative Committee, Secunderabad;

I fix the following programme:

The last date for making nominaltions is 24-7-1998 Friday, 3.00 p.m. The date for scrutiny of nominations is 25-7-1998, Saturday, 11.00 a.m. The last date for withdrawal of candidature is 27-7-1998, Monday, 5.00 p.m. The date of election, if necessary, by voting shall be held between 9.00 a.m. and 2.00 p.m. on 28-7-1998 in the Committee Hall No.1, New Assembly Buildings, Hyderabad.

ప్రభుత్వ బిల్లు :

1998, జాతీయ న్యాయ శాస్త్ర అధ్యయన, పరిశోధన అకాడమీ బిల్లు.

Sri Kadiam Srihari:- (Deputising the Chief Minister): Sir, I beg to move:

"That leave be granted to introduce the National Academy of Legal Studies and Research Bill, 1998".

Mr. Speaker:- Motion moved. The question is:

"The leave be granted to introduce the National Academy of Legal Studies and Research Bill, 1998".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

1.10 pm శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఎన్నడైనా ఆంధ్రప్రదేశ్ శాసనసభ తెలుగు చూస్తుందా అని అనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్:- మనం తెలుగులోనే వున్నపుడు తెలుగు చూసేదేముంది? ఇప్పుడు 304 తీసుకుందాం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, 304 తీసుకునే ముందు కరీంనగర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ గురించి హోం మినిస్టర్ స్టేట్‌మెంట్ ఇస్తానని అన్నారు. దాని గురించి చెప్పండి.

Mr. Speaker:- He has already expressed to me. I told him to keep silent because time is not there. He can give the same tomorrow.

Sri A. Madhava Reddy:- I am ready with the statement. I may be permitted to read out.

హోంశాఖామంత్రి స్టేట్‌మెంటు : సిరికొండ గ్రామ శివారులో 20-7-98న జరిగిన పోలీసు కాల్పుల గురించి.

Sri A. Madhava Reddy:- On the night of 20-7-1998, a police party led by S.I., Kathalapur was doing patrolling and vehicle checking between Koratla and Kathalapur. In the outskirts of Sirikonda Village, they noticed a white Ambassador Car coming from Koratla. The party stopped the car: two of the passengers got down from the left side of the car and threw a grenade at the police party and started firing. The police party returned the fire. In the ensuing melee, the car managed to esscape. After the ceasefire, one male dead body with live grenade and a 12 bore shot gun was found at the scene of offence. The other person who had got down from the car managed to escape under the cover of darkness.

Later the deceased was identified as Bhooma Rajam, R/o. Ippappalli Village. On 21-7-1998, post-mortem examination

was conducted at Koratla Government Hospital. This extremist figures as an accused in Crime No. 49/98 (u/s. 307, 148 149 I.P.C. 25(1) and 27 of I.A. Act and 3 and 4 of E.S. Act) in which the accused had blasted a claymore mine on 1-6-1998 during the Honourable Chief Minister's visit to Metpalli Assembly segment. The deceased extremist also figures as an accused in Crime No. 7/98 u/s. 302 IPC of Kathalapur P.S.అతను సరెండర్ మాత్రం కాలేదు. ఇంకొక 2, 3 ఇన్‌సిడెంట్స్‌లో కూడా వున్నాడు. అతను ఎన్‌కౌంటర్‌లో చనిపోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రుల చేతిలో అధికారం వుండా లేక అధికారులు చేతుల్లో మంత్రులున్నారా? వారిని తెలుగులో వ్రాసుకుని రమ్మంటే రారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మార్షింగ్ అడిగారు. వారు రిపోర్టు. ఇవ్వగానే ఇలా తీసుకువచ్చాను. మేము తెలుగే ఎక్కువ మాట్లాడతాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తెలుగులో వ్రాసుకుని వస్తే తప్పు చదవమని చెప్పవచ్చు కదా?

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఉదయం గౌరవ సభ్యులు ఏదైతే చేపనెత్తారో ఆ విషయం మీద క్లారిఫికేషన్ ఇచ్చారు.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- విద్యాసాగరరావు అనే తెలుగుదేశం వ్యక్తిని కరీంనగర్‌లో తీసుకువెళ్ళి సరెండర్ చేయడం జరిగింది. సరెండర్ చేసిన తరువాత పోలీసులు ఎన్‌కౌంటర్‌లో చంపివేయడం జరిగింది. సరెండర్ చేసి పంపిన వ్యక్తిని చంపివేయడం జరిగింది. దీనిమీద మంత్రిగారు చెప్పింది అవాస్తవం. వారు సమాధానం ఇంగ్లీషులో చెప్పినా, తెలుగులో చెప్పినా, అధికారులు ఇచ్చిన రిపోర్టు అవాస్తవం. దీనిమీద న్యాయ విచారణ జరిపించండి. ఎవరు చేశారు, ఏమి చేశారు అనేది తెలుస్తుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నాకు అవాస్తవాలు చెప్పవలసిన అవసరం లేదు. పేపర్ కటింగ్స్ కూడా వున్నాయి. ఎక్కడా కూడా సరెండర్ చేసినట్లు ఆధారాలు లేవు. మీరు అవాస్తవాలు చెప్పి, పెగా నేను అవాస్తవాలు చెప్పననడం సబబుకాదు. దీనిపై న్యాయ విచారణ అవసరం లేదు. కాంగ్రెసు వారు నక్సల్స్‌ను సపోర్టు చేసి ఈ రాష్ట్రాన్ని దరిద్రం పట్టించారు. కొంతమంది నక్సల్స్‌తో కాంప్రమైజ్ కూడా అయ్యారు. నక్సల్స్‌వల్ల ఆ ప్రాంతాలలో అభివృద్ధి కుంటుపడిపోయింది. కెన్యుయిన్ ఎన్‌కౌంటర్‌ను పట్టుకుని సరెండర్ అయ్యారని చెప్పడం ఎంతవరకూ సమంజసం?

శ్రీ పి- జనార్ధన్‌రెడ్డి:- "మీద్దే దరిద్రులు"-

(శ్రీమతి అంతరాయం)

శ్రీ ఎ- మాధవరెడ్డి:- ఇందులో న్యాయ విచారణ అవసరం. లేదు. అతను పరెండర్ కాలేదు- ఇతను ఆ రోజు కేమోర్ మెన్స్ పెట్టిన సంఘటనలో కూడా ఎక్యూజ్డ్-

(తిరిగి అంతరాయం)

మీరు పోలీ ఒక్కరికీ, దొంగలకూ, ధోపిడీదారులకూ మద్దతు చెబుతారు- కుటుంబీది మంచిది కాదు- ఫ్లెగా మీరు శాంతిభద్రతల గురించి మాట్లాడుతున్నారు- శాంతిభద్రతల గురించి ఏమి మాట్లాడతారు? అతనిమీద కేసులు వుండి ఎన్‌కౌంటర్‌లో చనిపోతే, వారికి సహకరించే వారిని ఏమనాలి?

(కాంగ్రెసు సభ్యుల నుండి శ్రీమతి అంతరాయం)

శ్రీ పి- జనార్ధన్‌రెడ్డి:- అయనకు మైకు ఇచ్చారు, మాట్లాడు తున్నారు- మాకు మైకు ఇవ్వకపోతే ఎట్లా మాట్లాడగలం?

Chairperson:- Let the Minister answer.

శ్రీ పి- జనార్ధన్‌రెడ్డి:- ఇప్పుడు ఒక నిజనిర్ధారణ కమిటీన్నైనా వేయమనండి, తెలుస్తుంది- మేము మానవతా దృక్పథంతో చెబుతున్నాం- మొన్న కొత్తగా ఎలక్ట్ అయిన ఎం-ఎల్-ఎ- క్యాతక్క నిన్న కరీంనగర్ వెళ్ళినపుడు అక్కడ ఆమెకు చెప్పడం జరిగింది- తెలుగుదేశం వాళ్లే అవ్వోచ్ అయి సరెండర్ చేశాము, సరెండర్ చేసిన తరువాత ఎన్‌కౌంటర్‌లో పంపివేయడం జరిగిందని చెప్పారు- మేము ఈ ఉదయం ఎడ్వర్టైజ్‌మెంట్ మోషన్‌కూడా ఇవ్వడం జరిగింది- స్పీకర్‌గారు హోం మినిస్టర్‌గారిచే స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పారు- మంత్రిగారు మేము దరిద్రం పట్టించామని చెప్పారు- ఎవరు దరిద్రం పట్టించారో ఎంక్వైరీ చేస్తే తెలుస్తుంది- న్యాయమూర్తి చేత ఎంక్వైరీ చేయించమని చెప్పండి-

శ్రీ ఎ- మాధవరెడ్డి:- మేము క్లియర్‌గా చెప్పాము- దీనికి న్యాయ విచారణ అవసరంలేదు- దరిద్రం పట్టించారని ఎందుకు చెప్పామంటే, 1989లో నిషేధం రిలాక్స్‌చేసి, మీటింగులు పెట్టుకోమని, డబ్బులు వసూలు చేసుకోమని చెప్పింది వారే- మీరు చేసిన పనులవల్ల ఊరోళ్ళు అందరం అనుభవిస్తున్నాం; రాష్ట్ర ప్రజలు అందరూ అనుభవిస్తున్నారు- మీరు చేసిన పనులకు ఇప్పటికీ తేరుకోలేకపోతున్నాము- అది మీ శాసనసభ్యులు అందరికీ కూడా తెలుసు-

శ్రీ డి- వాగ్గేందర్:- 1994లో ఎవరు చేసారు?

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూర్):– వర్షాలెట్టు దేశభక్తులని ఎవరు అన్నారు? మీ కంటే గొప్పవారు ఎవరున్నారు ఈ దేశంలో?

ఛైయిర్‌పర్సన్:– మినిస్టర్ ఫర్ హోం. మీరు న్యాయ వివారణ వేస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వాస్తవాలన్నీ సభకు చెప్పాను మేడం. న్యాయ వివారణ అవసరంలేదు. జనార్దన్‌రెడ్డిగారికి ప్రతిదానికీ న్యాయ వివారణ అడగడం ఒక ఊతపదం అయిపోయింది.

1.20 304వ షియుమము క్రింద ప్రస్తావించబడిన అంశము.
మ. దేవాదాయ భూముల, ప్రభుత్వ భూముల పంపిణీ గురించి.

శ్రీ పాటూరు రామయ్య:– జాతీయోద్యమ కాలంనుండి ఈ భూ సమస్యలకు ఉన్న ప్రాధాన్యత గురించి చెబుతూ వచ్చారు. చాలా మంది మేధావులు నాయకులు ఈ దేశంలో భూ సమస్య పరిష్కారం కాకుండా భూ కేంద్రీకరణ జరగ్గలు కొట్టకుండా భూమిమీద కష్టపడి పనిచేసే వారికి భూమి రాకుండా, ఈ దేశంలో సమస్యలు పరిష్కారం కావనే అభిప్రాయం అప్పటి నుండి చెబుతూ ఉన్నారు. ఇప్పుడూ అలాగే ఉంది. అందువల్ల ఈ భూ సమస్యకి ఉన్న ప్రాధాన్యత చాలా ముఖ్యమయినదని గమనించాలి. అప్పటి నుండి ప్రజా తంత్ర ఉద్యమాల ఫలితంగా అనేక మంది వ్యక్తుల పోరాటంవల్ల, సీలింగ్ చట్టము వచ్చింది. కాని ఈ మధ్యకాలంలో అది నిర్వీర్యమయినది. భూ సీలింగ్ చట్టం ఒక ఫార్స్‌గా తయారయిందని అందరూ వొప్పుకోవాలి.

మన రాష్ట్రంలో 1973లో చట్టం వచ్చింది. 1975లో అమలులోకి వచ్చింది. 'అనాడు' 20 లక్షల ఎకరాలు ఈ చట్టం ప్రకారంగా మిగులుభూమి తేలుతుందని అంచనా వేశారు. తరువాత అది 16 లక్షల ఎకరాలక దిగజారింది. మళ్ళీ 12 లక్షల ఎకరాలకు వోయింది. ఇప్పుడు మంత్రిగా బడ్జట్‌లో, రెవిన్యూ లెక్కల ప్రకారం అది 7,40,000 ఎకరాలకు వచ్చిందని అన్నారు. 5 లక్షల ఎకరాల వరకూ స్వాధీనం చేసుకొని పంచామని అన్నారు. ఇదంతా ఏమిటి? వొలిటికల్ కమిట్‌మెంట్ ఏదీ? పాంఘిక, సామాజిక, రాజకీయ నిబ్బంధత లేకుండా భూసమస్యలు పరిష్కారం కావు. అది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ భూమి గురించి తెల్ల కాగితాలమీద వ్రాసుకుంటే చెల్లుబాటు అవుతుందని వచ్చింది. ఆ విధంగా వ్రాసుకున్నారు. వొక్కోర్డ్ చెల్లుబాటు అవుతుందని అన్నది. సుప్రీం కోర్డ్ తెల్లకాగితంమీద వ్రాసుకొన్నది తెల్లదు అవి ఒక డైరెక్షన్ ఇస్తే ఇప్పటికీ ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం తెల్లకాగితం మీద వ్రాసుకొన్న ఆ బినామీ దొంగ ట్రాన్సాక్షన్స్ ఏమి ఉన్నాయో వాటిని బయటకు లాగి భూమిని పంచే పరిస్థితి లేకుండా వోయింది.

ఆ విధంగా సీలింగ్ చట్టం సవరణ చేయాలనే ఆలోచన, యావ, ప్రభుత్వానికి లేకుండా పోయింది. మరొక ముఖ్యమయిన అంశం సీలింగ్ చట్టం ప్లేసునాటికి ఉన్న కొన్ని ప్యాకెట్లు వచ్చాయి. ఆ ఏరియాల్లో ఉన్న భూములు క్లాసిఫై కావాలి. అంటే తరాలు మారుతూ ఉన్నాయి. కొంత చట్టం పరిధిలోకి వస్తుంది. ఆ విధంగా క్లాసిఫికేషన్ జరగలేదు. ప్రభుత్వంవల్ల సీలింగ్ చట్టం ప్రొవిజన్ ఉంది. దానిఫలంగా ప్రభుత్వం చెయ్యడంలేదు. 20 సంవత్సరాల క్రిందట ఈ సీలింగ్ భూమి ఇచ్చారు. దాదాపు 5 లక్షల ఎకరాల్లో అక్కడక్కడా ఇచ్చారు. వారంతా దళితులు, బలహీనవర్గాలు, వెనకబడిన తరగతుల వారు. 20 సంవత్సరాల తరువాత ఈనాడు హైకోర్టులో భూమి అదే యజమానికి చెందిందని తీర్పు తెచ్చుకుంటున్నారు. అది ఎక్కడి న్యాయం? ఇలా తెచ్చుకున్న తరువాత అదే సీలింగ్ యాక్ట్‌లో ప్రొవిజన్ ఉంది. ఇటువంటి భూములు ఉంటే తీర్పుల ద్వారా ఆ భూమిని ల్యాండ్ ఎక్విజిషన్ యాక్ట్ క్రింద సేకరించి అదే లబ్ధిదారులకు అందించాలనే ప్రొవిజన్ చట్టంలో ఉంది. కాని ఆ ప్రొవిజన్ అమలు చేస్తున్నారా? ఎక్కడా అమలు చేయడంలేదు. అటువంటి చోట మళ్ళీ ఆ భూ యజమానికే ఇచ్చారు.

20 సంవత్సరాలు సాగు చేసుకున్న దళితులు, పేదవారు మొదలగువారిని వెనుకకు నెట్టడానికి పూనుకుంటున్నారు. ఇటువంటి సమస్యలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిష్కరించాలి. హైకోర్టు నుండి ఆ విధంగా మళ్ళీ వచ్చే పరిస్థితి ఉంటే, వారినుండి ఈ ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ క్రింద దానిని తీసుకొని పేదలకు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ సీలింగ్ భూముల్లో ప్రభుత్వ బంజరు భూములు, నిరుపయోగమయిన భూములు ఎంత వరకూ ఉన్నాయనేది చెప్పమనండి. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి లెక్కలు వేసి ఇన్ని భూములు పంచామని అంటున్నారు. ఎవరు, ఎక్కడ అనేది తెలియదు. అసలు పంచిన వారిచేతిలో భూమి ఉన్నదా లేదా, పట్టాలు ఒకరి చేతిలో ఉంటున్నాయి, భూమి ఒకరి చేతిలో ఉంటోంది. అనేక ప్రభుత్వ భూములను పెద్ద పెద్ద ధనవంతులు, భూస్వాములు ఆక్రమించి అనుభవిస్తూ ఉంటే వారి చేతుల్లోంచి తీసుకొని అర్హులయిన పేదలకు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదు.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కాలువగట్లమీద ఉన్న కొబ్బరి మొక్కలు పేదల చేతుల్లో లేవు. అక్కడ ఒక కొబ్బరి చెట్టు రూ. 1/- లీజుకి పెద్ద పెద్ద ధనవంతులకు, భూస్వాములకు ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్న వ్యవసాయ కార్మికులకు, దళితులకు ఆ లీజు ఇచ్చినట్లయితే ఒక కాపుకు దాదాపు రూ. 4,000/- చొ॥ రూ. 5,000/- సంపాదించుకునే అవకాశం ఏర్పడేది. అటువంటి పని ప్రభుత్వం చేపట్టడంలేదు. కావలసి నట్లయితే రెవిన్యూ మంత్రిగారిని ఎంక్వయిరీ చేయమనండి. అక్కడ కాలువ, రోడ్ల ప్రక్కన ఉన్న కొబ్బరి చెట్టు లీజు ఎవరికి ఇచ్చారు అనేది తెలుసుకోమనండి. ఒకవేళ అనర్హులకు ఇచ్చినట్లయితే వెంటనే దానిని రద్దు చేసి అర్హులయిన పేదలకు ఇవ్వాలని కోరుతున్నాను.

ఇటువంటి అనేక సమస్యలను, అన్యాయాలను డిల్లాలో ఐడెంటిఫై చేశాము. సి.పి.ఐ. ఆధ్వర్యంలో ఉన్న వ్యవసాయ కార్మిక సంఘం తరఫున 70,000 ఎకరాలు ఇటువంటి సీలింగ్ భూమి, బంజరు భూమి ఇంతకుముందు సాగయిన ఫారెస్ట్ భూమి, రకరకాల భూములు 70,000 ఎకరాలకు సంబంధించి పేదలకు పంచవలసినవి ఉన్నాయి. పంచవలసిందిగా ప్రభుత్వ దృష్టికి తెచ్చాము, తెస్తున్నాము. ఆ విషయాలపై ఎటువంటి కదలిక లేకుండా ఉన్నారు. ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పుడయినా ప్రభుత్వం కదలాలి. ఉదాహరణకు వరంగల్ డిల్లాలో 1996లో 10,000 ఎకరాలకు సంబంధించిన భూమిని గ్రేము గుర్తించాము. ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. అప్పుడు గౌరవ రెవెన్యూ మినిస్టర్, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి కడియం శ్రీహరి గారు అక్కడి డిల్లా అధికారులు అందరూ ఈ విషయమై సమీక్ష చేశారు. "న్యాయమయినదే, పంచడానికి సిద్ధంగా ఉన్నాము. తప్పకుండా చర్య తీసుకుంటాము, పరిష్కారం చేస్తామని" అన్నారు. ఇప్పుడు 1998 ఇంతవరకూ ఒక్క అడుగూ ముందుకు లేయడంలేదు. ఇలా అయితే పేదలు ఎలా ముందుకు వెళతారు?

జనగాంలో పేదలు ముందుకు వచ్చి గుడిసెలు వేసుకున్నారు. వెంటనే యం.ఆర్.వో. అక్కడకు వెళ్ళి వీటన్నింటిని తొలగించడానికి పూనుకున్నారు. అక్కడే ఒక దళిత స్త్రీ వ్యవసాయ కార్మికురాలు ఈ గుడిసె తొలగించకుండా ఉండాలని యం.ఆర్.వో. కాళ్ళు పట్టుకున్నది. ఇంతవరకూ మనం పోలీసులు కొట్టారనీ, దౌర్జన్యం చేశారని విన్నాము. కాని ఒక రెవెన్యూ అధికారి అంటే మండల రెవెన్యూ అధికారి కాళ్ళు ఈ పేద స్త్రీ పట్టుకుంటే అతను ఆమెను తన బూటు కాళ్ళతో తన్నుతున్నారు. ఇది సబబా? అధికారంలో ఉన్నవారు చేసే పనా? ఆమె రక్తస్రావంతో 10 రోజులు చికిత్స వేసుకున్న పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం అధికారులకు తెలియదా, కలెక్టర్ దృష్టికి రాలేదా, డి.ఎస్.పి. దృష్టికి రాలేదా? ఏమి చేస్తున్నారు? ఒకవేళ వారి దృష్టికి వచ్చినా ఇటువంటి వాటి విషయంలో ఎటువంటి చర్యలు గైకొంటున్నారు? అంతా అగమ్యగోచరంగా ఉంది. ఏమీ తెలియడంలేదు. ప్రభుత్వం ఈ విషయాలను గమనించాలి.

గుడిసెలు వేసుకుంటే తొలగిస్తూ ఉన్నారు. 10 మంది రాస్తారోకో చేశారు. మ్నెసయ్య అనే 50 సంవత్సరాల వ్యవసాయ కార్మికుడని అక్కడ ఉన్న సబ్ ఇన్స్పెక్టర్ మామూలుగా నెత్తిమీద, వంటిమీద కొట్టడం కాదు, అతనిని తన లాఠీతో డొక్కలో పొడిచాడు. ఆ పరిస్థితిలో లివర్ ఎక్కడ దెబ్బతిన్నదో, ఆ మరుసటి దినమే అతను చనిపోయాడు. వారు చేసిన పనికే అతను చనిపోయాడు. ఈ పోలీసు అధికారులు డాక్టర్ మీద వత్తిడి తెచ్చి ఊరికే ఈ విధంగా పొడిస్తే చనిపోలేదని అతను గుండె ఆగి పోర్ట్మార్టమ్ వల్ల చనిపోయాడని దొంగ సర్టిఫికేటు ఇప్పించారు. గుడిసె వేసుకోవడానికి జానెడు జాగా ఇవ్వమంటే రెండు మూడు సంవత్సరాల నుండి అడుగుతూ ఉంటే ప్రభుత్వంలో చలనం లేదు. వీధే గుడిసె వేసుకొని దున్నుకుంటూ ఉంటే వీరికి రక్షణ లేకుండా ఇటువంటి

పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వమే దీనిని ఆలోచించాలి. కాబట్టి ఆ భూమికి సంబంధించిన కేసులన్ని తొలగించవలసిన అవసరం ఉంది. వెంటనే 1996లో మంత్రులు, అధికారులు అక్కడ ఏ విధంగా సమీక్ష చేశారో ఆ విధంగా సత్వమరమే పరిష్కరించవలసిన అవసరం ఉంది. ఎంతకాలం లోపల పరిష్కరించగలరో మంత్రిగారు చెప్పవలసిన అవసరం 1.30 ఉంది. భూ సమస్య, బంజరు సమస్య, సర్వీస్ ల్యాండ్స్ సమస్య దేవాలయాల మ. భూముల సమస్యలు ఉన్నాయి. దేవాలయాల భూములను పెద్ద పెద్ద వారు లీజ్‌కి తీసుకొన్నారు. వారంతా భూస్వాములే. వీరు వ్యవసాయం చేయరు. వీరు సబ్ లీజ్‌కి పేదలకి ఇస్తారు. వీరు వ్యవసాయ కార్మికులకిచ్చి 30 బస్తాలవరకు లాక్కొంటారు. కానీ వీరివ్వాల్సిన బస్తాలు మాత్రం ఇవ్వడం లేదు. దేవాలయాల్లో దీపారాధన కూడా లేకుండా పోతోంది. ఈ భూములను అమ్ముకొనే పరిస్థితికి ప్రభుత్వం వస్తోంది. వాస్తవంగా సాగు ఎవరు చేస్తుంటే వారికి ఇవ్వండి. పెద్ద పెద్ద వారిని తీసివేయండి. పేదలకు ఇవ్వండి. అప్పుడు వీరు సక్రమంగా లీజ్ చెల్లించడానికి అవకాశం ఉంటుంది. దేవాలయాల భూముల్లో ఇళ్ల స్థలాలకు పనికి వచ్చే భూమి ఉంటే అవి పేదలవారికి ఇవ్వాలని కోరుతున్నాను. దీని విషయంలో చాలా క్లీ-క్లీ-లు తెచ్చారు. ఇంతమంది హైకోర్టుకి వెళ్ళారు. హైకోర్టు క్లోజ్ అయింది. లేకపోతే కోర్టుల్లో పెండింగ్ ఉంటున్నాయి. ప్రభుత్వం ఇటువంటి పరిస్థితుల్లో అడ్వాన్స్ యాక్షన్ తీసుకోవాలి. అలా తీసుకొని ఇళ్ల స్థలాలను చేయాల్సిన అవసరం ఉంది. ఇళ్ల స్థలాల విషయంలో అక్విజేషన్ చేయండంటే ఏమీ చేయడంలేదు. ప్రపోజల్స్ ఉన్నా ఆగిపోతున్నాయి. డబ్బులు లేనందువల్ల ఏమీ చేయలేకపోతున్నామని అధికారులు చెపుతున్నారు. మేధేమో ఇళ్ల స్థలాలు పెద్ద సంఖ్యలో ఇస్తున్నామని అంటున్నారు. డబ్బులు సేటాయింయకపోవడంవల్ల నోటిఫికేషన్ జరగడం లేదు. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ లోపభూయిష్టంగా ఉంది. ల్యాండ్ అక్విజేషన్ సక్రమంగా జరగడంలేదు. ఇది పేదలకు ఉపయోగంలో లేకుండాపోతోంది. ఇటువంటి లోపాలను తొలగించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్నింటిని చాలాసార్లు అనేక సందర్భాలలో మేము చెప్పాము. అయినప్పటికీ ప్రభుత్వం చాలా నిర్లప్తంగా ఉంది. మీకు పెద్ద పెద్ద భూస్వాములను తొలగించాలంటే భయము. భూ సమస్యను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం తప్పనిసరిగా కమిట్‌మెంట్‌తో ముందుకుపోకపోతే సమస్యలు పరిష్కారం కావు. మీరు అన్ని చర్యలు తీసుకోండి. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు, పేదలు భూమి గురించి అనేక ఇబ్బందులు పడుతున్నారు. దారిద్ర్యం పెరుగుతోంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. వారు ఆవేదన చెంది ఆవేశంతో ముందుకు వస్తే ప్రత్యక్షంగా ఘర్షణలకు దిగుతారు. ఇది కల్పించరాదని చెపుతున్నాను. ఇది ఫలానా భూమి, ఇది బంజరు భూమి ఇది మాకు ఇవ్వండని అయిడెంటిఫై చేసి ప్రభుత్వం దృష్టికి వారు తీసుకువస్తారు. వ్యవసాయ కార్మికులు అట్లాగే ఉన్నారు. ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చేయడానికి పూనుకోవాలి. రంగారెడ్డి జిల్లాలో ఎప్పుడో రామారావుగారు ఉన్నప్పుడు మీగులుభూములను నాగిరెడ్డి పల్లెల్లో సాగుదార్లకు ఇష్టించగా అవి ఇప్పుడు వారిచేతుల్లో ఉన్నాయి. ఈ సంబంధిత

విషయాలకు 4-7-98న ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాను రెవిన్యూ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళతాను షేటిని పరిశీలించండి మీరు వేటన్నిటినో వాటించకపోతే ప్రజలు ముందుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేస్తున్నాను

(4-7-98న ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చిన అంశాలను లేఖ రూపంలో రెవిన్యూ మంత్రికి అందజేశారు)

శ్రీ కె సుబ్బరాజు:- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి దేవాలయ, ప్రభుత్వ భూములకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది ప్రభుత్వం షేద ప్రజల ఉద్ధరణకోసం, బడుగువర్గాల అభివృద్ధికోసం భూముల పంపిణీకి ఒక కార్యక్రమం ప్రకటించింది ప్రకటించిన కార్యక్రమం క్రింది స్థాయిలోకి వచ్చే సరికి సక్రమమైన పద్ధతిలో అమలు జరగడంలేదు అధికె ప్రాంతాలలో పెట్టుకొన్న ధరఖాస్తులు, లబ్దిదారులు కావాల్సిన వారు, అర్హులుగా ప్రకటించబడిన వారు అనేక ప్రాంతాలలో పట్టాలకు, ఇళ్ల స్థలాలకు నోచుకోని పరిస్థితి ఉందని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను అర్బన్ ఏరియాలకు సంబంధించి కొన్ని గ్రామాల వివరాలను చెపుతాను. ప్రధానంగా ఈ భూములు పేదవర్గాల వారికోసం అసైన్ చెసామని చెపుతున్నారు ఆచరణలో గ్రామీణ ప్రాంతాలలో భూస్వాములకు, అలాగె కొంతమంది అవకాశం ఉన్న పెద్ద పెద్ద వారికి, పలుకుబడి ఉన్న రాజకీయ నేతలకు దాఖలు చేయబొతున్నారు ఒకె కుటుంబంలో నలుగురు, అయిదుగురికి వందలాది ఎకరాలు దఖలు పరిచిన అంశాలు చాలా ఉన్నాయి ఉదాహరణలతో చెప్పవచ్చు ఈ అసైన్ చేయడిన భూములు అమ్ముకొనే పరిస్థితి అనేక ప్రాంతాలలో కనిపిస్తోంది కొన్ని కొన్ని ప్రాంతాలలో దళితులకు షీటిని అమ్మే పరిస్థితి కనిపిస్తోంది దీనిని నివారించాల్సిన అవసరం ఉంది పట్టణ ప్రాంతాలకు సంబంధించి నంతవరకు పేదవర్గాలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గతంలో కొన్ని గ్రేడ్‌లెన్స్ ప్రభుత్వం పాటించింది ఉదాహరణకు విజయవాడ, విశాఖపట్నం, అనంతపూర్ తదితర చోట్ల పెదవర్గాలకు పట్టాలు ఇవ్వాలనె అంశం ఉంది. షీటికి వార్షికాదాయ బిట్ 60 గజాల వరకూ పరిమితిని పెంచారు దానికి అనుగుణంగా ఇస్తున్నారు 65 గజాలు ఉంటే 5 గజాలు ఎక్కువ ఉందని దానికి మళ్లి ఇంకొక రేటు నిర్ధారించాలనే పేరుతో పట్టాలు ఇవ్వకుండా వందలాది దరఖాస్తులు పెండింగ్ పెడుతున్నారు సక్రమమైన గ్రేడ్‌లెన్స్ లేని కారణంవల్ల ప్రక్కన పెడుతున్నారు. ఈ విషయంపై ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వార్షికదాయ పరిమితిపై ఉన్న పట్టాలు యివ్వకుండా వారిని నివారిస్తున్నారు 4వ తరగతి ఉద్యోగులుగా ఉండే వారు ప్రభుత్వ ఉద్యోగులని షీరికి ఎక్కువ ఆదాయం ఉందన్న పేరుతో ఇవ్వడంలేదు 30, 40 సంవత్సరాల నుండి ఉన్న కుటుంబాలు, తరాలు మారుతున్నప్పటికీ ఏదో ఒక ధర నిర్ధారించి పరిష్కారం చేయడంలేదు అది సక్రమమైన పద్ధతిలో చేయాల్సిన అవసరం ఉంది గతంలో మూములుగా ఉన్న ప్రాంతాలు పేడు కమర్షియల్ ప్రాంతాలుగా మారాయి ప్రస్తుతం ఇది కమర్షియల్ ఏరియా కాబట్టి అర్హులైన వారికి కూడా ప్రభుత్వం గ్రేడ్‌లెన్స్ ప్రకటించలెదన్న నెపంతో వారికి పట్టాలు ఇవ్వడంలేదు.

30వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము : దేవాదాయ భూముల, ప్రభుత్వ భూముల పంపిణీ గురించి.

విజయవాడలోని గాంధీహిల్స్ సమీపంలో 30 సంవత్సరాల నుండి పట్టాల గురించి అప్లీష్ చేస్తున్నారు. వారికి ఏదో ఒక ధర నిర్ణయించి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి కూడా కొంత ఆదాయం రావడానికి అవకాశం ఉంటుంది ఇటువంటి కేసుల్లో షెడ్యూల్డు పేరుతో, క్రెడిల్మెన్స్ పేరుతో జాప్యం చెయడం మంచిది కాదు. ఈ సమస్యలన్నీ అనేక ప్రాంతాలలో ఉన్నవే. కాబట్టి ఇటువంటి వాటిమీద సరైన 1.40 క్రెడిల్మెన్స్ తీసుకుని, వాటిని అమలు జరుపాలని కోరుతున్నాను. అలాగే ఇప్పుడు మ. భూ కబ్జా కేసులు చాలా ఈ రాష్ట్రంలో వున్నాయి. అలాంటివి పరిగణనలోనికి తీసుకొని భూ కబ్జా కేసులను తొలగించి, ఆ భూములను సక్రమైన పద్ధతిలో నిరుపేదలైన ప్రజలకు యివ్వవలసిన అవసరం ఎంతైనా వుంది. గత ప్రభుత్వంలో పెట్టిన ఈ భూ కబ్జాలను గూర్చి పదే పదే చెప్పినప్పటికీ, ఇంకా కొన్ని కేసులు అలాగే కొనసాగుతున్నాయి. ఇలాంటి అక్రమాలను తొలగించి, ఆయా ప్రభుత్వ భూములను పేద ప్రజలకు పట్టాలు యివ్వాలని మేము సూచించడమూ, ప్రభుత్వం తగు హామీలు యిచ్చినప్పటికీ కూడా ఆ హామీలు అమలు జరుపబడటంలేదు.

ఇక దేవాలయ భూముల గూర్చి మాసినట్లయితే, తరతరాలుగా దేవాలయ భూములను ఆక్రమించుకున్న వారున్నారు. అలాంటి వారిని ఈనాడు బయటకు పంపడం అసాధ్యంగా వుంది. కనుక అలాంటి వారికి ఏదో ఒక ధరకు ఆ భూమిని యిచ్చి, ఒక పద్ధతి ప్రకారం పరిష్కారం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. భూములను ఆక్రమించుకున్న వారు అనేక విధాలుగా ఆయా ప్రాంతాలలో వున్న ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు ప్రభుత్వం కూడా ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. అలాంటి చోట్ల ప్రభుత్వం న్యాయమైన చర్యలు తీసుకుని, ఖచ్చితమైన క్రెడిల్మెన్స్‌ను తయారుచేసి తగు చర్యలు వెంటనే చేపట్టవలసి వుంది. మొన్న ఆ మధ్య అనంతపురం ప్రాంతంలో జరిగిన అందోళనను దృష్టిలో పెట్టుకుని ఇళ్ల పట్టాలు పంపిణీకి చర్యలు తీసుకోవలసిందిగా తమకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో వున్నటువంటి దేవాదాయ భూములు కొన్ని వేల ఎకరాలవరకు వున్నప్పటికీ, అవి చాలావరకూ అన్యాక్రాంతం అయి వున్నాయి. అలాంటి అన్యాక్రాంతం అయిన భూములను ప్రభుత్వం తమ స్వాధీనంలోకి తెచ్చుకుని పేద ప్రజలకు పట్టాలుగా యిస్తే బాగుంటుంది. అయితే ఈ వేలాది ఎకరాల భూములు కూడా నేడు పేదలకు అందుబాటులో లేకుండా భూస్వాముల, మురానాయకుల చేతుల్లో వుండటం విచారకరం. ఈ భూములు 5,99,538.95 ఎకరాలు వున్నాయి. వాటిని మీ ప్రభుత్వంవారు తీసుకొని 5,27,000 మందికి పైగా లబ్ధిదారులకు పట్టాలు యిచ్చాము అంటున్నారు. అలా యిచ్చినప్పటికీ ఎంతమంది భూస్వాములు ఆ భూములలో సేద్యం చేసుకుంటూనే వున్నారు. సింహాచలం దేవస్థానానికి చెందిన భూములు 12 వేల ఎకరాల దాకా వుంది. అందులో నేడు కొన్ని వేల ఎకరాల భూమి వేరేవారి చేతులలో వుంది. వారి నుండి ఆ భూములను మీరు తీసుకోవాలంటే ముందుగా సర్వే నిర్వహించాలి. సర్వేచేసి

ఆ భూములను కబ్జాదారులనుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని సరైన పద్ధతిలో పేద ప్రజలకు పంచవలసిందిగా కోరుతున్నాను. మా నియోజక వర్గంలో బండరు భూములు, పోరంబోకు భూములు చాలా వున్నాయి. బినామీల పేరుతో వేలాది ఎకరాల భూమి వుంది. బినామీల పేరిట పట్టాలు తీసుకున్న వారు నేడు ఢిల్లీలో, హైదరాబాదులలో వుంటున్నారు. ఆ భూములను కూడా మీరు సర్వే చేయించి, పేద ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను. ఫేంపేరు టెంపుల్‌కు చెందిన 280 ఎకరాల భూమిపై కూడా సరైన విధంగా చర్యలు తీసుకోబడలేదు, ప్రభుత్వం సేకరించిన భూమి కూడా సక్రమంగా పేదలకు పంపిణీ చేయబడలేదని కూడా నేను ప్రభుత్వానికి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. అలాగే తెలుగు గంగ క్రింద కొన్నివేల ఎకరాల భూమి అన్యాక్రాంతం కాబడింది. ఒకప్పుడు ఈ భూములకు విలువ వుండేదికాదు. ఇప్పుడు దాని విలువ పెరగడం మూలంగా అవి లక్షలాది రూపాయల విలువకలిగి వున్నాయి. అందువల్ల ఆ భూములను ముఠానాయకులు, ఇతరులు కబ్జా చేసుకునే అవకాశం ఎక్కువ వుంది. కనుక వెంటనే ఆ భూములను సర్వే చేసి పేద ప్రజలకు, భూమిలేని వారికి పంపిణీ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఈనాడు ప్రభుత్వం ఎంతో మంది పేదలకు ప్రభుత్వ భూములకు పట్టాలు యిచ్చినప్పటికీ, సుమారు 1,42,959 12 ఎకరాల భూమికి సంబంధించిన వ్యాజ్యం వివిధ ట్రిబ్యునల్స్‌లోను, కోర్టులలోనూ పెండింగులో వుందని అంటున్నారు. కనుక నా మనవి ఏమిటంటే ఈ చట్టం క్రింద ప్రాథమిక ట్రిబ్యునల్స్ అయిన ఆర్-డి-ఓ-లను పిలిపించి ఏదో విధంగా కేసులు పరిష్కారమయ్యేవిధంగానూ, ఆ భూమిని పేదలకు పంపిణీ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఎస్-సి- కార్పొరేషన్ 50 వేల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచాలని టార్గెట్ పెట్టుకున్నది. కాని 5 వేల ఎకరాల భూమిని కూడా పంచలేదు. దేవాలయ భూములను, చట్టం ప్రకారం ఎస్-సి- కార్పొరేషన్‌వారు, ఏదో ఒక రేటుకు ఖరీదుచేసి పేదలకు పంచాలని తమద్వారా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం భాస్కర్‌రెడ్డి:- అధ్యక్ష, మన ఆంధ్ర రాష్ట్రంలో భూసంస్కరణల చట్టం వచ్చి దాదాపు 25 సంవత్సరాలు అయింది. అయినా ఇంతవరకూ మనకు ప్రభుత్వ భూములు ఎన్ని వున్నాయన్న విషయం తెలియదు. సీలింగు భూములు ఎన్ని వున్నాయో తెలియదు? సీలింగు భూములను ఎంత భూమిని స్వాధీనం చేసుకున్నామో మనకు ఇంతవరకూ లెక్కలు లేవు. ఈ విధమైన అస్తవ్యస్థ పరిస్థితులలో ప్రభుత్వం వుండటం మూలంగా ఇంతవరకూ పేద ప్రజలకు ప్రభుత్వ భూములను పంచలేక పోతున్నాము.

ప్రభుత్వ లెక్కల ప్రకారం 5,99,538 95 ఏకరాల మిస్సర్వేంగల మిగులు భూమి సేకరించామనీ, అది 5,27,864 మంది లబ్ధిదారులకు యివ్వడానికి కేటాయించామనీ

అంటున్నారు. అసలు ఈనాడు ఎంత సీలింగు భూమి ప్రభుత్వం స్వాధీనంలో వుందో, ఆరంతా ఆగస్టులో అందరికీ పంచుతామని అంటున్నారు. లక్షాధీ మందికి భూమి పంచుతామంటున్నారు. ఆగస్టుకల్లా 5 వేల ఎకరాల భూమినిపంచుతామంటున్నారు. ప్రభుత్వం లెక్కలు సరిగా లేవు. అసలు ఈనాడు రాష్ట్రంలో సీలింగు భూమి ఎంత వుందో లెక్కలు వేవు. ప్రభుత్వ భూమి ఎంత, పోరంబోకు భూమి ఎంత అన్న లెక్కలు తెలియవు. కబ్జాభూములు ఎంత ఫిస్కేర్టం అన్నిది రెవిన్యూ డిపార్టుమెంటు వద్దే లెక్కలు సరిగా లేవు. పరిస్థితి అయోమయంగా అస్తవ్యస్తంగా వుంది. 1973 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టం ప్రకారం, ఎంత పోరంబోకు ల్యాండు వున్నదీ, ఈ రోజువరకు ఎంత భూమి రెగ్యులరైజ్ చేయబడిందీ, మిగులు భూమి ఎంత అన్నవి అన్నీ లెక్కలు మీరు సేకరించాల్సి వుంది. మీ వద్ద ఖచ్చితమైన వివరాలు లేవు. పేద ప్రజలు మీ దృష్టికి తీసుకు వచ్చిన భూములను మీరు స్వాధీనం చేసుకుని వాళ్లకు పట్టాలుగా యివ్వడంలో కూడా మీరు వీఫలులయ్యారు. వందలాదీ ఎకరాల దేవాలయ భూములు వున్నాయి. వాటిని కొందరు కౌలుకు తీసుకుని సేద్యం చేసుకుంటున్నారు. కొంతమంది అన్యాక్రాంతం చేసుకుంటున్నారు. ఆక్రమిత భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు తగు చర్యలు చేపట్టి, ఆ భూములను స్వాధీనం చేసుకుని పేదవర్గాల వారికి యిచ్చినట్లయితే వారికి సహాయం చేసినట్లవుతుంది. కొన్ని దేవాలయాలకు ట్రస్టులు వున్నాయి. వారు ఆ దేవాదాయ భూములను రక్షించడానికి ప్రయత్నిస్తున్నారు. కొన్ని చోట్ల పేద ప్రజలు కొందరు ప్రభుత్వ భూములనుకొని, దేవాలయ భూములను ఆక్రమించి గుడిసెలు వేసుకోవడం కూడా జరుగుతోంది. ఆ సందర్భంలో పూజారులు, ట్రస్టీలు కోర్టులకు వెళుతున్నారు. అలాంటి సందర్భాలలో మీరు దేవాలయ భూములకు నష్టం కలుగకుండా, సోషియో ఎకనమిక్ సర్వేనేని ఆయా గుడిసె వాసులకు పట్టాలు యిస్తే బాగుంటుంది. దేవాదాయ భూములు వందల, వేలాది ఎకరాలు వుంటే ఆ భూములను ప్రభుత్వం తీసుకున్నా పర్వాలేదు. దేవాలయ అభివృద్ధి నిమిత్తం 2, 3 ఎకరాల భూమి వున్నచోట్ల ఆ భూములను ప్రభుత్వం తప్పకుండా రక్షించాల్సి వుంది అనంతపురంలో కొండమీద వెంకటేశ్వరస్వామి దేవాలయం వుంది. దానికి సంబంధించి మూడున్నర ఎకరాల భూమి వుంది అందుల్లో కొందరు గుడిసెలు వేసుకుని వుంటున్నారు. స్థానిక ఎం.ఎల్.ఏ.గారి ఆధ్వర్యంలో వారంతా ఆ భూమి గూర్చి కోర్టుకు వెళ్ళారు. కోర్టువారు స్టే యిచ్చారు. ఆ తరువాత యిప్పుడు స్టే వెకేట్ చేయబడింది. దేవాలయభూమికి ట్రస్టీ వుంది. ఆ భూమి ట్రస్టీకు చెందినదయితే దానికి యిప్పించండి. లేకపోతే మీరు తీసుకుని పేదలకు పంచండి ఇటువంటి 1.50 పరిస్థితులలో మీరు ఏమీ చేయలేకపోతే ఉన్నటువంటి లా అండ్ ఆర్డర్ ను మెయింటైన్ చేయడం మనకు ఇబ్బంది అయిపోతుంది. అక్కడ లేనటువంటి పరిస్థితి తెచ్చిన వాళ్లం అవుతాము. కాబట్టి ఇటువంటి పరిస్థితులు రాకుండా మాడాలంటే శాంతి భద్రతలు కాపాడాలంటే ప్రభుత్వం తీసుకొనబటువంటి నిర్ణయాలు పేద ప్రజలకు అల్టర్‌నేటివ్ చూపించే విధంగా ఉండాలి. కాని దేవాలయాల భూమిని కాపాడవలసిన బాధ్యత

ప్రభుత్వానికి ఉన్నది. దానిని కాపాడలేకపోతే ప్రభుత్వం కోర్టులకు విలువ ఇస్తున్నట్లు అనుకోవలసిన పరిస్థితి కనిపిస్తుంది. మా దగ్గర జాన్సోగ్ దేవాలయం వున్నది. అక్కడ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటు వాళ్లు మార్కెటింగ్ యార్డుకు 24 ఎకరాలు అమ్మడం జరిగింది. అక్కడ చాలా మంది పేద ప్రజలు ఉన్నారు. ఆ దేవాలయ భూములు పేద ప్రజలకు ఇచ్చి కలెక్టరు చేత పట్టాలు ఇప్పించాలని ఖీద్వారా రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. దేవాలయంలోస్కూలు బిల్డింగ్ ఉన్నది. దేవాలయం పవిత్రతను కాపాడడం కోసం పాఠశాలకు ప్రభుత్వం వారు భూమిని ఇచ్చి స్కూలు బిల్డింగ్ కట్టించే ప్రయత్నం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా., ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి భూమి సమస్యలపైన గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకొనివచ్చారు. ఈ శాసనసభలో అనేక సందర్భాలలో చర్చించడం జరిగింది. పేద వానికి భూమిని ఇస్తామని చెప్పి మంచి ఉద్దేశ్యంతోనే అనేక చట్టాలు తీసుకొని వచ్చాము. దురదృష్టవశాత్తు చట్టాలు అన్నింటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి చాలామందికి లోపించడం, సక్రమంగా పేదలకు ఆ భూమిని వారి చేతిదాకా ఇవ్వలేకపోయామనే మాట వాస్తవం. నేను మంత్రిగా ఒప్పుకొంటున్నాను. దానికి అనేక కారణాలు ఉన్నాయి. దాని వెనకాల ఏ ఒక్కొరో బాధ్యులు కాదు. చట్టాన్ని తెచ్చిన వాళ్లు, దానిని అమలు చేయవలసిన వాళ్లు, ఇవి రెండు సరిగా చేస్తున్నారా, లేదా అనేది పర్యవేక్షించవలసిన వాళ్లు, పేదలకు జవాబు చెప్పవలసిన వాళ్లు తప్ప ఇంక ఎవరో కాదు. నేను చాలా స్పష్టంగా సభ ద్వారా మీరు తెలియచేస్తున్నాను. We are all responsible and we are all answerable to there. ఎంత మోసమో అనేది చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తాను. భూసంస్కరణలను అమలు చేయడానికి చట్టాలను అమలు చేయడానికి ఫ సిబ్బందిని పెట్టినామో ఆ సిబ్బంది క్షేతస్థాయిలకు మనం తీసుకొన్న భూమి సరిపోదని చెప్పి తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఇంకా 6, 6 1/2 లక్షల ఎకరాల దాకా భూమి పంచాలి. ఇంకా లక్షా 40 వేల ఎకరాల దాకా 25 సంవత్సరాలు అయినా వివిధ కోర్టులలో లిటిగేషన్సుతో ఉన్నాయి. నేను 2 సంవత్సరాల నుంచి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని దానిని ఎట్లో రకంగా పరిష్కరించి క్రొంతవరకైనా ఇద్దామని అనుకొంటే ఈనాటికి కూడా అది తేల్చలేకపోతున్నాము. నేను సభా ముఖంగా చాలా స్పష్టంగా ఒప్పుకొంటున్నాను. ఆ విధంగా కాంప్లికేటెడ్ చట్టాలు ఉన్నాయి. రకరకాలైన లిటిగేషన్సు పెట్టడానికి అనేకమైనటువంటి లొసుగులు ఉన్నాయి. మేము భూమి ఇచ్చి వేస్తామని, మీరు ఆగండి అని చెప్పి పేదవాళ్లకు అశపెడుతున్నాము. ఆ విధమైన పరిస్థితి చాలా బాధాకరమైన విషయమైనా మనకు ఉన్నటువంటి ఫ్రేమ్ వర్కులో మనందరం కూడా పనిచేయవలసిన వ్యక్తులం. రాజ్యాంగానికి కట్టుబడి మనందరం నడుముక్రొంటున్నాము. అందరిక్రీ ఉన్న సమస్యలు మాకు ఉన్నాయి. మన పరిధిలో వాటిని పరిష్కరించడం కోసం ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రధానంగా సిస్టమ్స్‌లో క్రొన్ని డిఫెక్టులు ఉన్నాయి. దానిని సరిచేయనంతవరకు ఇది పరిష్కారం జరగదు.

తలపెట్టాము. ఈ నెల రోజులపాటు ఎమ్.ఆర్.ఓ. మరియు ఇతరులను ఒక్కొక్క రోజు ఒక్కొక్క గ్రామానికి వోయి రెవెన్యూ సదస్సులలో, జన్మభూమి కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న అనేక ఇస్యూలను ఎంక్వయిరీ చేసి అక్కడికక్కడే పరిష్కారం చేయాలని చెప్పాము. గ్రామాలవారీగా ప్రభుత్వ భూమి సర్వే నంబర్లు, అది ఎవరి ఫ్యాధీనంలో ఉంది, వేదవారు ఎన్ని సంవత్సరాలుగా అక్కడ సాగుచేసుకుంటున్నారు మొదలైన వివరాలు కావాలని కోరినట్లయితే రామయ్యగారికి ఈ విధమైన వివరాలు ఖచ్చితంగా రెండు నెలల లోపల అధికారులతో పూర్తి వివరాలు తప్పించి అందచేస్తాను. తద్వారా వాటి పరిస్థితి ఏమిటి, ఎందుకు వాటిని వేదలకు ఇవ్వలేకవోయామనేది తెలుస్తుంది. ఏ రాజకీయపార్టీ అయినా సరే, స్వచ్ఛంద సేవాసంస్థ అయినా సరే, ఎవరైనా సరే వేదలకు పంచాల్సిన భూములను ఆయా గ్రామాలు మరియు సర్వే నంబర్లతో సహా అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారు పరిశీలించి ఎన్ని రోజులలో పరిష్కరించగలమో తెలియపరుస్తారు. అందుకుగాను ఒక రిసీట్, లేదా ఎకనాలెడ్జ్‌మెంట్ ఇవ్వమని కూడా నేను కోరాను. ఎంక్వయిరీ చెసి కంప్లైంట్ చెసిన వారికి సమాచారం కూడా ఇస్తారు. ఈ విషయాలలో కలెక్టర్స్ అందరికీ రెండు, మూడు రోజులలో, ఇమ్మీడియేట్‌గా ఆదేశాలు కూడా ఇస్తాను. కొంతమందికి ఈ విషయాలలో అపోహలు ఉన్నట్లయితే అన్ని నిజాలు బయటకు వస్తాయి, ఇవన్నీ తప్పకుండా పరిష్కరిస్తాము. ఏదేమైనా మా ఉద్దేశ్యం చాలా స్పష్టం, వేదలకు చెందవలసిన భూమి వారికి చెందాలి. ఈనాం భూములు, సర్‌ప్లస్ భూములు, ప్రభుత్వ భూములు అన్నీ ఎలిజిబులిటీ ఉన్నవారికి ఆగస్ట్ 15 లోపల పంచమని ఒక డెడ్‌లైన్ పెట్టడం జరిగింది. ఆగస్ట్ 15 తరువాత రాష్ట్రంలో ఉన్న ఆర్.డి.ఓ.లు అందరినీ విలివిస్తాను. వారందరితో ఒక టెలీకాండ్ షెడ్యూల్ పెట్టుకుని సీనియర్ అధికారులు నలుగురిని ఒక బ్యాచ్‌గా పెట్టి ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయలేకవోతే, ఎందుకు ఆయా భూములను పంచలేక వోయారో క్షుణ్ణంగా తెలుసుకుంటాము. రాష్ట్రంలో, ఎవరూ చేయనట్లుగా సుమారు 3 లక్షలకుపైగా ఈనాం భూములకు మేము ఓ.ఆర్.సి.లు ఇచ్చాము. వేద ప్రజలు లక్షలాదిమందికి మేము ఓ.ఆర్.సి.లు ఇచ్చాము. వివరాలు కావాలంటే పంపిస్తాను. రెండు సంవత్సరాలనుండి సాధ్యమైనంతమంది వేదలకు సహాయం చేయాలనే చిత్తశుద్ధితో, ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వంలో ఉన్నవారు అధికారులు ఇచ్చిన స్టాటిస్టిక్స్ చదవడం జరుగుతోంది. 1975 నుండి సుమారు 6 లక్షల ప్రభుత్వ భూమి మీగులుగా ఉన్నదని వారు చెప్పడం, మేము చదవడం, ప్రజలు ఆ వార్తలు చదవడం జరుగుతూనే ఉన్నది. ఇది కాదు కావలసినది, సమస్య పరిష్కారంర చేయాలంటె ప్రాక్టికల్ అప్రోచ్ కావాలి. దానికి అనుగుణంగా గ్రామాల వారీగా, సర్వే నంబర్ల వారీగా వివరాలు తెప్పించుకుని, వాస్తవాలు ఏమిటో అర్థం చెసుకుని ఈ కార్యక్రమాన్ని కంప్లీట్ చేయటానికి ప్రయత్నం చేస్తానని మీ.ద్వారా తెలియచేసుకుంటున్నాను.

టెంపుల్ ల్యాండ్స్ గురించి చెప్పారు. మొన్ననే గౌరవ మంత్రివర్యులు జిల్లాల వారీగా డి.సి.లను పిలిపించి మాట్లాడటం జరిగింది. గతంలో ఒక జీ.ఓ. మేము ఇస్యూ

వేశాము, హైకోర్టులో దానిని అపివేయటం జరిగింది. తరువాత మేము ఫ్రెష్‌గా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది పాత పద్ధతిలో ఇమ్మీడియేట్‌గా ల్యాండ్ ఎక్విజీషన్ పనులు పూర్తి చేయమని కోరాము. పట్టాల సమస్య కూడా తొందరలో పరిష్కారం అవుతుంది. మీ వద్ద ఏదైనా స్పెసిఫిక్ ఇస్యూ ఉంటే దానిని మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తాము. బాల్‌రెడ్డిగారు టెంపుల్ ల్యాండ్స్ గురించి చెప్పారు. వారు దేవునికి భూములు కావాలంటారు, పేదలకు భూములు ఇవ్వాలంటారు. ముందు పేదవారికి భూములు ఇద్దాము. నార్మల్ ప్రొసీజర్ ఫాలో అవుతాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– దెవుడు రోడ్డుమీద ఉండాలని అంటున్నారు మేడమ్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– పేదలకు భూములు ఇవ్వవద్దని మేము అనటంలేదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– సుబ్బరాజుగారు అర్బన్ ఏరియాస్‌లో అవుట్ స్కెడ్ పట్టాల గురించి లేవనెత్తారు. విజయవాడల్లో ఎంతమందికి పట్టాలు ఇప్పించామో వారికి కూడా తెలుసు. వారన్నదాంట్లో ఒక పాలసీ పాయింట్ ఉన్నది. మేము గతంలోనే స్పష్టంగా చెప్పటం జరిగింది. ఫ్లోగా ఇచ్చిన 60 గజాలు లేక 80 గజాల కంటె 5 లేక 10 గజాల స్థలం ఎక్కువగా ఉన్నప్పుడు ఆ ఎక్కువగా ఉన్న స్థలం వరకు (అనగా 5 లేక 10 గజాల వరకు) మాత్రమే రేమెంట్ చేయమని అడిగాము. అయితే రెండవ తరగతి, నాలుగవ తరగతి ఉద్యోగులకు ఈ భూములు ఇవ్వటం కుదరదు, ఎలిజిబులిటీ ఉన్న పేదవారికి మాత్రమే ఈ భూములు ఇప్పించగలము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– మంత్రిగారు వ్యవసాయ భూములకు, సీలింగ్ భూములకు సంబంధించిన తమ విధానాలను, అభిప్రాయాలను స్పష్టంగా చెప్పారు. అందుకు ప్రజలు సహకారం చేయాలని వారు అన్నారు. మనము, అందరం కలసి ప్రజలతో సహకారం చేయిస్తేనే ఆ పని పూర్తవుతుంది. దానికి తగిన చర్యలు మీరు తీసుకోవాలి. దేవాదాయ ధర్మాదాయశాఖ భూములు సుమారు 3 లక్షల ఎకరాలల్లో కొంత భాగం వాటిని ఆక్రమించుకున్న పెద్ద పెద్ద భూస్వాములు ఉన్నారు. అవరణలో వ్యవసాయం చేసుకుంటూ ఆ భూములను ఆధారంగా చేసుకుని జీవనోపాధిని వెల్లదీస్తున్న సన్నకారు, చిన్నకారు రైతులు వేలాదిమంది ఆ భూములల్లో ఉన్నారు, వారికి రక్షణ లేదు. భూస్వాములనుండి ఆ భూములను స్వాధీనం చెసుకోగలమన్న గ్యారంటీ మాకు లేదు. వ్యవసాయం చేసేవారికి రక్షణ అవసరం. ఆయా భూములలో నిజంగా వ్యవసాయం చేసుకుంటున్న వారి లిస్ట్ మాకు కావాలి. మీరు చెప్పినట్లు కోర్టులో లిటిగేషన్స్ కోకొల్లలుగా ఉన్నాయి. ఈ లిటిగేషన్స్ విపరీతంగా పెరగటంవల్ల కౌలుచేసుకునే రైతాంగానికి రక్షణ లేదు. కౌలు చెల్లిస్తున్న వారికి కూడా రక్షణ లెదు, వారికి కూడా నోటీసులు వస్తున్నాయి. వీరు కోర్టుకు పోవడం, వారు కోర్టుకు పోవడం జరుగుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నేను అడిగాను, ఈ భూములకు కౌలుదారీ చట్టం పరిధిలోనుండి.....

(ఈ సందర్భంలో సభలో కరెంట్ సరఫరా నిలిచిపోయింది)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇట్లా ఉంది రాష్ట్ర పరిస్థితి, ఎలక్ట్రిసిటీ బోర్డు పరిస్థితి.

2.10 శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఎంతటి అంధకారం. శాసనసభలో ఇంత
మ. షీకటి ఎన్నడూ చూడలేదు. బహుశా గవర్నమెంటులో ఫోవోల్టేజీ, ఫ్లక్చువేషన్స్ చాలా ఉన్నట్లుంది.

గతంలో దేవాలయ భూములను కౌలుదారీ చట్టం నుండి తొలగిస్తే మేము అడ్డుకున్నప్పుడు దానిని ఉపసంహరించుకున్నారు. ఎన్.టి. రామారావు గారి హయాములో కూడా ఉపసంహరించుకున్నారు. ఇప్పుడు కనీసం కౌలు రక్షణ ఉంది. ఈ రక్షణ కవచాన్ని ఏమాత్రం తొలగించకుండా దీనిని చట్టబద్ధం చేసి వారికే భూములను అమ్మే ఏర్పాటు చేయండి. మూడు, నాలుగు ఇన్స్టాల్‌మెంట్లు చొప్పున వారికి అమ్మి ఆ డబ్బును దేవుని పేరుమీద బ్యాంకులో పెట్టండి. దానివల్ల రైతులకు పట్టా హక్కులు వస్తాయి కాబట్టి వారే ఆ భూములను అనుభవిస్తారు. ఈ విషయం మీద చర్చించి ఒక విధాన రూపకల్పన చేయాలి. వెంటనే ఈ విషయమ్మీ ప్రభుత్వం దృష్టి సారించి దేవాలయ భూముల విక్రయంపై విధాన రూపకల్పన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:- మెడమ్ స్పీకర్, మా ప్రాంతంలో దేవాలయ భూములు వందల ఎకరాల్లో ఉన్నాయి. అవి దేవుని పేరుమీదనే ఉన్నాయి. కాని సన్నకారు, చిన్నకారు రైతుల ఆధీనంలో ఉన్నాయి. దేవుని పేరుమీద ఉన్నప్పటికీ కనీసం దేవుడికి దీపం పెట్టే పరిస్థితి కూడా లేదు. కాబట్టి ఆ భూములను సన్న, చిన్నకారు రైతులకయినా అప్పగించండి లేదా ఇతర ఏ విధానమ్మీనా రూపొందించండి. ఒకవైపు ఆ భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో వారి హక్కులను కాపాడుతూ మరోకవైపు దాతలు ఏ ఉద్దేశంతో ఆ భూములను దేవునికి సమర్పించారో ఆ స్ఫూర్తికి న్యాయం జరిగేలా దేవుడికి పూజలు జరిపేలా చర్యలు తీసుకోవాలి. ఎండోమెంట్ ల్యాండును లోకల్ బాడీస్ కూడా అడుగుతున్నాయి. మా ప్రాంతంలో ఎండోమెంట్‌కు చెందిన క్యాండ్ పీరియా ఉంది. అక్కడ సంత నిర్వహిస్తారు. అక్కడ గ్రామపంచాయతీ వారు ఆ భూమిని మార్కెట్ రేటుకు కొంటామని దీల్లా కలెక్టర్‌గారికి అర్జీ పెట్టుకున్నా, నెలలు, సంవత్సరాలు గడిచిపోయినా స్పందన లేదు. ఆ ఎండోమెంటు ల్యాండుకు న్యాయంగా రావలసిన డబ్బు రావడంలేదు. గ్రామ పంచాయతీ వారు అక్కడ షెడ్ వసతి కల్పించి, షెడ్లు వేసి డెవలప్ చేయడానికి అవకాశం లేదు. ఎండోమెంట్ వారు ఆ ల్యాండును వదులుకోడానికి సిద్ధంగా లేరు. కాని ఆ భూమి ఆక్రమణలకు గురయ్యే అవకాశముంది. కాబట్టి లోకల్ బాడీస్ ఆ భూములను

క్రొనాలనుకుంటే అవసరమయితే రూల్స్‌ను రిలాక్స్ చేసయినా సరే మార్కెట్ రేటు తీసుకొని వారికి అప్పగించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేడమ్.....

శ్రీ వివేక్. రాజిరెడ్డి:- మేడమ్.....

చైయిర్‌పర్సన్:- రాజిరెడ్డిగారూ, రాఘవరెడ్డిగారికి మాట్లాడడానికి అవకాశమిచ్చాను. మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారినే మాట్లాడనివ్వండి.

శ్రీ వివేక్. రాజిరెడ్డి:- మేడమ్ స్పీకర్, నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చి నందుకు ధన్యవాదాలు. ఏదైనా స్పెసిఫిక్‌గా నా దృష్టికి తీసుకువస్తే తగిన చర్య తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు. సైంషన్ ఘనపూర్‌లో నెరడి మల్లయ్య అనే పేద దళితుడి భూమిని అదే గ్రామానికి చెందిన మాజీ పట్వారి కృష్ణమాచారి గత 40 సంవత్సరాలుగా తన పేరుమీద స్వాధీనం చేసుకొని అనుభవిస్తున్నాడు. ఈ విషయం గురించి గౌరవ మంత్రిగారికి, కీల్లా కలెక్టరుగారికి ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదు. సి.ఐ.డి. వారు కూడా ఆరు సంవత్సరాలు ఎంక్వయిరీ చేసి ఆ పట్వారీ అక్రమంగా భూమిని ఆక్రమించుకున్నాడని డి.కి.కి రిపోర్టు సబ్‌మిట్ చేశారు. ఈ భూమి గురించి ఆ దళితుడి కుటుంబం వారు వెళ్ళి అడిగినచో కలెక్టర్, ఎం.ఆర్.ఓ. ఆ భూస్వాములతో కుమ్మక్కయి, అడ, మగ తేడా లేకుండా 80 మందిని 307 క్రింద కేసు పెట్టి సెంట్రల్ జైలుకు పెట్టారు. ఇంతకంటే దుర్మార్గం ఈ 50 సంవత్సరాల్లో ఉందా? రెవిన్యూ అధికారులకు, కలెక్టర్‌కు పలుమార్లు సభా ముఖంగా తెలిపినా ఈ విషయం మా పరిధిలో లేదు, సెంట్ కమీషనర్ గారే చేయాలని చెబుతున్నారు. సుమారు 5 కోట్ల రూపాయల విలువైన 18 ఎకరాల భూమికి సంబంధించి ఒక దళితుడికి ఉన్న హక్కు, అధికారాలను ఆధారాలతో సహా చూపించినా అధికారులు భూస్వాముల వైపే మాట్లాడుతున్నారు. ఈ విషయం మంత్రిగారికి రెండు ఉత్తరాల ద్వారా తెలియజేసినా ఫలితం లేదు. దీనిమీద విచారణ సంఘాన్ని వేసి ఆ దళితుడికి న్యాయం చేయాలని కోరుతున్నాను. దేవాదాయ భూములకు సంబంధించి గవర్నమెంటు కి.ఓ. ఇచ్చింది. మొత్తం 10 ఎకరాలలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఎం.ఆర్.ఓ. వారిపై ఒత్తిడి తెచ్చి ఆ గుడిసెలను తీసివేస్తున్నాడు. మీరు గుడిసెలు వేసుకోడానికి పర్మిషన్ ఇస్తున్నారు. కాని వారు పీకేస్తున్నారు.

చైయిర్‌పర్సన్:- క్లారిఫికేషన్స్ గురించి ఇంతసేపు మాట్లాడితే ఎలా? ఆ పేపర్లను పంపించండి. మినిస్టర్‌గారికి పంపిస్తాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:– అయిపోయింది మేడమ్. ఇంకొక్క విషయం మిగిలింది. జనగాం నియోజకవర్గంలో దేవాదాయ భూములను కౌలుకు తీసుకున్న వారికే పట్టాలివ్వాలి. పేదలు దేవాదాయ భూములను కౌలుకు తీసుకున్నప్పటికీ వాటిని బహిరంగ వేలం ద్వారా వికయించ కుండా నామినల్ రేటుకు వారికే ఇవ్వాలి. ఆ భూములను వికయించేవరకు కౌలును పెంచకూడదని దేవాదాయ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– అధ్యక్ష, మీ ద్వారా మంత్రిగారిని క్లారిఫైమంటే ఈరోజున దేవాదాయ భూములను మీరు వేలం ద్వారా వికయించాలి లేదా వాటిని స్వాధీనం చేసుకోవాలి. లేదా ఎస్.సి. కార్పొరేషన్ నుండి కొని వారికి ఇస్తారా? నా నియోజక వర్గంలోని గుంతకండాల, వేల్పనూరు, బోయరేవుల, మద్దూరు గ్రామాలలో సుమారు రెండు వేల ఎకరాల దేవాదాయ భూమి బినామీ ట్రాన్సాక్షన్లో ఉంది. యజమానులు, హైదరాబాదు, ఢిల్లీ, కలకత్తాలలో ఉన్నారు. నిజంగా సాగు చేసుకునే వారికి పట్టాలు లేవు. మీరు సర్వే చేయించి నిజంగా సాగు చేసుకునే వారికి పట్టాలు ఇస్తారా? మీరు స్వాధీనం చేసుకోలేకపోతున్నారు కాబట్టి ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా కొని వారికిస్తారా? పెత్తందార్లు, ముఠానాయకుల చేతుల్లో భూములున్నాయి. మూడు వేల రూపాయల కౌలు వచ్చే వాటికి కేవలం రెండు, మూడు వందల రూపాయల నామినల్ ధరలకు వారు కొన్ని సంవత్సరాలుగా చేస్తున్నారు. గవర్నమెంట్ స్వాధీనం చేసుకొని వాటిని అక్వైర్ చేస్తుందా?

వైయస్ఆర్ పర్సన్:– ఎంత టైం తీసుకుంటారు? వంకా సత్యనారాయణ గారూ మీరు మాట్లాడండి.

శ్రీ వంకా సత్యనారాయణ:– మేడమ్ స్పీకర్, రాష్ట్ర వ్యాప్తంగా వర్తించే ఒక కేసు గురించి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 30, 40 సంవత్సరాల నుండి అబండెంట్ ట్యాంకులమీద కాపురాలు ఉంటూ, గ్రామపంచాయతీవారు రోడ్లు వేసి, ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు ఇచ్చి ఉన్న భూములలో ఇళ్లు కట్టుకున్నవారికి పట్టాలివ్వాలని కలెక్టర్ రెకమెండ్ చేసినా, మేము రెకమెండ్ చేసినా ఈనాటికీ మన రాష్ట్రంలో ఎక్కడా ఇవ్వలేదు. 40 సంవత్సరాల నుండి 60 కుటుంబాల వారు ముక్కెర్లలో నివసిస్తున్నారు. అక్కడ రోడ్లు వేశారు. వెంటనే పట్టాలు ఇవ్వమంటే మాత్రం ఇవ్వడం లేదు. ఇటువంటివి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయి. అటువంటి వాటిమీద చర్య తీసుకోవాలి. ఇది చిరకాలంగా పెండింగ్లో ఉంది. దానిని పరిష్కరించాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాము.

2.20 శ్రీమతి వి. రత్నకుమారి (విజయవాడ–తూర్పు):– మేడమ్ స్పీకర్, ఈ అర్జన్ మ. ఫీరియాస్లో 508 జీ.ఓ. ప్రకారం మార్చి చివరి వరకు కూడా పట్టాలకోసం దరఖాస్తులు చేసుకోవచ్చని గ్రామసభల్లో చెప్పడం జరిగింది. కాని మొన్న జరిగిన ఎన్నికల మూలంగా చాలామంది ఈ అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారు. ప్రభుత్వంవారు యిచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేకపోయాం, మరొకసారి అవకాశం యివ్వండని

గ్రామసభల్లో పట్టాలు కోరడం జరిగింది. పర్మిక్యులర్‌గా ఈ 508 జీ.ఓ. వల్ల విజయవాడ వంటి ఏరియాల్లోని చాలామందికి సంబంధించిన పట్టాలు పెండింగ్‌లో పుండిపోయాయి. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో మరికొంత సమయాన్నిచ్చి, అప్లికేషన్స్‌ను పరిశీలించి వారందరికీ పట్టాలు యివ్వడానికి అవకాశం ఏర్పడే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, మంత్రిగారు చాలా ప్రాక్టికల్‌గా సమాధానం యిచ్చారు. మా నియోజకవర్గం అనంతపూర్ పట్టణంలో గత 1994 ఏప్రిల్ నుంచి ఈ ఇళ్ల పట్టాలకోసం ప్రయత్నం చేస్తూనే వున్నాం, 9 రోజులపాటు నిరాహార దీక్ష చెయడం జరిగింది, నేను అరెస్ట్ కావడంకూడా జరిగింది. చంద్రబాబునాయుడుగారు రెవెన్యూ మినిష్టర్‌గా వున్నపుడు ఈ దేవాలయ భూములను పేదలకు పంచాలని చెప్పడం జరిగింది. అయితే ఈ దేవాదాయ శాఖల్లో ఒక్క పని కూడా జరగడంలేదు. దాన్ని ప్రక్షాళన చేయాలి. ఏదో ఒక కొర్రి పెట్టి అడ్డుపడుతున్నారు, క్రింది స్థాయి ఉద్యోగులు ఏవిధంగా పనిచేస్తున్నారో కమీషనర్‌గారికి కూడా బాగా తెలుసు. ఇప్పటికి నాలుగు సంవత్సరాలైంది. ఇళ్ల స్థలాలు ఇప్పిస్తాననడంతో వారు నాకు ఓటు వేసి గెలిపించారు. కాబట్టి మూడు నెలలలోపు ఈ ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కారం చేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఈ ఆగస్టు 15 లోపల ప్రభుత్వ భూములను పంచే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఇక్కడ నేను ఒక చిన్న సూచన మాత్రం మంత్రిగారికి చేస్తున్నాను. ఆగస్టు 15 లోపుగా ఎక్కడ కూడా మీగులు భూములు లేవని తెలుపుతూ ఒక నివేదికను పంపించే విధంగా సంబంధిత వి.ఏ.ఓ.లకు ఆదేశాలు యివ్వండి. అదే విధంగా ఎం.ఆర్.ఓ.కూడా తమ మండలంలో పంచడానికి భూములు లేవని చెప్పే విధంగా ఆదేశాలు జారీ చేయండి. ఏ ఒక్క కేసుల్లోనైనా పేదలకు పంచవలసిన భూములు యింకా వున్నాయిన లేఖితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పండి. 18 లక్షల సేద్యయోగ్యమైన భూములన్నాయని మీ రికార్డులు చెబుతున్నాయి. అదేవిధంగా 54 లక్షల ఎకరాల బంజరు భూమి పంచడానికి వుందని మీ రికార్డుల్లో మాపబడింది. ఈ భూములన్నీ పేదలకు యిచ్చేసినట్లయితే చాలా సహాయం చేసినవారు అవుతారు.

ఈ దేవాదాయ, బంజరు భూములను పేదవాళ్లకు పంచడానికి మీరు త్వరితగతిన చర్యలు తీసుకోండి. రెండవ విషయం ఏమంటే, ఒక భూస్వామి పేరుమీద కొలు వుంది, అయితే సాగు చేసే వాళ్లమో పేదవాళ్లు, కాబట్టి ఆ పేదవారిని సాగుదార్లుగా నమోదు చేస్తే, వారికి కొంత రెట్టి వస్తుంది. ఆ విధంగా జరుగకపోతే వారికి అన్యాయం జరుగుతుంది. నల్గొండ జిల్లాల్లో కొన్ని పర్మిక్యులర్ కేసులున్నాయి. పాకిస్థాన్‌కు శోకముందు కొంతమంది ముస్లింలు తమ భూములను అమ్ముకున్నారు. పట్టాలు

చెసేలోగా ఆక్షన్ అయింది. వాళ్లేమో వెళ్లిపోయారు, ఆ తర్వాత ఆ భూమి ఎవాక్వేట్ అయింది. అక్కడ భూములను కొన్నవాళ్లతో బాటు మరికొంతమంది కూడా వున్నారు, అయితే ప్రభుత్వం ఆ భూములను కొన్నవారికి యివ్వకుండా మిగతావారికి యివ్వడం జరిగింది. ఇది సబబుగా లేదు కాబట్టి కొన్నవాళ్లకు పట్టాలు యిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని వెల్దండ మండలం, అంజలాపురంలోని కుందార భూముల సమస్య ప్రధానమైనది. 30 సంవత్సరాల నుంచి ఈ విషయంపై భూదాన ఉద్యమాల ద్వారా ఆందోళన చేస్తున్నారు. అనేక కేసుల్లో ఇరుక్కున్నారు. కాబట్టి ఈ విషయంపై శ్రద్ధ తీసుకొని భూసమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతూ, నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ ఎస్. వెంకట షేరయ్య:- అధ్యక్షా, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం, మునిగేపల్లి గ్రామంలో వంద ఎకరాల భూమిని మీగులు భూమిగా గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు రికార్డుల్లో వుంది. అయితే ప్రభుత్వం ఆ భూమిని పంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. భూస్వాములే ఆ భూమిని సాగుచేసుకుంటున్నారు, కాబట్టి వెంటనే జిల్లా కలెక్టర్ నుంచి రిపోర్టును తెప్పించుకొని పేద ప్రజలకు పొస్సెషన్ యిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మినిష్టర్‌గారు కొన్ని విషయాలు చెప్పారు, అయితే నేను ఒక అంశాన్ని సభ దృష్టికి తీసుకవస్తున్నాను. ఇప్పుడే మంత్రిగారికి ఒక మెమోరాండమ్ కూడా యిచ్చాను. 32 సంవత్సరాల క్రితం నాగార్జునసాగర్ డ్యాం ముంపునకు గుర్తైన దేవరకొండ మండలం, చిన్నమునిగల్ గ్రామానికి చెందిన 32 మంది గిరిజన కుటుంబాలకు చెందిన రైతుల నుంచి భూములను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇంతవరకు వారికి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు, భూములను కూడా తిరిగి ఇవ్వలేదు. భూములను తిరిగి ఇవ్వమని మెమోరాండమ్ కూడా వారు పెట్టుకున్నారు. గత ప్రభుత్వం గాని ఈ ప్రభుత్వంగాని ఈ విషయంపై శ్రద్ధ చూపించలేదు. హైకోర్టు ఆర్డర్స్ కూడా యిచ్చింది, ఆ భూములను తిరిగి వారికి ఇవ్వమని. రెవెన్యూ వాళ్లు ఏవిధంగా పని చేస్తున్నారో, సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గౌరవ మంత్రివర్యులకు కూడా నేను రెప్రజెంటేషన్ యిచ్చాను. కాబట్టి గిరిజన రైతులకు చెందిన ఈ సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, గతంలో 1989లో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చల్లా కొండయ్యగారి అధ్యక్షతన ఒక హైపవర్ కమిటీని వేసి రాజమండ్రి నగరంలో దేవాదాయ భూములను గురించి

పరిశీలించారు. ఆ సందర్భంలో హ్యాపవర్ కమిటీ ఒక తీర్మానం చేసింది. దాని ప్రకారం భూముల క్రమబద్ధీకరణను రెగ్యులరైజ్ చేసి పేదవాళ్లకు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా పట్టాలు ఇవ్వాలని చెప్పారు. వ్యాపార కూడలి వారికి మార్కెట్ రేట్ల ప్రకారం, బలహీన వర్గాలంటే, ఎస్.టి., ఎస్.సి. మరియు బి.సి.లకు చెందిన పేద ప్రజలకు రెండు వందలు లేక మూడు వందల రూపాయలకు అమ్మాలని తీర్మానం చేశారు. అయితే ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని తుంగలో తొక్కేసి, కేవలం మార్కెట్‌రేట్లకు క్రమబద్ధీకరించిన వారికే ఆ భూములను ఇవ్వడం జరిగింది. సమస్య సమస్యగానే మిగిలిపోయింది. 1750 మంది లబ్ధిదారులున్నారు. కాబట్టి దీన్ని రెగ్యులరైజ్ చేసి పేదవాళ్లకు పట్టాలు ఇవ్వాలి, ప్రస్తుతం వున్న రేట్ల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కష్టం. కావున వారికి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మినహాయింపును ఇచ్చి వెంటనే పట్టాలు జారీ చేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మంత్రిగారు చాలా చక్కగా సమాధానం చెప్పారు. ల్యాండ్స్ డిస్ట్రిబ్యూటీ చెప్తామని చెప్పారు. ఇటీవల ఫిటిషన్స్ కమిటీ మా జిల్లాలో పర్యటించడం జరిగింది. కమిటీ దర్యాప్తులో ఏమి తేలిందంటే, పట్టాలు మాత్రం పేదవాళ్ల చేతుల్లోనే వున్నాయి, భూములు మాత్రం భూస్వాముల చేతుల్లోనే వున్నాయి. కమిటీ వచ్చి వెళ్లిన తర్వాత ఆర్.డి.ఓ.గారు ఈ విషయం గురించి ప్రెస్ మీట్‌లో కూడా స్పష్టం చేయడం జరిగింది. స్వయంగా ఆర్.డి.ఓ.గారే పేదవాళ్లకు పొసెషన్ ఇచ్చేవిధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. మూడుసార్లు శాసనసభలో ఈ విషయాన్ని రెయిజ్ చేయడం జరిగింది. మంత్రిగారు కూడా అన్సర్ చేశారు.

దేవాలయ భూములకు సంబంధించి క్లూస్టరులోని సర్వే నెం. 145ను స్వాధీనం చేసుకోమని ప్రభుత్వాన్ని మూడు సంవత్సరాల నుంచి అడుగుతున్నాము, కాని ఈ రోజు వరకు స్వాధీనం చేసుకోలేదు. కాబట్టి ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం):- అధ్యక్షా, బనగానపల్లె మండలం, రామకృష్ణాపురంలోని శివాలయానికి చెందిన రెండు ఎకరాల భూమిని అక్కడ వుండే ఒక రైతు ఆక్రమించడం జరిగింది. దానివిలువ రూ. 20 లక్షల దాకా వుండవచ్చు. ప్రస్తుతం ఆ దేవాలయంలో ధీపం పెట్టే పరిస్థితి కూడా లేదు. అదేవిధంగా వెల్దుర్తి టౌన్‌లో గొల్ల బాలయ్య అనే వ్యక్తి మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకున్నారు. అయితే ఇపుడు ఆ భూమిని ఎకరానికి మూడు లక్షల రూపాయల చొప్పున అమ్ముకుంటున్నారు. కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, చాలామంది గౌరవసభ్యులు ఇండివిడ్యువల్ ఇష్యూస్ గురించి, అదేవిధంగా కొన్ని పర్టిక్యులర్ ఇష్యూస్ గురించి చెప్పారు. మీద్వారా

2.30 వారిని కోరేదేమంటే, విషయాల గురించి కంప్లీట్‌గా బ్రీఫింగ్‌లో ఇస్తే, వాటిస్తాన మ. విచారణ చేయిస్తాను, జవాబు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తాను. అన్‌రిజిస్టర్డ్ సేల్ డీడ్స్‌కు సంబంధించి మొన్న జరిగిన రెవిన్యూ సదస్సులలో సాదా కాగితాల మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నా చాలామంది పేద రైతులు మాకు సరిగా తెలియదని, డబ్బు భారీగా ఖర్చవడంవల్ల మేము చేయించుకోలేకపోయామని, వివిధ కారణాలు చెప్పి ఇంకొకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం మరల మూడు నెలలు అవకాశం ఇవ్వాలని అనుకుంటుంది. ఆ విధంగా వారు వినియోగించుకోవచ్చునని తెలియచేస్తున్నాను. టెంపుల్ ల్యాండ్స్ గురించి రాజేశ్వరరావుగారు ఒక పక్కని సలహా ఇచ్చారు. ఈ శాసనసభ కాగానే ఇన్ని హెరిటిజ్ పార్ట్స్‌లను పిలుస్తాము. ఎందుకంటే, రెవిన్యూల్లో ఒక కొత్త చట్టాన్ని తేవాలని అనుకున్నాము. చట్టం రెడీ అయింది. దాన్ని అందరితో చర్చించి తీసుకురావాలని అనుకుంటున్నాము. కాపీస్‌ను పంపిస్తాను. దానిని సమగ్రంగా చదవండి, విస్పష్టాత్మక మార్పులు తెస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– దానిని తెలుగులో తెప్పించండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– దానిని తెలుగులో చేయిస్తాను. టెంపుల్ ల్యాండ్స్ గురించి, వి.టి. యాక్ట్ గురించి కూడా మాట్లాడుదాము. టెనెన్సీ యాక్ట్‌లో రకరకాల అభిప్రాయాలున్నాయి. వాటిని మీ ముందు పెడతాము. వాటిల్లో ఏమైనా మార్పులుంటే యునానిమస్‌గా తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. చంద్రశేఖర్‌గారు లోకల్‌బాడీస్ గురించి, టెంపుల్ ల్యాండ్స్ గురించి అడిగారు. లోకల్‌బాడీస్ గురించి అయితే అభ్యంతరం ఉండకూడదు. ఏదైనా ప్రత్యేక సమస్య ఉండి ఉంటుంది. దానికి కమీషనర్ ఉన్నారు. నేను అది తెప్పిస్తానని తెలియచేస్తున్నాను. వంకా సత్యనారాయణగారు అబండెండ్ ట్యాంక్స్ గురించి చెప్పారు. మొన్న హైకోర్టు సేం ఆర్డర్ ఇచ్చారు. దానిల్లో అటువంటి ట్యాంకు ఉంటే పట్టాలు ఇవ్వకూడదని అన్నారు. దాని గురించి హైకోర్టు అడ్వకేట్ జనరల్‌ను అప్పియర్ అవ్వమని చెప్పాము. ఎందుకంటే, అఫిడవిట్ పేద ప్రజలు గుడిసెలు వేసుకుని ఇళ్లు కట్టుకుని ఉన్నారు. వ్యవసాయానికి ఎలాంటి ఉపయోగం లేని ట్యాంక్స్ కొన్ని ఉన్నాయి. అటువంటి వాటికి ఇది వర్తిస్తే కూడా ఇబ్బంది అవుతుంది. కొన్ని ట్యాంక్సును సెనిఫిక్‌గా బ్యాంకెట్‌గా మార్చడంలేదు. అటువంటి వాటిని క్యాటిగేట్ అప్రూవ్ చేస్తే తప్ప మార్చడానికి వీలులేదు. వాటికి అటువంటి కఠినమైన నిబంధనలు ఉన్నాయి. అవన్నీ కోర్టు దృష్టికి తెచ్చి సేం వెకేట్ చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అప్పుడు ఈ సమస్య పరిష్కారమవుతుంది. అదేవిధంగా 508 గురించి గౌరవ శాసనసభ్యులు అడిగారు. దానివల్ల చాలా మంది పేదలకు లాభం జరిగింది. సుబ్బరాజు గారు చెప్పినట్లుగా కొన్ని చోట్ల క్లారిటీ లేక కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఫ్రెష్‌గా ఆ జీ.ఓ.ను మాడిఫై చేసుకుంటూ, డిల్లాస్థాయిలో ఇంప్లిమెంట్ అయ్యేలా మాస్టామని చెబుతున్నాము. దీనివల్ల మంచి బెనిఫిట్ వస్తుంది. రామకృష్ణగారు హౌస్ సైట్ను గురించి అడిగారు. వాటి వివరాలు ఇస్తే చేయిస్తానని చెబుతున్నాను. రాజురెడ్డిగారు ప్రత్యేకంగా ఒక సమస్య గురించి చెప్పారు.

ఐదు కోట్ల ప్రాపర్టీ ఉన్నదని అంటున్నారు. అది నిజమైతే హైదరాబాదు నుంచి ఒక ఆఫీసరును పంపించి, ఎంక్వైరీ చేయించి, దానిపైన చర్య తీసుకుంటాము. ఆర్.డి.ఒ., ఎమ్.డి.ఒ. చగ్గర అండర్‌టేకింగ్ తీసుకోమని రాఘవరెడ్డిగారు చెప్పారు. ఆ విధంగా పేదలకు ఇవ్వకలసిన భూములు రెవిన్యూలో తీసుకోవటానికి మేము ప్రయత్నం చేస్తాము. దానిలో ఫిగర్సు ఉంటే జె.సి. మీటింగు పెట్టుకొని అది చర్చించి, ప్రాక్టికల్‌గా సాధ్యమైతే, ఆ విధంగా ఫార్వర్డ్‌ను తయారుచేయిస్తామని తెలియచేస్తున్నాను. కృష్ణారెడ్డిగారు వెల్దండ మండలం గురించి చెప్పారు. ఆ ల్యాండు ఇష్యూలో భూబోరాటం జరుగుతుంది. దాని గురించి నా దృష్టికి రాగానే, కలెక్టర్‌ను వెళ్లి, దాని రిపోర్టు పంపమని చెప్పాను. ఆ రిపోర్టు రాగానే, వారికి న్యాయం జరిగేటట్లు క్లియర్‌కట్‌గా ఆదేశాలు ఇస్తానని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఖమ్మం జిల్లాలోని ఒక ప్రత్యేక ఇష్యూ గురించి చెప్పారు. దానిని రెవిన్యూలో ఇస్తే నేను చేయిస్తాను. గఫూర్‌గారు, బుచ్చయ్య చౌదరిగారు కూడా స్పెషల్ ఇష్యూస్ చెప్పారు. వాటిని రెవిన్యూలో ఇస్తే, కలెక్టర్లతో మీకు జవాబు వచ్చేటట్లు ఏర్పాటు చేయిస్తాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- దాని గురించి స్టేలు నడుస్తుంది.

శ్రీ టి. వేవేందర్‌గౌడ్:- ఆ స్టేలు తెప్పించుకొని, సమస్య పరిష్కారం చేస్తానని చెబుతున్నాను. కర్నూలు గురించి ప్రత్యేకంగా ఒక ఇష్యూ చెప్పారు. మీరు రెవిన్యూలో ఇస్తే, పరిశీలన చేయించి, పంపిస్తానని సెలవు తీసుకుంటున్నాను.

Chair Person:- The House is adjourned to meet again tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 2-34 p.m. to meet again at 9-00 a.m. on Friday, the 24th July, 1998.)